
పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు,చర్మవ్యాధులతోపాటు అన్ని రకాల నొప్పులకు సమూలకంగా వైద్యచేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరామాలయము
నారాయణపేట రోడు,ఊట్కూర్‌మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895

# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar | సంపుటి :25 | సంచిక :33 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు | గురువారం 11 జూన్ 2026 | పేజీలు :12 | వేల రూ5 /-

## ఆగని నీటి యుద్ధం...

**హైదరాబాద్, జూన్ 10:**నీళ్లు, నిధులు, నియామకాలు.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షకు ఊపిరిలూదిన ప్రాథమిక నినాదాం. కానీ, ఆ నినాదాలు నినాదాలుగానే మిగిలిపోతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పుష్కర కాలం (12 ఏళ్లు) గడిచినా ఉమ్మడి ప్రాజెక్టుల నీటి వినియోగంలో నదీ జలాల వాటాల పంపకంలో ఆంధ్రప్రదేశ్ ఇప్పటి కీ తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తూనే ఉంది. కృష్ణా జలాల్లో ఇరు రాష్ట్రాలకు వాటాల కేటాయింపులో అప్పటి ప్రభుత్వం సరిగ్గా వ్యవహరించకపోవడంతో నష్టపోయామని మేధావులు, ఇంజినీర్లు, తెలంగాణ వాదులు అంటున్నారుకనీసం నిర్ణయించిన వాటాను సైతం ఉపయోగించుకో కుండా.. పక్క రాష్ట్రం



ఆంధ్రప్రదేశ్‌కు వత్తా సు పలుకుతుండటాన్ని వారు ఎత్తిచూపుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పరిస్థితి ఇంకా దిగజారిందని, పక్క రాష్ట్రానికి గేట్లు బార్లా తెరవ దంతో.. వాటాను మించి ఉపయోగించుకుంటుందని తెలంగాణ ఇంజినీర్లు చెబు తున్నారు. స్వరాష్ట్రంలోనూ జరుగుతున్న ఏపీ జల దోపిడీని పాలకులు చూసీ చూడనట్టుగా వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన మొదట్లో ఇరు రాష్ట్రాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు కృష్ణా జలాలను 66:34 నిష్పత్తిలో వినియోగించుకోవాలి. అయితే ఈ ఒప్పందమే సరికాదని అందరూ అం టుంటే.. అసలు చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారమైనా కృష్ణా జలాలను వినియోగించుకున్నారా అంటే..

- మిగతా3లో

## దేశ చరిత్రలో మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం

## కొత్త దిశ నిర్దేశించింది

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**సిద్దిపేట:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా దేశానికే ఆదర్శంగా నిలిచే కార్యక్రమాలను అమలు చేస్తోందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడమే కాకుండా, వారిని ఆర్టీసీ బస్సుల యజమానులుగా తీర్చిదిద్దిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని మంత్రి పేర్కొన్నారు. మహిళా శక్తి పథకం కింద మండల మహిళా సమాఖ్యలు తమ సొంత నిధులైన రూ.199.08 కోట్ల పెట్టుబడితో 553 టిజి ఎస్ఆర్



టిసి బస్సులను కొనుగోలు చేసి సంస్థకు అద్దెకు ఇవ్వడం మహిళల

- మిగతా3లో

## పీసా చట్టం ఆదివాసీల స్వాభిమానానికి ప్రతీక..

**గ్రామసభలను బలోపేతం చేసి ఆదివాసీ గిరిజన హక్కులను కాపాడాలి: మంత్రి సీతక్క**

**రాజేంద్రనగర్‌లో పీసా చట్టం అమలుపై రెండు రోజుల రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ ప్రారంభం**

షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గ్రామసభల సాధికారత, స్థానిక స్వపరిపాలన బలోపేతం, ఆదివాసీల హక్కుల పరిరక్షణకు పీసా **(Panchayats Extension to Scheduled Areas Act)** చట్టం అత్యంత కీలకమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క అన్నారు. పీసా చట్టంపై అవగాహన లోపాలు ఇంకా కనిపిస్తున్న నేపథ్యంలోనే అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, పీసా కోఆర్డినేటర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు సమగ్ర శిక్షణ అవసరమనే ఉద్దేశంతో ఈ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు.రాజేంద్రనగర్‌లోని తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ లో "షెడ్యూల్డ్–ఎ ప్రాంతాల్లో పంచాయతీరాజ్ సంస్థల బలోపేతంలో పీసా చట్టం పాత్ర" అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌ను మంత్రి సీతక్క ప్రారంభించారు. జూన్ 10, 11 తేదీల్లో జరుగుతున్న ఈ కార్యక్రమంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులు,



పీసా మొబిలైజర్లు, కోఆర్డినేటర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మేధావుల బృంద సభ్యులు కలిపి 70 మంది పాల్గొంటున్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, పీసా చట్టం కేవలం ఒక చట్టం మాత్రమే కాదని, అది ఆదివాసీల ఆత్మగౌరవానికి, స్వయం నిర్ణయాధికారానికి, సహజ వనరులపై హక్కులకు రాజ్యాంగబద్ధమైన రక్షణ అని అన్నారు. దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని, ముఖ్యంగా

- మిగతా3లో

## మోదీజీ వర్ధిల్లు నూరేళ్లు.. నెహ్రూ రికార్డును బద్దలు కొట్టిన మోదీ!

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్:**భారత్ లో అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగుతున్న మోదీ 2047 వరకు మోదీయే ప్రధానిగా కొనసాగుతారు ప్రపంచంలోనే భారత్ ను విశ్వగురు స్థానంలో నిలబెట్టడం ఖాయం. మీనాక్షి నటరాజన్ వ్యవహారం ఎన్నికల కమిషన్ పరిధిలోనిది. కరీంనగర్ మీడియాతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి.మోదీ ఆయురారోగ్యాలతో నూరేళ్లు జీవించాలంటూ ప్రత్యేక



పూజలు నిర్వహించిన కేంద్ర మంత్రి ప్రదాన మంత్రి నరేంద్రమోదీ రాబోయే 2047 సంవత్సరం వరకు భారత ప్రధానమంత్రిగా కొనసాగుతారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ప్రపంచంలోనే భారత్ ను విశ్వగురు స్థానంలో నిలబెట్టే వరకు మోదీ విశ్రమించబోరని చెప్పారు. భారత ప్రధానిగా 4398 రోజులు పూర్తి

- మిగతా3లో

## సింగరేణి సుస్థిర మైనింగ్‌లో మరో మైలురాయి




**ఇంటర్నెట్ డెస్క్:** సుస్థిర మైనింగ్ విధానాలు, పర్యావరణ పరిరక్షణలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ **(SCCL)** మరో అరుదైన మైలురాయిని సాధించింది. మూసివేసిన డోర్లీ–2 భూగర్భ గనిని ఆదర్శవంతంగా పునరుద్ధరించి, పర్యావరణ ప్రమాణాలను పూర్తిస్థాయిలో పాటించినందుకు కేంద్రం.. ఆ సంస్థకు రూ.40 కోట్ల ఎస్క్రో డిపాజిట్ సొమ్మును వడ్డీతో సహా తిరిగి చెల్లించింది. పర్యావరణ ప్రమాణాల అమలుపై సింగరేణిని ప్రశంసిస్తూ.. కేంద్ర కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ నుంచి సదరు నిధులను విడుదల చేసింది. గని మూసివేతలో పర్యావరణ నిబంధనలను పూర్తిగా అమలు చేసిన సింగరేణి.. బొగ్గు తవ్వకాలు పూర్తైన తర్వాత ఆ భూములను మళ్లీ పచ్చని అడవులుగా మార్చడంపై ప్రత్యేక దృష్టి సారించింది. డోర్లీ గని ప్రాంతంలో దాదాపు 162 హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో దట్టమైన అడవులను పునరుద్ధరించింది. తవ్వకాలు ప్రారంభించే ముందు సేకరించిన దాదాపు 19.76 లక్షల క్యూబిక్ మీటర్ల సారవంతమైన మట్టిని భద్రపరిచి, తిరిగి మొక్కల పెంపకానికి వినియోగించింది. గనుల్లో డ్రిల్లింగ్ సమయంలో దుమ్ము, ధూళి చేరకుండా డస్ట్ కంట్రోలర్లు, తడి డ్రిల్లింగ్ పద్ధతులు అనుసరించేలా చర్యలు చేపట్టింది. రవాణా మార్గాల్లో వాటర్ స్ప్రింక్లర్ల ద్వారా నిరంతరం నీటిని చల్లుతూ కాలుష్యాన్ని అదుపులో ఉంచేందుకు యత్నించింది. ఇలా సింగరేణి.. పర్యావరణ పరిరక్షణలో అత్యుత్తమ ప్రమాణాలు పాటించినందుకు గానూ కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ డోర్లీ–2 ప్రాజెక్టుకు సంబంధించిన పర్యావరణ పరిరక్షణ డిపాజిట్‌ను విడుదల చేసింది. గతంలోనూ ఆర్కే–8 గనికి రూ.4 కోట్ల డిపాజిట్ కూడా తిరిగి పొందిన ఈ సంస్థ.. త్వరలో డోర్లీ–1 గనికి సంబంధించి మరో రూ.60 కోట్లకు పైగా నిధులను పొందే అవకాశముంది.

## మినాక్షీపై ఎలాంటి కేసులు లేవు

**హైదరాబాద్, జూన్ 10:**మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు పోటీ చేస్తున్న కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను తిరస్కరించడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఇది బీజేపీ పన్నిన కుట్ర అని, ఆ పార్టీ 'సీట్ల దొంగతనానికి' పాల్పడిందని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఇదొక చీకటి రోజని, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా అభివర్ణించారమీనాక్షి నటరాజన్‌పై తెలంగాణలో ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఓట్ల దొంగతనం తర్వాత ఇప్పుడు బీజేపీ సీట్ల దొంగతనానికి దిగిందని ఆరోపించారు. తెలంగాణకు చెందిన ఓ మాజీ కార్పొరేటర్ కేసుకు సంబంధించిన వివరాలను అఫిడవిట్‌లో పొందుపరచలేదని బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేయడంతో మధ్యప్రదేశ్‌లో రిటర్నింగ్ అధికారి ఆమె నామినేషన్‌ను తిరస్కరించారు.ఈ వ్యవహారంపై జైరాం రమేష్ నేతృత్వంలోని కాంగ్రెస్ బృందం ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు ప్రయత్నించగా, వారిని అడ్డుకున్నారని సమాచారం. దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అయితే, ఈ కేసుకు సంబంధించిన సమాచారాన్ని కాంగ్రెస్ అంతర్గత నేతలే తమకు అందించారని మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రి ఒకరు



చెప్పడం గమనార్హం. మరోవైపు, ప్రతిపక్షాలను అణచివేసి, దేశంలో ఏక పార్టీ పాలనను స్థాపించడానికే బీజేపీ ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని మీనాక్షి నటరాజన్ ఆరోపించారు.

## సొంతంగానే పోటీ చేస్తాం..

**క్లారిటీ ఇచ్చిన అమిత్ షా**

**న్యూఢిల్లీ, జూన్ 10:**తెలంగాణలో బీజేపీ పార్టీ పొత్తులకు సంబంధించి కేంద్రమంత్రి అమిత్ షా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఏ ప్రాంతీయ పార్టీతో పొత్తు ఉండదని తేల్చి చెప్పారు. ఒంటరిగానే తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే దక్షిణాది రాష్ట్రాలపై బీజేపీ హైకమాండ్ దృష్టి పెట్టినట్లు స్పష్టం చేశారు. ఏపీ, తమిళనాడు రాష్ట్రాల్లో పొత్తులు పెట్టుకోవడం వల్ల బీజేపీకి లాభం చేకూరలేదని భావిస్తున్న అధిష్ఠానం.. సొంతంగా ఎదగడంపై ఫోకస్ పెట్టింది.తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసే ఉన్నాయంటూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నేతలు పదే పదే తీవ్ర విమర్శలు చేస్తూనే ఉన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య రహస్య

- మిగతా3లో



## భవిష్యత్తు నగరాన్ని రద్దు చేస్తామంటే బండకేసి కొడతారు

**: సీఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, జూన్ 10 :** ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని కొందరు మాట్లాడుతున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తు నగరాన్ని రద్దు చేస్తామంటే బండకేసి కొడతారని హెచ్చరించారు. అలాంటి వారికి రాజకీయంగా భవిష్యత్తు ఉండదని ధ్వజమెత్తారు. ఈరోజు (బుధవారం) భారత్ ఫ్యూచర్ సిటీలో.. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి సంస్థ భవనాన్ని ప్రారంభించారు. ఖీజణూ లోగో, వెబ్‌సైట్‌ను సీఎం ఆవిష్కరించారు. ఔటర్ రింగ్ రోడ్‌ను బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అడ్డుకున్నారని ఆగ్రహించారు. అభివృద్ధి జరగొద్దని కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

**శుక్రాచార్యుడు ఫామ్‌హౌస్‌లో ఉన్నారు..**

ఇప్పుడు ఫ్యూచర్ సిటీని అడ్డుకునేందుకు కొందరు యత్నిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రాచార్యుడు ఫామ్‌హౌస్‌లో ఉన్నారని ఎద్దేవా చేశారు. మారీచుడు, సుభాహు జనంలోకి వచ్చారని సెటైర్లు గుప్పించారు. వీళ్లంతా కలిసి తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. కడుపునిండా విషం నింపుకొని కుట్రలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఏడ్చేవాళ్లు ఏడవండి.. తాము అభివృద్ధి చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. నిన్న కురిసిన రెండు గంటల వర్షానికే హైదరాబాద్ వరదమయమైందని చెప్పుకొచ్చారు.



ఇదేనా మీ పదేళ్ల అభివృద్ధి? అని ప్రశ్నించారు. చెరువులు, నాలాలు కబ్జా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

**కబ్జాకోరులపై ఉక్కుపాదం మోపుతాం..**

బతుకమ్మ కుంట ఏమైనా ఎడ్ల సుధాకర్ తాత ఆస్తినా? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. కబ్జాకోరులు బాధపడినా పర్వాలేదని.. తమ అభివృద్ధి ప్రయత్నం మాత్రం ఆగదని తేల్చిచెప్పారు. కబ్జాకోరులపై ఉక్కుపాదం మోపుతామని.. తోకలు కత్తిరిస్తామని హెచ్చరించారు. తెలంగాణకు 60 శాతం ఆదాయం హైదరాబాద్ నుంచే వస్తోందని వ్యాఖ్యానించారు.

వార్తాతరంగాలు



## సంపాదకీయం

# డిజిటల్‌తో పాటు క్యాష్ ట్రాన్సక్షన్స్

పెద్ద నోట్ల రద్దు తర్వాత దేశవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపులు పెరిగిపోయాయి. అయితే చాలామంది ఆర్థికవేత్తలు డిజిటల్ చెల్లింపుల వల్ల నగదు లావాదేవీలు చాలా వరకు తగ్గిపోయాయని.. మామూలు టీ షాప్ నుంచి కార్పొరేట్ హోటల్ వరకు అన్నింట్లోనూ డిజిటల్ విధానంలో చెల్లింపులు జరుగుతున్నాయని చెబుతున్నారు. కానీ డిజిటల్ యుగంలో కూడా పాత పరిస్థితే ఉంది. చదువుతుంటే ఆశ్చర్యంగా ఉన్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇదే విధంగా ఉంది.ఇప్పటి కాలంలో డిజిటల్ చెల్లింపులు పెరిగిపోయాయి. అలాగని నగదు చెల్లింపులు తగ్గుముఖం పట్టలేదు. దేశంలో చలామణి అవుతున్న నగదు లెక్కలు ఇదే విషయాన్ని తేడా తెలియచేస్తున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణాంకాల ప్రకారం 10 సంవత్సరాల కాలంలో ఇది మూడు రెట్లు పెరిగింది. 2017 ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా నగదు చలామణి 13 లక్షల కోట్లు ఉండేది.. 2026 ఆర్థిక సంవత్సరానికి అదేకంగా 41 లక్షల కోట్లకు పెరిగింది. ఇదే సమయంలో ఏటీఎం నెట్వర్క్ మాత్రం దారుణంగా పడిపోయింది. 2023లో 2.19 లక్షలకు పైగా ఏటీఎం యంత్రాలు ఉండగా.. ప్రస్తుతం వాటి సంఖ్య 2.09 లక్షలకు పడిపోయింది. నగదు ఉపసంహరణలు కూడా 32.6 లక్షల కోట్ల నుంచి 28.6 లక్షల కోట్లకు పడిపోయాయి.ఏటీఎంల సంఖ్య పడిపోవడంతో నగదును ఉపసంహరించుకోవడానికి చాలామంది ఇబ్బంది పడుతున్నారు. బ్యాంకుల నుంచి ఏటీఎంలోకి వచ్చే నగదు పడిపోయిందని తెలుస్తోంది.. మార్చి, ఏప్రిల్ నెలల్లో.. మన దేశ వ్యాప్తంగా ఏటీఎంలో స్టోర్ చేసేందుకు 94 వేల కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. మార్చి నెలలో 61 వేల కోట్లు.. ఏప్రిల్ నెలలో 54 వేల కోట్లు మాత్రమే సమకూర్చారు. ఇక కేంద్రీకృత బ్యాంకు నివేదిక ప్రకారం గడిచిన నెల 22 నాటికి దేశంలో మొత్తం 42.54 లక్షల కోట్ల నగదు చలామణిలో ఉందని తెలుస్తోంది. ఇక ఏటీఎం లావాదేవీలు గత ఏడాదితో పోల్చి చూస్తే 10.4% తగ్గింది.ప్రజలు డిజిటల్ చెల్లింపుల వైపు ఆసక్తి చూపిస్తున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం విచిత్రంగా ఉంది. డిజిటల్ తో పాటు నగదు లావాదేవీలు కూడా ప్రజలు నిర్వహిస్తున్నారు. అందువల్ల క్యాష్ స్పెక్యులేషన్ కూడా విపరీతంగా ఉంది. అయితే వచ్చే రోజుల్లో ఇది తగ్గే అవకాశం ఉంటుందా.. పెరుగుతుందా.. అనే విషయాలను ఇప్పుడే చెప్పలేమని ఆర్థిక నిపుణులు అంటున్నారు.రతదేశంలో ప్రస్తుతం నగదు వ్యవహారాలకంటే డిజిటల్ చెల్లింపులే ఎక్కువగా మారాయి. కిరాణం షాపు నుంచి పెద్ద పెద్ద చెల్లింపులు ఆన్ లైన్ లోనే జరుగుతున్నాయి. అయితే డిజిటల్ చెల్లింపులు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ, నగదు వినియోగం మాత్రం తగ్గడం లేదని కొన్ని నివేదికలను బట్టి తెలుస్తోంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ గణాంకాల ప్రకారం.. గత పదేళ్లలో చలామణిలో ఉన్న నగదు విలువ దాదాపు మూడు రెట్లు పెరిగింది. దీంతో దేశ ఆర్థిక వ్యవస్థలో నగదుకు ఎంత ప్రాధాన్యం ఉందో తెలుస్తోంది. ఆర్ బీఐ లెక్కల ప్రకారం 2017 ఆర్థిక సంవత్సరంలో దేశంలో చలామణిలో ఉన్న నగదు విలువ సుమారు రూ. 13 లక్షల కోట్లు. అయితే 2026 ఆర్థిక సంవత్సరం నాటికి ఇది రూ. 41 లక్షల కోట్లకు చేరింది. యూపీఐ, మొబైల్ వాలెట్లు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ చెల్లింపు పద్ధతులు విస్తృతంగా అందుబాటులోకి వచ్చినప్పటికీ నగదు అవసరం తగ్గకపోవడం విశేషం.ఒకవైపు నగదు చలామణి పెరుగుతుండగా.. మరోవైపు ఎటీఎం నెట్‌వర్క్ క్రమంగా తగ్గుతోంది. 2023లో దేశవ్యాప్తంగా 2.19 లక్షలకు పైగా ఎటీఎంలు ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య సుమారు 2.09 లక్షలకు పడిపోయింది. బ్యాంకులు నిర్వహణ ఖర్చులు తగ్గించడం, డిజిటల్ లావాదేవీలపై ఎక్కువ దృష్టి పెట్టడం వంటి కారణాలు దీనికి ప్రధానంగా చెప్పబడుతున్నాయి. ఇదే సమయంలో ఎటీఎంల ద్వారా నగదు ఉపసంహరణలు కూడా క్రమంగా తగ్గుతున్నాయి. 2023లో ఎటీఎంల నుంచి సుమారు ?32.6 లక్షల కోట్ల నగదు ఉపసంహరించగా, ప్రస్తుతం అది ?28.6 లక్షల కోట్లకు తగ్గింది. అంటే ప్రజలు నగదును పూర్తిగా వదిలేయకపోయినా, అవసరమైనప్పుడు మాత్రమే తీసుకుంటూ రోజువారీ లావాదేవీలకు డిజిటల్ పద్ధతులను ఎక్కువగా వినియోగిస్తున్నారని అర్థమవుతోంది.యూపీఐ విప్లవం భారత ఆర్థిక వ్యవస్థలో పెద్ద మార్పును తీసుకొచ్చింది. చిన్న టీ దుకాణం నుంచి పెద్ద వ్యాపార సంస్థల వరకు క్యూ ఆర్ కోడ్ చెల్లింపులు సాధారణమయ్యాయి. దీంతో చిన్న మొత్తాల కోసం లకు వెళ్లాల్సిన అవసరం తగ్గిపోయింది. ఫలితంగా ఎటీఎలల వినియోగం తగ్గినా, అత్యవసర పరిస్థితులు, గ్రామీణ ప్రాంతాలు, చిన్న వ్యాపార లావాదేవీల కోసం నగదు డిమాండ్ మాత్రం కొనసాగుతోంది.

## తమిళనాడులో మహిళలకు
# రక్షణగా శివంగులు..

**చెన్నై, జూన్ 10:** తమిళనాడు సీఎంగా బాధ్యతలు చేపట్టిన నెల రోజులకు విజయ్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. మహిళల రక్షణ కోసం సింగప్పెన్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో కానిస్టేబుల్ మొదలు ఐజీ స్థాయి అధికారి వరకు అందరూ మహిళా పోలీసులే ఉంటారు. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో జగన్ సర్కారు మహిళల కోసం ప్రత్యేకంగా దిశ పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేసిన తరహాలోనే.. దానికి మరింత అప్డేట్‌గా ఈ టాస్క్‌ఫోర్స్ పని చేస్తుందని భావిస్తున్నారు.తమిళనాడులో శాంతి భద్రతలపై తీవ్ర చర్చ జరుగుతున్న వేళ.. మహిళలకు రక్షణ కల్పించడమే లక్ష్యంగా సీఎం విజయ్ కీలక ముందడుగు వేశారు. సెంగప్పెన్ స్పెషల్ టాస్క్ ఫోర్స్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. తమిళనాడు సీఎంగా ప్రమాణం చేసిన సరిగ్గా నెల రోజులకు విజయ్ ఈ స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌ను ప్రారంభించడం విశేషం. స్త్రీలు, బాలికల భద్రత కోసం ఈ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ విభాగం పని చేస్తుంది. సింగప్పెన్ అంటే తమిళంలో సింహం లాంటి అమ్మాయి అని అర్థం. ఈ టాస్క్‌ఫోర్స్ విభాగంలో కానిస్టేబుల్ నుంచి ఐజీ స్థాయి వరకు అందరూ మహిళా పోలీసులే ఉంటారు. ఈ విభాగంలో పని చేసే వారికి మార్షల్ ఆర్ట్స్‌తోపాటు ఆయుధాల వినియోగం, బైక్ నడపడంపై శిక్షణ ఇస్తారుమహిళలపై వేధింపులు జరిగే కాలేజీలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు లాంటి రద్దీ ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహించడం ద్వారా నేరాలు జరగకుండా ఈ టాస్క్‌ఫోర్స్ చూస్తుంది. ప్రత్యేకమైన యూనిఫామ్‌లో సింగప్పెన్ మహిళా పోలీసులు బైకులపై రోడ్ల మీద తిరుగుతుంటారు. దీని వల్ల ఆకతాయిలు భయపడతారు. మహిళలు స్వేచ్ఛగా సంచరించడానికి అవకాశం ఉంటుంది. కొన్ని సందర్భాల్లో వీరు మఫ్టీలో సాధారణ మహిళల్లా తిరుగుతూ ఆకతాయిల ఆట కట్టిస్తారు. ఈ టాస్క్‌ఫోర్స్‌లో పని చేసే వారికి బాడీ కెమెరాలు, జీపీఎస్ ట్రాకింగ్ వాహనాలను అందిస్తారు. మహిళా హెల్ప్ లైన్ నంబర్లు లేదా అత్యవసర కాల్ నంబర్‌కు వచ్చే కాల్స్‌ను ఈ టాస్కోఫోర్స్ కంట్రోల్ రూమ్ నిరంతరం పర్యవేక్షిస్తుంది.సింగప్పెన్




టాస్క్‌ఫోర్స్‌ను ప్రారంభించిన సందర్భంగా విజయ్ మాట్లాడుతూ.. 'ఈ టాస్క్‌ఫోర్స్ నా హృదయానికి ఎంతో దగ్గరగా ఉంటుంది. తమిళనాడులోని ప్రతి కుటుంబాన్ని రక్షించాలనే ప్రభుత్వ నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది. మహిళల రక్షణకు, మన కుటుంబాల భద్రతకు కట్టుబడి ఉన్నాం. ఇది కేవలం ఎన్నికల హామీ కాదు.. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే సింగప్పెన్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌ను ప్రారంభించడం ద్వారా కీలక ముందడుగు వేశాం. డ్రగ్స్ నిర్మూలన, మహిళల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ అనే మూడు అంశాలపై మా ప్రభుత్వం దృష్టి సారిస్తుంది. తమిళనాడును పూర్తిగా డ్రగ్స్ రహితంగా మార్చాలి. గతాన్ని తవ్వుకుంటూ కూర్చోవాలని మేం అనుకోవడం లేదు. సురక్షిత భవిష్యత్తును అందించడంపైనే మా ఫోకస్ ఉంది. మహిళలపై నేరాలను ఏమాత్రం సహించబోం. నిందితులకు కఠిన శిక్షలు పడేలా చూస్తాం. ఆ శిక్షలు చూశాక, నేరాలు చేయాలంటే ఇతరులు భయపడేలా చేస్తాం' అని విజయ్ వ్యాఖ్యానించారు.హైదరాబాద్ శివార్లలో 'దిశ' ఘటన జరిగిన తర్వాత ఏపీలో ఆ సమయంలో అధికారంలో ఉన్న జగన్ సర్కారు మహిళల రక్షణ కోసం దిశ చట్టం తీసుకొచ్చి.. రాష్ట్రవ్యాప్తంగా దిశ పేరిట మహిళా పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. దిశ యాప్‌ను సైతం నాటి ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ యాప్‌లోని ఎస్ఓఎస్ బటన్ నొక్కితే లేదా ఫోన్‌ను గట్టిగా ఊపితే బాధితురాలి లైవ్ లొకేషన్ సమీపంలోని దిశ పోలీసు స్టేషన్‌కు, కంట్రోల్ రూమ్‌కు చేరేలా రూపకల్పన చేశారు. తమిళనాడులోని విజయ్ సర్కారు తీసుకొచ్చిన సింగప్పెన్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ కూడా ఇదే తరహాలో ఉంటుంది. మహిళలపై నేరాలు జరగకుండా చూసే విషయంలో దిశతో పోలిస్తే ఈ టాస్క్‌ఫోర్స్‌ను కొంత మెరుగుపర్చారు.

# కాళ్ల బేరానికి టర్కీ...

**న్యూఢిల్లీ, జూన్ 10:** టర్కీ మొన్నటి దాకా పాకిస్తాన్ కు వంత పాడింది. అంతటి భూకంపం లో కూడా భారత్ సహాయం చేస్తే ఆ విషయాన్ని కూడా మర్చిపోయి.. జమ్ము కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్ ను విపరీతంగా సపోర్ట్ చేసింది. అంతర్జాతీయ వేదికలలో పాకిస్థాన్ దేశాన్ని వెనకేసుకొచ్చింది. మన దేశం మీద లేనిపోని విమర్శలు చేసింది. వీటన్నిటినీ కూడా భారత్ నిశ్శబ్దంగా చూస్తూ ఉండిపోయింది. టర్కీ మాదిరిగా అరవలేదు.. అంతర్జాతీయ వేదికల మీద మాట్లాడలేదు.భారత్ మీద ఇష్టానుసారంగా మాట్లాడి.. పాకిస్తాన్ దేశానికి వంత పాడిన టర్కీకి ఇప్పుడు అసలు విషయం అర్థమవుతోంది. మధ్య ఆసియాలో యుద్ధాలు.. ఆర్థికంగా ఒత్తిడి.. పర్యాటక రంగంపై తీవ్రమైన ప్రభావం.. ఇవన్నీ కూడా టర్కీ దేశాన్ని తీవ్రమైన ఆలోచనలో పడేశాయి. ఇన్నాళ్లపాటు భారతదేశంతో విరోధం కొనసాగించిన టర్కీ ఇప్పుడు ఆకస్మాత్తుగా స్నేహం గుర్తుకొచ్చింది. అందువల్లే భారతదేశంతో మిత్రమా రా.. నాతో చేతులు కలుపు అన్నట్టుగా సంకేతాలు ఇస్తుంది. అయితే దీనిని భారత్ సరిగా పట్టించుకోవడం లేదు. టర్కీ బుద్ధి వచ్చేలా చేసేందుకు భారతదేశం గట్టిగా అరవలేదు.. ప్రపంచ వేదికల ముందు పిచ్చిపిచ్చిగా మాట్లాడలేదు. కేవలం లెక్కలు మాత్రమే వేసింది. ఆ లెక్కలు టర్కీ మొత్తాన్ని కదిలించాయి. లేని భూకంపాన్ని తెప్పించాయి. దీంతో టర్కీ కి ఇండియా అంటే ఏంటి.. నరేంద్ర మోడీ అంటే ఏంటో తెలిసింది. అందువల్లే కాళ్ళ బేరానికి వచ్చింది.చైనాలో యుగర్ ముస్లింల మీద దాడి చేస్తుంటే టర్కీ మాట్లాడలేదు. ఇరాన్, యోమన్, ఇరాక్ దేశాలలో ముస్లింలు చనిపోతుంటే టర్కీ మాట్లాడలేదు. కానీ కాశ్మీర్ విషయంలో మాత్రం గొంతు సవరించుకుంది. భారతదేశం మీద విష ప్రచారం చేసింది. భారత్ సైలెంట్ గా ఆర్మీనియా వైపు నడిచింది. సైప్రస్ మీద దృష్టి సారించింది. అంతేకాదు అత్యంత ఆధునికమైన ఆయుధాలను ఈ రెండు దేశాలకు ఇచ్చేందుకు సిద్ధమైంది. దీంతో భారత్ తనకు తెలియకుండానే తనకింద మంట పెడుతుందని టర్కీ కి అర్థమైంది. అందువల్లే ఇన్నాళ్లపాటు సాగించిన విరోధాన్ని.. శత్రుత్వాన్ని మర్చిపోయింది. స్నేహ హస్తాన్ని చాచింది.టర్కీని భారత్ నమ్మదు. అంతటి భూకంపం వచ్చినప్పుడు ప్రపంచ దేశాలు నిశ్శబ్దంగా ఉన్నప్పుడు భారత్ మాత్రమే టర్కీలో సహాయం చేసింది. మందుల నుంచి మొదలుపెడితే ఆహారం వరకు సరఫరా చేసింది. ఇవన్నీ మర్చిపోయి టర్కీ పాకిస్తాన్ దేశానికి జై కొట్టింది. దీనిని మనసులో పెట్టుకున్న భారత్ ఆర్మీనియా, గ్రీస్, సైప్రస్ దేశాలతో మాట్లాడింది. డిఫెన్స్ సహకారం పెంచింది.. ఫలితంగా టర్కీకి దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది.ఆకాష్ యాంటీ మిస్సైల్ సిస్టమ్స్.. ఫినాక రాకెట్ లాంచర్స్.. స్వాతి రాడార్లు.. బ్రహ్మోస్.. ప్రళయ్ మిస్సైల్స్.. ఇవన్నీ కూడా ఇచ్చేస్తోంది. దీంతో టర్కీ అన్ని మూసుకుంది. నాతో కలువు అంటూ భారతదేశానికి సంకేతాలు పంపిస్తోంది. టర్కీ మాటలు భారత్ వింటుందా నెవర్.. ఎందుకంటే ఆ దేశం పాము లాంటిది.. పాలు పోసినా సరే విషమే చిమ్ముతుంది.

# నిబంధనలకు నీళ్లు...

**నల్గొండ, జూన్ 10:** ఏదైనా పరిశ్రమలకు అనుమతులు రావాలంటే ఖచ్చితంగా ప్రభుత్వ నిబంధనలు పాటించాల్సిందే. అయితే కొన్ని పరిశ్రమలు అనుమతులు వచ్చిన తర్వాత ఆ నిబంధనలకు నీళ్ళొదులుతూ తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ కేవలం లాభాల కోసం నడుపుతుంటారు. సరిగ్గా ఇదే విధానం నేడు జిల్లాలోని మేళ్లచెరువులో మైహోమ్ (మహా) సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం అవలంబిస్తున్నట్లు తెలుస్తుందిపర్యావరణ, మైనింగ్ నిబంధనల మేరకే తమ సంస్థ పనిచేస్తుందని చెప్పుకునే యాజమాన్యం అక్రమాలకు పాల్పడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. వాస్తవికంగా సున్నపురాయి మైనింగ్ కోసం ప్రభుత్వ భూమిని లీజుకు తీసుకొన్న మైహోమ్ సిమెంట్స్ పరిశ్రమ ఏకంగా మైనింగ్ లీజు భూమిలో ప్రైవేట్ రైల్వే లైన్ నిర్మించుకుందనేధి స్థానికులందరూ చర్చించుకుంటున్న మాట. ఇంతటితోనే ఆగకుండా మైనింగ్ లీజు భూమిని కబ్జా చేసి భారీ నిర్మాణాలకు పాల్పడుతున్నారనే అభియోగాలు ఉన్నాయి.అక్రమంగా క్రయ, విక్రయాలు జరుపుతున్నట్లు స్థానికుల ద్వారానే తెలుస్తుంది .చెట్టు పేరు చెప్పి కాయలు అమ్మిన చందంగా మైహోం సిమెంట్ సంస్థ పేరు చెప్పి కొందరు భూకబ్జాదారులు మైహోమ్ సిమెంట్స్ మైనింగ్ లీజు భూమిని విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారనీ కొందరు స్థానికుల ద్వారా తెలుస్తుంది. ప్రస్తుత టెక్నాలజీ ప్రకారం మైనింగ్ భూమిలో నిబంధనలకు మించి సెంటు భూమి కబ్జా చేసిన చర్యలు దిగుతున్న ప్రభుత్వాలు మైహోమ్ సిమెంట్స్ పరిశ్రమ యాజమాన్యం ఏకంగా ప్రైవేట్ రైల్వే లైన్ నిర్మించినా అడ్డుకోకపోగా భూకబ్జాలను ప్రోత్సహిస్తున్నారంటూ అటు కేంద్ర, ఇటు రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.మేళ్లచెరువు మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 874లో 567 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమిలోనే 30ఎకరాల్లో తాసిల్దార్ ఆఫీస్, పోలీస్ స్టేషన్, ఎంపిడిఓ ఆఫీస్, జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ సహా ఎస్సీ కాలనీ ఇండ్లు ఉన్నాయి. ఇదే సర్వే నెంబర్ గల భూమిలో 141.644 హెక్టార్ల భూమిని సున్నపురాయి మైనింగ్ కోసం మైహోమ్ సిమెంట్ పరిశ్రమకు 1983లో ప్రభుత్వం లీజుకు ఇచ్చింది. అప్పటి దేవి సిమెంట్స్ పర్యావరణ అనుమతులు తీసుకొని కేంద్ర ప్రభుత్వ అనుమతుల మేరకు మైనింగ్ కార్యకలాపాలు మాత్రమే నిర్వహిస్తుంది. ఇటీవల 2023లో మైహోమ్ సిమెంట్స్ పర్యావరణ అనుమతులను రెన్యువల్ చేసుకుంది. షరతులతో కూడిన అనుమతులను పర్యావరణ శాఖ జారీ చేసింది.కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పు శాఖ జారీ చేసిన పర్యావరణ అనుమతులకు విరుద్ధంగా మైహోం సిమెంట్స్ పరిశ్రమ మైనింగ్ భూమిలో రైల్వే లైన్ నిర్మాణం చేపట్టిందనేధి అందరికి కనిపిస్తున్న విషయమే. మైనింగ్ లీజు అగ్రిమెంట్ ప్రకారం భూమిని మైనింగ్ కోసమే వినియోగించాలి. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన పర్యావరణ అనుమతులు విరుద్ధంగా ఎటువంటి నిర్మాణాలు, ఇతర కార్యకలాపాలు చేపట్టరాదు. ఒకవేళ ఏమైనా నిర్మాణాలు, ఇతర కార్యక్రమాలు చేపట్టినా ఖచ్చితంగా పర్యావరణ శాఖ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ మైహోమ్ సిమెంట్ పరిశ్రమ పర్యావరణ , మైనింగ్ శాఖ కల్లుగప్పి ఏకంగా ప్రైవేట్ రైల్వే ట్రాక్ నిర్మించుకుందనేది స్థానికంగా పెద్ద ఎత్తున వినిపిస్తున్న విమర్శ.2009లో ఈ మైనింగ్ భూమిని అనుకొని ప్రభుత్వం రైల్వేలైన్ నిర్మించింది. ప్రభుత్వం నిర్మించిన రైల్వేలైన్ కింద మైహోమ్ సిమెంట్స్ మైనింగ్ భూమి కొంతమేర కోల్పోయింది. మైహోమ్ సిమెంట్స్ సైతం మైనింగ్ భూమిలో ఏకంగా తమ అవసరార్థం రైల్వే లైన్ నిర్మించింది. ఇది కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ జారీచేసిన ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పరచారనేది ప్రధాన అభియోగం. ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ పత్రంలో కేంద్ర ప్రభుత్వం విధించిన నిబంధన ప్రకారం మాత్రమే మైనింగ్ నిర్వహించాల్సి ఉన్నా అందుకు భిన్నంగా మైహోమ్ సిమెంట్స్ వ్యవహరిస్తుందనీ కొందరు బాహాటంగానే విమర్శిస్తున్నారు.మై హోమ్ సిమెంట్స్ తమ కంపెనీ అవసరార్థం రైల్వే ట్రాక్ నిర్మించుకోవాల్సి వస్తే తన సొంత భూమిలో నిర్మించుకోవాల్సి ఉన్న నిబంధనలకు విరుద్ధంగా సున్నపురాయి మైనింగ్ కోసం కేటాయించిన భూమిలో పర్యావరణాన్ని అనుమతులకు విరుద్ధంగా రైల్వే ట్రాక్ నిర్మించిందనీ ప్రధానంగా వినిపిస్తున్న విమర్శ. ఈ మైనింగ్ భూమి కాకుండా సర్వేనెంబర్ 1057లోని పట్టా భూముల్లో రైల్వే ట్రాక్, లోడింగ్ అన్లోడింగ్ పాయింట్ నిర్మించినప్పటికీ కనీసం గ్రామపంచాయతీ నుండి కూడా ఎటువంటి అనుమతులు తీసుకోలేదనేధి కొందరు స్థానికుల వాదన. .2015లో నిర్మించిన ఈ రైల్వే లోడింగ్ పాయింట్ కి ఇప్పటివరకు కనీసం ఇటువంటి పన్నులు కూడా చెల్లించలేదని విశ్వసనీయంగా తెలిసింది. ఈ రైల్వే ట్రాక్, లోడింగ్ పాయింట్ 12 హెక్టార్లలో మైహోమ్ సిమెంట్ నిర్మించగా, రైల్వే ట్రాక్ కోసం 6 హెక్టార్ల మైనింగ్ లీజు భూమిని వాడుకున్నట్లు తెలిసింది.ఆరు నెలలకు ఒకసారి సున్నపురాయి మైనింగ్ కోసం మైహోమ్ సిమెంట్స్ పర్యావరణ అనుమతులు కొనసాగిస్తుండగా, అదేవిధంగా ఎప్పటికప్పుడు మైనింగ్ కార్యకలాపాలపై ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ కేంద్ర ప్రభుత్వ సంస్థ లెక్కలు కడుతున్నప్పటికీ మైనింగ్ భూమిలో మైహోమ్ సిమెంట్ నిర్మించిన రైల్వేట్రాక్ పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. బహిరంగంగా పర్యావరణ అనుమతులకు ఉల్లంఘించినప్పటికీ పర్యావరణ శాఖ ఇటువైపున కన్నెత్తి చూడదంలేదు అని పలువురు విమర్శిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కన్నుసన్నల్లో నడిచే సున్నపురాయి మైనింగ్ పై మిన్ను కుండటం పట్ల సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అక్రమ నిర్మాణపై విచారణ జరిపి మైహోం సంస్థ పై చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# నిరంతరాయంగా 4,399 రోజులు ప్రధానిగా సేవలు

**న్యూఢిల్లీ, జూన్ 10:**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత ప్రజాస్వామ్య చరిత్రలో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. అత్యధిక కాలం నిరంతరాయంగా ప్రధాని పదవిలో కొనసాగిన నేతగా జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న రికార్డును ఆయన అధిగమించారు. నెహ్రూ 4,398 రోజుల పాటు ఈ పదవిలో ఉండగా, మోదీ 4,399 రోజులు పూర్తి చేసుకుని నూతన చరిత్రను లిఖించారు.ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణకు చెందిన బీజేపీ నాయకులు రామచంద్రరావు ప్రధాని మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. ఇది ఒక చారిత్రక మైలురాయి అని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. 140 కోట్ల భారతీయుల ఆకాంక్షలకు, అచంచలమైన నమ్మకానికి మోదీ నిదర్శనమని, ఆయన పదవీకాలం దేశ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమని కొనియాడారు.నరేంద్ర మోదీ 2014 మే 26న తొలిసారిగా ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం 2019లో రెండోసారి, 2024 జూన్ 9న సంకీర్ణ ప్రభుత్వ సారథిగా మూడోసారి పగ్గాలు చేపట్టారు. మోదీ నాయకత్వంలో పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత, ఆర్టికల్ 370 రద్దు, నక్సలిజం అణచివేత, సరిహద్దుల బలోపేతం వంటి కీలక రంగాల్లో దేశం గణనీయమైన పురోగతి సాధించిందని



రామచంద్రరావు వివరించారు.మరోవైపు, ప్రధాని మోదీ ఘనతను అభినందిస్తూ కేంద్ర కేబినెట్ తీర్మానం చేసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్ షా సహా పలువురు బీజేపీ అగ్రనేతలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించార్నc

**బాబు, లోకేష్ శుభాకాంక్షలు**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసల వర్షం కురిపించారు. సుదీర్ఘకాలం ప్రధానిగా కొనసాగుతూ ఒక చారిత్రక మైలురాయిని అందుకున్న సందర్భంగా మోదీకి ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కేవలం దేశాన్ని పాలించడమే కాకుండా, దాని గతిని మార్చే కొద్దిమంది నేతల్లో మోదీ ఒకరని చంద్రబాబు కొనియాడారు.గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వరుసగా 4,399 రోజులు ప్రధానిగా సేవలందించారని, ఈ ప్రయాణంలో ప్రతి స్థాయిలో భారతదేశాన్ని మార్చడానికి విశేషంగా కృషి చేశారని చంద్రబాబు పేర్కొన్నారు. సామాన్యుడి జీవితం నుంచి ప్రపంచ వేదికపై దేశ ప్రతిష్ఠ వరకు ప్రతి అంశంలోనూ ఆయన ముద్ర ఉందని వివరించారు. "ఇంట్లోని మంచినీటి కుళాయి నుంచి చంద్రయాన్ విజయం వరకు, పొలంలోని రైతు ఆకాంక్షల నుంచి సరిహద్దులోని సైనికుడి ధైర్యం వరకు.. ప్రగతి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందేలా మోదీ చూశారు" అని అన్నారు.బలహీన వర్గాలకు మద్దతిస్తూనే, ఆర్థిక సంస్కరణలతో అభివృద్ధికి బాటలు వేయడం ఆయన పాలనలోని ప్రత్యేకత అని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మోదీ నాయకత్వంలో నేడు భారతదేశం తన భవిష్యత్తుపై మరింత విశ్వాసంతో, లక్ష్యాలపై మరింత ఆశావహ దృక్పథంతో ఉందని తెలిపారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున మోదీకి మరోసారి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు.

## దేశ చరిత్రలో మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం కొత్త దిశ నిర్దేశించింది

- మొదటి పేజీ తరువాయి

ఆర్థిక స్వావలంబనకు, సమిష్టి శక్తికి ప్రతీకగా నిలిచిందన్నారు.ఒకప్పుడు రుణాల కోసం ఎదురుచూసిన స్వయం సహాయక సంఘాల మహిళలు నేడు ఆస్తుల యజమానులుగా, పెట్టుబడిదారులుగా ఎదగడం తెలంగాణ ప్రభుత్వ మహిళా సాధికారత విధానాలకు నిదర్శనమని మంత్రి తెలిపారు. ఒక్కో బస్సుకు నెలకు రూ.69,468 అద్దె లభిస్తుండగా, మొత్తం 553 బస్సుల ద్వారా ప్రతి నెల రూ.3.84 కోట్ల ఆదాయం మహిళా సమాఖ్యలకు అందుతోందన్నారు. ఇప్పటివరకు రూ.20.34 కోట్ల అద్దె ఆదాయం మహిళా సంఘాలకు చేరడం ఈ పథకం విజయాన్ని స్పష్టంగా చాటుతోందని చెప్పారు.ఈ కార్యక్రమం ద్వారా మహిళలు కేవలం లబ్ధిదారులుగా కాకుండా ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములు, ఆస్తుల యజమానులు, ఆదాయ సృష్టికర్తలుగా మారుతున్నారని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కూడా ఈ పథకం ఎంతో దోహదపడుతోందన్నారు.అదేవిధంగా మహాలక్ష్మి పథకం విజయవంతమైన అమలులో ఈ బస్సులు కీలక పాత్ర పోషిస్తున్నాయని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఇప్పటివరకు 315 కోట్లకు పైగా మహిళా ప్రయాణికులు లబ్ధి పొందారని చెప్పారు. ఈ పథకం ద్వారా మహిళలు సుమారు రూ.10,950 కోట్ల ప్రయాణ వ్యయాన్ని ఆదా చేసుకోగలిగారని పేర్కొన్నారు.

## పీసా చట్టం ఆదివాసీల స్వాభిమానానికి ప్రతీక..

- మొదటి పేజీ తరువాయి

ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధి గ్రామసభల బలోపేతంతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు.షెడ్యూల్డ్ ప్రాంతాల్లోని భూములు, అడవులు, జల వనరులు, ఖనిజ సంపదలపై గ్రామసభల నిర్ణయాధికారాన్ని పీసా చట్టం కల్పించినప్పటికీ, చట్టం అమలులో అనేక సవాళ్లు ఉన్నాయని చెప్పారు. చట్టం ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో చట్టవిరుద్ధ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని, స్థానిక ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా సహజ వనరులు కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి వెళ్లే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు."పెద్ద పెద్ద సంస్థలు ప్రజలను నిరాశ్రయులను చేసే పరిస్థితులను పీసా చట్టం అంగీకరించదు. కానీ ఆ హక్కుల గురించి ఎంతమందికి అవగాహన ఉంది అనేది ప్రశ్న. అధికారులు పనిచేసే అంశంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి. చట్ట స్ఫూర్తిని అర్థం చేసుకుని అమలు చేసినప్పుడే ఆదివాసీలకు న్యాయం జరుగుతుంది" అని మంత్రి అన్నారు.సర్పంచులు గ్రామాభివృద్ధి నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించేలా పీసా చట్టం అవకాశం కల్పిస్తుందని పేర్కొన్నారు. గ్రామసభలే స్థానిక ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలని, వాటిని మరింత శక్తివంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.తాను ఉద్యమాల నుంచి వచ్చిన వ్యక్తినని, ఆదివాసీ ప్రాంతాల్లో పెరిగి అక్కడి సమస్యలను దగ్గరగా చూసిన వ్యక్తిగా గిరిజన హక్కుల పరిరక్షణ తనకు ప్రత్యేక బాధ్యతగా భావిస్తున్నానని చెప్పారు. పంచాయతీరాజ్ శాఖ బాధ్యతలు దక్కడం తనకు గర్వకారణమని, ఆ అవకాశాన్ని సమాజానికి మేలు చేసే దిశగా వినియోగించుకోవాలనే సంకల్పంతో పనిచేస్తున్నానని తెలిపారు.తన జీవిత ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ, ఆదివాసీ హక్కుల కోసం పనిచేసే యాక్షి సంస్థతో కలిసి పనిచేసిన రోజులను మంత్రి గుర్తు చేసుకున్నారు. ఆ సంస్థ తనకు ఉద్యోగావకాశం కల్పించి, న్యాయ విద్యను పూర్తి చేసుకునేందుకు తోడ్పాటునిచ్చిందని చెప్పారు."మనం ఉన్నవారి కోసం కాకుండా, లేని వారి కోసం పనిచేయాలి. పేదల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ప్రజాసేవ యొక్క అసలు ఉద్దేశ్యం" అని మంత్రి పేర్కొన్నారు.హైదరాబాద్ అభివృద్ధి, అడవుల్లోని ఆదివాసీ గ్రామాల పరిస్థితుల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రస్తావిస్తూ, ఇప్పటికీ అనేక గిరిజన ఆదివాసి ప్రాంతాల్లో ప్రాథమిక సదుపాయాల కొరత ఉందన్నారు. మరోవైపు సహజ వనరులు క్షీణిస్తున్నాయని, గుట్టలు కరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో గ్రామ పంచాయతీలు, గ్రామసభలను బలోపేతం చేయడం అత్యవసరమని చెప్పారు.వర్క్‌షాప్‌లో పాల్గొంటున్న ప్రతినిధులు తమ అనుభవాలు, సూచనలు, అభిప్రాయాలను స్వేచ్ఛగా పంచుకోవాలని మంత్రి కోరారు. ఈ చర్చల ద్వారా పీసా అమలులో ఎదురవుతున్న సవాళ్లకు పరిష్కార మార్గాలు రూపొందుతాయని, ఆదివాసీ గిరిజన హక్కుల పరిరక్షణకు మరింత బలమైన విధానాలు రూపొందించేందుకు దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని సర్పంచుల కోసం రూపొందించిన "సర్పంచ్ సంవాద్" డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను ప్రస్తావించిన మంత్రి, దేశవ్యాప్తంగా అవార్డులు అందుకున్న ఈ యాప్ ద్వారా తెలంగాణలోని 4,500 మంది సర్పంచులు పరస్పరం ఉత్తమ అనుభవాలను పంచుకోవడంతో పాటు సమస్యల పరిష్కారానికి ఒకే వేదికపై చర్చించే అవకాశం లభిస్తుందని తెలిపారు. సాంకేతికతను వినియోగించి గ్రామీణ పాలనను మరింత సమర్థవంతంగా మార్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.పీసా చట్టం అమలు పుస్తకాలకే పరిమితం కాకుండా గ్రామస్థాయిలో ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలని, గ్రామసభల నిర్ణయాలకు గౌరవం కల్పిస్తూ ఆదివాసీల స్వపరిపాలన స్ఫూర్తిని కార్యరూపంలోకి తీసుకురావాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.

### కోటి మంది మహిళలను

# కోటీశ్వరులను చేస్తాం

## మహిళా సంఘాలకు మరో 3 వేల బస్సులు:సీఎం రేవంత్

**హైదరాబాద్:**రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే వరకు ప్రభుత్వం విశ్రమించదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళా శక్తి పథకం కింద ఇప్పటికే ఆర్టీసీకి అప్పగించిన 553 బస్సులకు అదనంగా మరో 3 వేల బస్సులను మహిళా సంఘాల ద్వారా అద్దె ప్రాతిపదికన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు అప్పగిస్తామని ప్రకటించారు.సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మహిళా వారోత్సవాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా శక్తి పథకం కింద మహిళా సంఘాల యాజమాన్యంలోని 553 బస్సుల నిర్వహణను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు అప్పగిస్తూ బస్సులకు జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ. ప్రస్తుతం స్వయం సహాయక సంఘాల్లో 67 లక్షల మంది సభ్యులున్నారని, ఆ సంఖ్యను కోటి మందికి పెంచాలని పిలుపునిచ్చారు. "కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసే బాధ్యత నాది" అని పేర్కొన్నారు. 2034 నాటికి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే లక్ష్యంతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.మహిళా సంఘాలు స్థానికంగా వ్యాపార ప్రణాళికలు రూపొందించుకోవాలని, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో త్వరలో పర్యటిస్తానని సీఎం వెల్లడించారు. మహిళా శక్తికి ఈ ప్రభుత్వంలో ప్రత్యేక స్థానం ఉందని స్పష్టం చేశారు.రైతులు లాభసాటి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని, వరి, మొక్కజొన్నలతో పాటు కందులు, మినుములు, పెసర్లు, కూరగాయలు, పండ్ల తోటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. పంటల మార్పిడి, రైతుల్లో అవగాహన కల్పించే బాధ్యతను మహిళా సంఘాలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ కల్పించేందుకు రూ.2,400 కోట్లతో అంతర్జాతీయ పండ్ల మార్కెట్ ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు.ఇందిరమ్మ ఇండ్లను మహిళల పేరిటే మంజూరు చేస్తున్నామని, పట్టణాల్లో నిర్మించనున్న లక్ష ఇళ్లను కూడా మహిళల పేరుతోనే ఇస్తామని సీఎం ప్రకటించారు. మహిళల పర్యవేక్షణలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలవుతాయని పేర్కొన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రభుత్వ బస్సుల్లో ఉచిత ప్రయాణం





కల్పించడంతో ప్రభుత్వం ఇప్పటివరకు రూ.10 వేల కోట్లకు పైగా చెల్లించినట్లు సీఎం తెలిపారు. రాష్ట్రంలోని 27 వేల పాఠశాలల నిర్వహణ బాధ్యతను అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో మహిళలకు అప్పగించినట్లు చెప్పారు.మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ బాధ్యతలను కూడా మహిళా సంఘాలకు అప్పగిస్తున్నామని తెలిపారు. జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వ భూములను గుర్తించి మహిళా సంఘాలు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 8 వేల స్త్రీశక్తి భవనాలను ప్రారంభించామని, భవిష్యత్తులో జిల్లా కేంద్రాల్లో కార్పొరేట్ స్థాయిలో మహిళా శక్తి భవనాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.స్వయం సహాయక సంఘాలకు రూ.61 వేల కోట్ల బ్యాంకు అనుసంధానం కల్పించడంతో పాటు సున్నా వడ్డీ రుణాల కోసం రూ.2 వేల కోట్లు బ్యాంకులకు చెల్లించినట్లు సీఎం వెల్లడించారు. ఈ సందర్భంగా మహిళా శక్తి, మహాలక్ష్మి పథకాల కింద స్వయం సహాయక సమాఖ్యలు, మండల మహిళా సమాఖ్యలకు చెక్కులను అందజేశారు. ఆర్టీసీకి అప్పగించిన బస్సులపై అద్దె రూపంలో రూ.20.34 కోట్ల చెక్కు,మహిళల ఉచిత ప్రయాణం కింద ఆదా చేసిన రూ.10,700 కోట్లు, వడ్డీ లేని రుణ పథకం కింద రూ.500 కోట్ల చెక్కులను అందించారు.

# సొంతంగానే పోటీ చేస్తం..

- మొదటి పేజీ తరువాయి

ఒప్పందాలు ఉన్నాయని.. అందుకే బీఆర్ఎస్ ప్రభుత్వ 10 ఏళ్ల పాలనలో జరిగిన అవినీతిపై నరేంద్ర మోదీ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని హస్తం పార్టీ నేతలు తీవ్ర విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలోనే బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. తాజాగా మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడిన కేంద్రమంత్రి అమిత్ షా.. తెలంగాణలో బీజేపీ ఏ పార్టీతో పొత్తు పెట్టుకునేది లేదని స్పష్టం చేశారు. ఒంటరిగానే ఎన్నికల్లో పోటీ చేసి.. తెలంగాణ గడ్డపై కాషాయ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.అయితే అమిత్ షా చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సరికొత్త చర్చకు దారి తీస్తున్నాయి. ఇది ఒక సాధారణ రాజకీయ ప్రకటనగా కాకుండా.. దక్షిణాది రాష్ట్రాల్లో పార్టీని విస్తరించేందుకు బీజేపీ అవలంబిస్తున్న దీర్ఘకాలిక వ్యూహానికి సంకేతంగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరీ ముఖ్యంగా తెలంగాణలో ఇతర పార్టీలపై ఆధారపడకుండా.. సొంతంగానే బీజేపీని నిలబెట్టాలని దృష్టి పెట్టినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు జరిగే ప్రతి రాష్ట్రంలో ఒంటరిగానే పోటీ చేసి.. బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే తమ లక్ష్యమని తాజాగా అమిత్ షా పేర్కొన్నట్లు తెలుస్తోంది.ఈ క్రమంలోనే దక్షిణాది రాష్ట్రాలు.. మరీముఖ్యంగా తెలంగాణపై బీజేపీ ప్రత్యేక దృష్టి పెట్టిందని కూడా అమిత్ షా తేల్చి చెప్పినట్లు సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లలో బీజేపీ.. ఎక్కువకాలం ప్రాంతీయ పార్టీలపై ఆధారపడటం వల్ల.. స్వతంత్రంగా బలాన్ని పెంచుకోలేకపోయామనే భావన బీజేపీ అగ్రనాయకత్వానికి వచ్చిందని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. అందుకే ఇతర పార్టీలపై ఆధారపడకుండా.. బీజేపీ బలాన్ని సొంతంగా పెంచాలని యోచిస్తున్నట్లు అమిత్ షా వ్యాఖ్యలు అర్థం చేసుకోవాలని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.ప్రాంతీయ పార్టీలతో పొత్తు పెట్టుకోవడం వల్ల.. అప్పటికప్పుడు ఎన్నికల సమయంలో కొన్ని సీట్లు, ఇతర పార్టీలతో కలిసి అధికారంలోకి వచ్చినప్పటికీ.. దీర్ఘకాలంలో మాత్రం అవి బీజేపీని ఎదగకుండా అడ్డుకుంటున్నాయనే ఆలోచనకు బీజేపీ వచ్చినట్లు తెలుస్తోంది. అందుకే పొత్తుల ద్వారా సీట్లు, అధికారాన్ని దక్కించుకోవడం కంటే.. కాస్త ఆలస్యమైనా సరే సొంతంగా కేడర్, ఓటు బ్యాంకును సాధించాలనే లక్ష్యంతో కమలం పార్టీ అడుగులు వేస్తున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. జాతీయ పార్టీగా ఉన్న శాశ్వతంగా నిలదొక్కుకోవాలంటే.. ఇతర పార్టీలపై ఆధారపడకుండా సొంత బలంతో ఎదగాల్సిందేననే బీజేపీ నాయకత్వం ఆలోచిస్తుందని అభిప్రాయపడుతున్నారు.అమిత్ షా చేసిన ప్రకటనతో ఇప్పుడు తెలంగాణలో త్రిముఖ పోరు నెలకొననుంది. నిజంగానే బీజేపీ పొత్తులు లేకుండా ఎన్నికల బరిలోకి దిగితే.. తెలంగాణ రాజకీయాలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మధ్య త్రిముఖ పోరుగా కొనసాగనున్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

## మోదీజీ వర్ధిల్లు నూరేళ్లు..

## నెహ్రూ రికార్డును బద్దలు కొట్టిన మోదీ!

- మొదటి పేజీ తరువాయి



చేసుకుని పండిట్ జవహార్ లాల్ నెహ్రూ రికార్డును మోదీ బద్దలు కొట్టిన సందర్భాన్ని పురస్కరించుకుని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లోని శ్రీమహాశక్తి ఆలయంలో స్థానిక బీజేపీ నేతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోదీ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని, అభివృద్ధిలో భారత్ ను ప్రపంచంలోనే నెంబర్ వన్ దేశంగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా క్రుషి చేస్తున్న మోదీకి భగవంతుడి ఆశీస్సులు అందించాలని కోరుతూ బండి సంజయ్ ఈ పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, స్థానిక బీజేపీ కార్పొరేటర్లతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ 'దేశ ప్రధానిగా 4,398 రోజులు ప్రధానిగా పూర్తి చేసుకుని జవహార్ లాల్ నెహ్రూ రికార్డును బద్దలు కొట్టి అత్యధిక కాలం ప్రధానిగా చేసిన మహానుభావుడు నరేంద్రమోదీ. ఈ నేపథ్యంలో నాతోపాటు ఎంతో మంది దేశవ్యాప్తంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. నెహ్రూ పాలనలో అవినీతి, అరాచకాలు, అస్తవ్యస్త, బంధుప్రీతి పాలన కొనసాగింది. కానీ మోదీ పాలనలో అందుకు భిన్నంగా అవినీతి, బంధుప్రీతికి తావు లేకుండా నిజాయితీ, నిబద్ధతతో పాలనను కొనసాగిస్తున్నారని కొనియాడారు. మోదీ 12 ఏళ్ల పాలనలో దేశంలోని 25 కోట్ల మందిని పేదరికం నుండి బయట పడేశారు. రోడ్లు, రైల్వే, ఎయిర్, టెలికమ్యూనికేషన్ రంగాల్లో అనూహ్యమైన ప్రగతి సాధించారు. పట్టణాలతోపాటు గ్రామీణ ప్రాంతాలను కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తున్నారు. అవినీతికి తావులేకుండా సమాజంలోని అట్టడుగునున్న చిట్ట చివరి వ్యక్తికి కూడా సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత మోదీకే దక్కుతుంది. అలాంటి గొప్ప వ్యక్తి నిండు నూరేళ్లు వర్ధిల్లాలి. 2047 వరకు దేశ ప్రధానిగా కొనసాగాలి. మోదీకి అమ్మవారు ఆయురారోగ్యాలతోపాటు శక్తిని కూడా ప్రసాదించాలని కోరుతున్నారు.మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ పత్రాలను తిరస్కరించిన వ్యవహారం ఎన్నికల కమిషన్ పరిధిలోనిది. ఈ అంశాన్ని ఎన్నికల కమిషన్ చూసుకుంటుంది.

# ఆగని నీటి యుద్ధం..

- మొదటి పేజీ తరువాయి

అదీ లేదని అధికారిక గణాంకాలను చూస్తే అర్థం అవుతుంది. గడిచిన 12 ఏళ్లలో కృష్ణా జలాల్లో ఆంధ్రప్రదేశ్ వినియోగించిన మొత్తం శాతం 826.64 కాగా.. ప్రతి సంవత్సరం సగటున 68.88 శాతం (ఏపీకి 66 శాతం వాటా) తరలిస్తోంది. అంటే సగటున ప్రతి సంవత్సరం సుమారు 3 శాతం నీటిని అదనంగా వాడుకుంటున్నట్టుగా చెప్పవచ్చు. తెలంగా ణ విషయానికి వచ్చేసరికి.. 12 ఏళ్లలో 374.36 శాతం.. అంటే ఏటా సగటున 31.19 శాతం జలాలను మాత్రమే వాడుకున్నది.ఈ లెక్కన ప్రతి సంవత్సరం సగటున సుమారు 3 శాతం వరకు (తెలంగాణ వాటా 34 శాతం) కృష్ణా జలాలను తెలంగాణ నష్టపోయిందనే చెప్పవచ్చు. అంటే ఒక సంవత్సరంలో ఎంతమేర తెలంగాణ కృష్ణా నదీ జలాలను వాడుకోవాలో గడిచిన 12 ఏండ్ల లో అంతమేర నష్టపోయినట్టే. ఇది వందల టీఎంసీలలో ఉంటుంది. నిజానికి ప్రత్యేక తెలంగాణ వచ్చిందే.. నీళ్లు, నిధులు, నియామకాలలో దోపిడీ జరుతుందనే. అందుకే దశాబ్దాలుగా పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చుకున్నారు. కానీ,ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినప్పటికీ.. ఇంకా జల దోపిడీ కొనసాగుతూనే ఉందని మేధావులు, ఇంజనీర్లు, తెలంగాణీయులు భగ్గుమంటున్నారు. రాష్ట్రం ఏర్పడిన సంవత్సరం (2014-15)లో తెలంగాణ తనకు కేటాయించిన వాటా (34 శాతం)లో కేవలం 30 శాతం మాత్రమే ఉపయోగించుకుంది.కానీ, ఏపీ తనకు కేటాయించిన (66 శాతం) వాటాను మించి 69.92 శాతం జలాలను వినయోగించుకుంది. 2015-17 వరకు ఒకటి.. అర శాతం వరకు తగ్గింది. 2023-24లో ఎన్నికల ప్రభావం కారణంగా 34 శాతానికి మించి చరిత్రలో మొదటిసారిగా తెలంగాణ 36.34 శాతం జలాలను వియోగించుకోవడం ఇక రికార్డు. ఆ తరువాత కూడా కేటాయింపుల దరిదాపుల్లోకి కూడా తెలంగాణ రాలేదు. పుష్కర కాలంలో కేవలం ఒకే ఒకసారి వాటాను మించి కృష్ణా నదీ జలాలను తెలంగాణ ఉపయోగించుకుంది. ఇక మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొంది.. పాలనా పగ్గాలు చేపట్టిన తరువాత.. పరిస్థితి మరింత దారుణంగా తయారయ్యింది. 2024-25లో 28.27 శాతం జలాలను మాత్రమే తెలంగాణ వినియోగించుకోగా.. ఏపీ మాత్రం 72.73 శాతం తరలించుకుపోయింది. ఇక ఎన్నడూ లేని విధంగా 2025-26లో ఇప్పటి వరకు కేవలం 25.10 శాతం మాత్రమే జలాలను తెలంగాణ వినయోగించుకుంటే.. పుష్కర కాలంలోనే అత్యధికంగా ఏపీ 74.90 శాతం జలాలను తరలించుకుపోవడం గమనార్హం. అంటే ఈ సంతవ్సరం వాటా (66శాతం) కంటే సుమారు 10 శాతం జలాలను అదనంగా తరలించుకుపోవడాన్ని తెలంగాణ మేధావులు, ఇంజనీర్లు, తెలంగాణీయులు తీవ్రంగా ఆక్షేపిస్తున్నారు.ఈ ఏడు ఎల్‌నినో ప్రభావం కారణంగా సాధారణ వర్షాలు సరిగ్గా కురవవని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇ ప్పటికే రిజర్వాయర్లలో జలా లు అడుగంటాయి. ఈ నేపథ్యంలో ఏపీ జలచౌర్యానికి అడ్డుకట్ట వేయాల్సిన కాంగ్రెస్ పార్టీ అలసత్వం వహిస్తుంద న్న విమర్శలున్నాయి. కాంగ్రెస్ పార్టీ పాలనా పగ్గాలు చేపట్టిన తరువాతనే ఏపీ అధ్యధికంగా జల దోపిడీ చేస్తుండటాన్ని తెలంగాణీయులు ఎత్తిచూపుతున్నారు.

# పెట్రోల్ ఎఫెక్ట్...

**పిల్లల పై ట్రాన్స్ పోర్టు చార్జీల భారం**



**హైదరాబాద్, జూన్ 10:**పశ్చిమాసియా యుద్ధ ప్రభావం స్కూల్ విద్యార్థులపైనా పడుతోంది. యుద్ధం కారణంగా ముడి చమురు ధరలు భారీగా పెరగడంతో.. కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 3 సార్లు పెట్రోల్, డీజిల్ ధరలను పెంచింది. ఈ నేపథ్యంలోనే పెట్రోల్, డీజిల్‌తో నడిచే ఆటోలు, ప్రైవేటు కార్లు కూడా ధరలు పెంచేస్తున్నాయి. ఇక త్వరలోనే స్కూళ్లు ప్రారంభం కానుండగా.. విద్యార్థుల ట్రాన్స్‌పోర్ట్ ఫీజులను ఆయా వాహనదారులు పెంచేస్తున్నారు. దీంతో స్కూల్ పిల్లల తల్లిదండ్రులకు ఈ పెంపు కూడా అదనపు ఆర్థిక భారంగా మారుతోంది. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు హైదరాబాద్‌లో స్కూల్ ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలు పెరిగినట్లు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ ధరలు పెరగడంతో.. ఆటో డ్రైవర్లు, ప్రైవేటు కార్లు ఒక్కో విద్యార్థిపై రూ.1000 నుంచి రూ.1200 వరకు ట్రాన్స్‌పోర్టు ఛార్జీలను పెంచినట్లు తల్లిదండ్రులు చెబుతున్నారు. ఇది తమకు అదనపు ఆర్థిక భారంగా మారుతోందని వాపోతున్నారు. గతేడాదితో పోలిస్తే రవాణా ఖర్చులు గణనీయంగా పెరిగినట్లు పేర్కొంటున్నారు. అయితే ఇంధన ధరలు పెరగడం వల్లే తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు వాహనదారులు తమ గోడు వెళ్లబోసుకుంటున్నారు. చమురు ధరలు ఒక్కసారిగా పెరగాయని.. తప్పనిసరి పరిస్థితుల్లో ట్రాన్స్‌పోర్టు ఛార్జీలు పెంచాల్సి వచ్చిందని చెబుతున్నారు. గతేడాది తమ ఇద్దరు పిల్లలకు కలిసి రూ.6 వేలు ట్రాన్స్‌పోర్టు ఛార్జీలు చెల్లించామని చెప్పిన ఓ మహిళ.. ఈ ఏడాది అది ఏకంగా రూ.7,500కి పెరిగినట్లు తెలిపారు. ఇక గత సంవత్సరం తమ ఒక్కగానొక్క పిల్లాడిని స్కూల్‌కు పంపించేందుకు ఆటోకు రూ.3,500 చెల్లించగా.. ఈ ఏడాది రూ.4,500కి పెంచారని మరో వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశాడు. చమురు ధరలు పెరగకముందు హైదరాబాద్‌లో లీటరు పెట్రోల్ ధర రూ. 107.39.. డీజిల్ రూ. 95.64గా ఉండేది. పెంచిన తర్వాత.. పెట్రోల్ రూ. 115.73, డీజిల్ రూ.103.82గా కొనసాగుతున్నాయి. దీంతో లీటర్ పెట్రోల్, డీజిల్‌పై దాదాపు రూ.8 పెరుగుదల కనిపించింది.నగర వ్యాప్తంగా తమ పిల్లలను మంచి స్కూల్‌లో చదివించాలని భావిస్తున్న తల్లిదండ్రులు.. తమ ఇంటికి దూరంగా ఉన్న స్కూళ్లకు పిల్లలను పంపించేందుకు ఆటోలు, ప్రైవేటు కార్లను ఆశ్రయిస్తున్నారు. ఉదయం ఇంటి నుంచి స్కూల్‌కు తీసుకెళ్లి.. సాయంత్రం స్కూల్ నుంచి ఇంటికి తీసుకువచ్చేందుకు వాహనదారులు ట్రాన్స్‌పోర్టు ఫీజులు వసూలు చేస్తున్నారు. అయితే ఇలాంటి పరిస్థితి కేవలం హైదరాబాద్ నగరంలో మాత్రమే కాకుండా.. రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, పట్టణ ప్రాంతాల్లోనూ ఇలాగే ట్రాన్స్‌పోర్టు ఫీజులు పెంచేశారని సోషల్ మీడియాలో నెటిజన్లు పోస్టులు, కామెంట్లు పెడుతున్నారు.

## మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్‌ను తప్పించాలని బీజేపీ కుట్ర

**చామల కిరణ్ కుమార్**



**హైదరాబాద్, జూన్ 10:** మధ్యప్రదేశ్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను ఎన్నికల అధికారులు తిరస్కరించడంపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఓ ప్రైవేట్ కేసును అడ్డం పెట్టుకొని కావాలనే మీనాక్షి నటరాజన్ నామినేషన్ రిజెక్ట్ చేశారని విమర్శించారు. బీఎన్ఎస్ యాక్ట్ 230 ప్రకారం ఫామ్ 26 సబ్మిట్ చేయాల్సిన అవసరం లేదన్నారు. బీజేపీ.. ఎన్నికలను వాళ్ల ఖాతాలో వేసుకోవాలని చూస్తోందని ఆరోపించారు. ఈడీ, సీబీఐ, ఈసీని అడ్డం పెట్టుకొని బీజేపీ ఎన్నికల్లో గెలుస్తోందన్నారు. మధ్యప్రదేశ్‌లో బీజేపీకి రెండు రాజ్యసభ సీట్లకు అవకాశం ఉందని.. కాంగ్రెస్‌కు ఒక రాజ్యసభ వచ్చే అవకాశం ఉందని ఎంపీ తెలిపారు. మూడో అభ్యర్థిని బీజేపీ ఎందుకు పోటీలో నిలబెడుతోందని ప్రశ్నించారు. ముందు నుంచే మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్‌ను తప్పించాలని బీజేపీ చూసిందని వ్యాఖ్యానించారు. బీజేపీ చేస్తున్న కుటిల రాజకీయం గురించి దేశ ప్రజలకు తెలియాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒక్కటే అని విమర్శించారు. రెండు పార్టీలు కలిసి కాంగ్రెస్‌ను లేకుండా చేయాలని కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. మధ్యప్రదేశ్‌లో ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాన్ని బీఆర్ఎస్ సమర్థిస్తుందా అని ప్రశ్నించారు. చిల్లర రాజకీయాలు చేస్తే ఎప్పటికీ అధికారంలోకి రారని చామల కిరణ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.

## కో-లివింగ్ హాస్టల్స్‌పై కమిటీ వేయాలి

**ప్రభుత్వ సలహాదారు వీహెచ్**



**హైదరాబాద్, జూన్ 10:** ప్రస్తుత సమాజంలో యువతీ యువకులు కలిసి ఉండే 'కో లివింగ్ హాస్టల్స్' సంస్కృతిపై సర్వత్రా చర్చ నడుస్తున్న వేళ.. ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు (వీహెచ్) కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ హాస్టల్స్ నిర్వహణ తీరు, అక్కడ అసలు ఏం జరుగుతోంది, యువత ఏ విధంగా ప్రభావితమవుతోంది అనే అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏబీఎన్‌తో వీహెచ్ మాట్లాడుతూ.. 'ప్రస్తుతం నడుస్తున్న కో-లివింగ్ హాస్టల్స్‌లో అసలు ఏం జరుగుతుందో క్షుణ్ణంగా పరిశీలించాలి. అక్కడ చోటుచేసుకుంటున్న పరిస్థితులపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలి. అలా చేసిన తర్వాతే వాటిని పూర్తిగా రద్దు చేయాలా? లేక కఠినమైన నిబంధనలను అమలు చేయాలా? అన్న విషయంపై స్పష్టత వస్తుంది. ఇలాంటి హాస్టల్స్ పరిధిలో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే సమాజంలో, మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. కో-లివింగ్ హాస్టల్స్‌లో అమ్మాయిల తప్పా? లేక అబ్బాయిల తప్పా? తెలుసుకోవాలి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించాలంటే కమిటీ ద్వారా సమగ్ర విచారణ జరిపించి, నివేదిక ఆధారంగా ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాలి' అని అన్నారు

## ఫోన్ ట్యాపింగ్ కేసు

**కుద్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హనుమంత రెడ్డి నుంచి స్టేట్మెంట్ తీసుకున్న పోలీసులు**

ఫోన్ ట్యాపింగ్ కేసు లో పోలీసులు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి హనుమంత రెడ్డి నుంచి స్టేట్మెంట్ రికార్డ్ చేశారు. బంజారా హిల్స్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ కు హనుమంత రెడ్డి ని పిలిపించిన పోలీసులు సుమారు గంటపాటు వివరాలు సేకరించారు. అనంతరం ఆయన వీడియోతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తన ఫోన్ పాటు తన భార్య, బామ్మర్ది ఇతర ముఖ్య కార్యకర్తల ఫోన్లు సైతం టాపింగ్ చేశారని వాపోయారు. ఫోన్ టాపింగ్ వల్లే తాను ఎన్నికల్లో విజయం సాధించలేకపోయానని చెప్పారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని పోలీసులకు విజ్ఞప్తి చేసినట్టు చెప్పారు.

# టార్గెట్ బీఆర్ఎస్...



**హైదరాబాద్, జూన్ 10:**తెలంగాణ రాజకీయాల్లో ఇటీవల ఒక స్పష్టమైన మార్పు గమనించవచ్చు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రాజకీయ విమర్శల పంథాను పూర్తిగా మార్చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి ప్రధాన శత్రువుగా ఉన్న బీఆర్ఎస్, దాని అధినేత కేసీఆర్‌లను టార్గెట్ గా చేసుకుని ఆయన విరుచుకుపడేవారు. కానీ ఇప్పుడాయన రూట్ మార్చారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై విమర్శల బాణాలు ఎక్కుపెట్టారు. ఎక్కడ బహిరంగ సభ జరిగినా కిషన్ రెడ్డి లక్ష్యంగా ఆయన ఘాటు వ్యాఖ్యలు చేస్తున్నారు. "ఈ నెల 15వ తేదీ తర్వాత కిషన్ రెడ్డి సంగతి చూస్తాం" అంటూ సీఎం రేవంత్ రెడ్డి విసిరిన తాజా సవాల్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.అసలు రేవంత్ రెడ్డి కేసీఆర్‌ను కాదని, కిషన్ రెడ్డిని ఎందుకు టార్గెట్ చేసుకుంటున్నారనేదానిపై ఆరా తీస్తే.. దీని వెనుక అనేక వ్యూహాలు దాగి ఉన్నట్టు అర్థమవుతోంది. తెలంగాణలో ప్రాంతీయ పార్టీగా ఉన్న బీఆర్ఎస్‌ను పూర్తిగా నిస్తేజం చేసి మూడో స్థానానికి పరిమితం చేయడమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం. రాష్ట్రంలో ప్రధాన పోటీ కేవలం జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీల మధ్యే ఉందనే వాతావరణాన్ని కల్పించడం ద్వారా, రాబోయే ఎన్నికల నాటికి ద్విముఖ పోరు జరిగేలా రేవంత్ రెడ్డి పావులు కదుపుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడం, ఆ తర్వాత పార్లమెంట్ ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోవడంతో బీఆర్ఎస్ క్యాడర్, ఓటు బ్యాంక్ బలహీనపడింది. ఈ తరుణంలో బీఆర్ఎస్‌ను ఇంకా టార్గెట్ చేయడం వల్ల ఆ పార్టీకి అనవసర మైలేజ్ ఇచ్చినట్లవుతుందని రేవంత్ భావిస్తున్నారు. అందుకే బీజేపీని ప్రధాన ప్రత్యర్థిగా నిలబెడుతున్నారు.క్షేత్రస్థాయిలో బలపడుతున్నట్లు కనిపిస్తున్న బీజేపీని ప్రధాన శత్రువుగా చూపించడం వెనుక పెద్ద ఓటు బ్యాంక్ వ్యూహం ఉంది. రాష్ట్రంలో బీజేపీని వీలైనంతగా టార్గెట్ చేయడం ద్వారా యాంటీ బీజేపీ ఓట్లన్నీ ముఖ్యంగా మైనారిటీలు, దళితులు, వెనుకబడిన వర్గాల ఓట్లు చీలిపోకుండా ఏకపక్షంగా కాంగ్రెస్ వైపు ఏకీకృతం అవుతాయని రేవంత్ రెడ్డి అంచనా వేస్తున్నారు. మైనారిటీ ఓటర్లలో బీఆర్ఎస్‌పై నమ్మకం తగ్గితే, ఆ ఓట్లు కాంగ్రెస్‌కే పడాలంటే బీజేపీని పెద్ద శత్రువుగా చూపించడం రేవంత్‌కు అత్యంత అవసరం.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని టార్గెట్ చేయడం ద్వారా రేవంత్ రెడ్డి తెలంగాణ సెంటిమెంట్‌ను మళ్లీ తెరపైకి తెస్తున్నారు. మోదీ గుజరాత్‌లో సబర్మతి నదిని అభివృద్ధి చేసుకుంటే ఆహా ఓహో అనే కిషన్ రెడ్డి, తాము మూసీ నదిని ప్రక్షాళన చేస్తామంటే ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించడం వెనుక ప్రాంతీయ సెంటిమెంట్‌ను రచ్చకెక్కించే వ్యూహం ఉంది. చేవెళ్ల, మెదక్, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్ ఎంపీలుగా బీజేపీ నేతలే ఉన్నా.. కేంద్రం నుండి రాష్ట్రానికి నిధులు తేవడంలో వారు విఫలమయ్యారని ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా, బీజేపీని బలహీనపరచాలని రేవంత్ చూస్తున్నారు.దీనికి కౌంటర్‌గా బీజేపీ సైతం రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నేరుగా ఢీకొట్టడానికే మొగ్గు చూపుతోంది. రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలను, కేంద్ర పెద్దలతో ఆయన జరిపే భేటీలను కిషన్ రెడ్డి క్షుణ్ణంగా గమనిస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. తాము కూడా బీఆర్ఎస్‌ను పక్కన పెట్టి, కేవలం కాంగ్రెస్ వైఫల్యాలనే ఎండగట్టడం ద్వారా తెలంగాణలో తామే ప్రత్యామ్నాయ శక్తి అని నిరూపించుకోవాలని బీజేపీ భావిస్తోంది. అంటే, ఉభయ పక్షాలు పరస్పరం లబ్ధి పొందేలా, బీఆర్ఎస్ ఉనికిని క్రమంగా తుడిచిపెట్టేలా ఈ ద్విముఖ పోరు వ్యూహానికి ఇరు పార్టీలూ సహకరించుకుంటున్నాయనే భావన వ్యక్తమవుతోంది.సీఎం రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న ఈ సరికొత్త రాజకీయ వ్యూహం తెలంగాణను భవిష్యత్తులో కేవలం రెండు జాతీయ పార్టీల రణరంగంగా మార్చబోతోంది. రాబోయే 24 నెలల కాలం అభివృద్ధిపైనే దృష్టి పెడతామని చెబుతూనే, రాజకీయంగా ప్రత్యర్థులను కోలుకోకుండా చేయడం రేవంత్ మార్క్ పాలిటిక్స్ కు నిదర్శనం

# అమ్మకాలలో విస్కీదే టాప్...



**హైదరాబాద్, జూన్ 10:**తెలంగాణ మద్యం విక్రయాల్లో అత్యధిక వాటా విస్కీదేనని గణాంకాలు చెబుతున్నాయి. దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే.. తెలంగాణలో మద్యం ప్రియులు.. విస్కీకే ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నారు. ఇక త్వరలోనే తెలంగాణలో మద్యం ధరలు పెంచేందుకు సర్కార్ ప్రయత్నాలు చేస్తుండటంతో.. విస్కీ లవర్స్‌కు షాక్ తప్పదనే వాదనలు వినిపిస్తున్నాయి. మద్యం ధరల పెంపు ప్రతిపాదనలతో మందుబాబుల్లో తెలియని ఆందోళన నెలకొంది.తెలంగాణలోని ఏ వైన్స్, ఏ బార్‌లోకి వెళ్లినా విస్కీ అమ్మకాలే ఎక్కువగా ఉంటాయి. ప్రస్తుతం వేసవి కాలం సందర్భంగా ఎండవేడిమిని తట్టుకునేందుకు మద్యం ప్రియులు.. చల్లని బీర్లు తాగుతున్నా.. విస్కీ అమ్మకాలే అత్యధికంగా ఉంటాయని లెక్కలు చెబుతున్నాయి. తెలంగాణ మద్యం మార్కెట్‌లో విస్కీదే సింహభాగం ఉంటుంది. తక్కువ ధర బ్రాండ్ల మద్యం దగ్గరి నుంచి ఖరీదైన బ్రాండ్ల వరకు మందుబాబులు విస్కీకే ఓటేస్తున్నారు. మరీ ముఖ్యంగా దక్షిణ భారతదేశ రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో విస్కీ వినియోగం అత్యధికంగా ఉంది. ఇదే సమయంలో.. తొందర్లోనే రాష్ట్రంలో మద్యం ధరలు పెంచేందుకు అధికారులు కసరత్తులు చేస్తున్న నేపథ్యంలో విస్కీ ప్రియుల జేబుకు చిల్లు తప్పదనే ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి.2026లో మద్యం మార్కెట్ గణాంకాల ప్రకారం.. తెలంగాణలో అమ్ముడు అవుతున్న ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్‌లో విస్కీ వాటా ఏకంగా 84.89 శాతం ఉన్నట్లు వెల్లడైంది. దీంతో దేశంలోనే అత్యంత ఎక్కువ విస్కీ విక్రయించే రాష్ట్రాల్లో తెలంగాణ కూడా ఒకటిగా నిలిచింది. ఇది కర్ణాటకలో 76.50 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 55 శాతం మాత్రమే ఉంది. మరోవైపు.. తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాల్లో ఇప్పటికీ బ్రాండీ వినియోగమే ఎక్కువగా ఉండటం గమనార్హం. హైదరాబాద్‌లోని ఐటీ, సర్వీస్ సెక్టార్ ఉద్యోగుల్లో పెరుగుతున్న డిమాండ్ కారణంగా బ్రీజర్ల వాటా 3.32 శాతంగా నమోదైనట్లు గణాంకాలు పేర్కొంటున్నాయి.తెలంగాణలో విస్కీ అంటే కేవలం మద్యం మాత్రమే కాదని.. సామాజిక జీవనంలో ఒక భాగమైపోయిన అలవాటు అని హైదరాబాద్‌కు చెందిన లిక్కర్ మార్కెట్ విశ్లేషకుడు ఒకరు చెప్పారు. అందుకే మద్యం ధరలు పెరిగితే.. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలోని కుటుంబాలు, రిటైల్ వ్యాపారులు, హాస్పిటాలిటీ రంగంపై ప్రభావం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు.తెలంగాణలో మీడియం, ప్రీమియం విస్కీ బ్రాండ్లకు క్రమంగా డిమాండ్ పెరుగుతోంది. మొత్తం విస్కీ అమ్మకాల్లో 45.9 శాతం క్వార్టర్ రూ.170 నుంచి రూ.260 మధ్య ధర కలిగిన బాటిళ్లే ఉండటం గమనార్హం. ఇక రూ.110 ధర కలిగిన క్వార్టర్ల వాటా 22.69 శాతం ఉండగా.. రూ.140-160 ధరల విస్కీలు 21.07 శాతం అమ్మకాలు అయినట్లు లెక్కలు చెబుతున్నాయి. అదే సమయంలో రూ.270-రూ.350 ధరల ప్రీమియం విస్కీల వాటా 6.54 శాతం కాగా.. రూ.350 కంటే ఎక్కువ ధర కలిగిన ప్రీమియం బ్రాండ్ల వాటా 3.8 శాతంగా ఉంది. తెలంగాణలో అమ్ముడయ్యే ప్రతీ 10 ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్ బాటిళ్లలో దాదాపు 9 బాటిళు విస్కీయే కావడం విశేషం.ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్‌లో విస్కీ తర్వాత బ్రాండీ నిలిచింది. బ్రాండీ వాటా కేవలం 9.21 శాతం మాత్రమే ఉంది. ఆ తర్వాత వోడ్కా 1.24 శాతం, వైన్ 0.88 శాతం, రమ్ 0.32 శాతం, జిన్ 0.09 శాతం, లిక్యూర్ 0.04 శాతం, టెకిలా కేవలం 0.01 శాతం మాత్రమే వాటాను కలిగి ఉన్నాయి. ఒకప్పుడు దక్షిణ భారత రాష్ట్రాల్లో బ్రాండీకి భారీగా డిమాండ్ ఉండేది. అయితే తెలంగాణలో ప్రస్తుతం అది భారీగా తగ్గిపోయింది. బ్రాండీ విభాగంలో కూడా రూ.150 నుంచి రూ.200 మధ్య ధరల ఉత్పత్తులే 63.99 శాతం అమ్మకాలను సాధిస్తున్నాయి.మరోవైపు.. తెలంగాణలో బీర్ అమ్మకాల్లో కూడా కీలక మార్పులు కనిపిస్తున్నాయి. ఇప్పటివరకు స్ట్రాంగ్ బీర్‌కు ఎక్కువ ఆదరణ ఉండగా.. ప్రస్తుతం లైట్ బీర్ వైపు మందుబాబులు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. మొత్తం బీర్ అమ్మకాలలో లైట్ బీర్లు 55.97 శాతం ఉండగా.. 44.03 శాతం స్ట్రాంగ్ బీర్ల వాటా నమోదైంది. మార్కెట్ వర్గాల ప్రకారం.. తక్కువ ఆల్కహాల్ ఉన్న పానీయాల వైపు యువత మొగ్గు చూపుతున్నారని తెలుస్తోంది.

# కిషన్ వర్సెస్ రేవంత్





**హైదరాబాద్, జూన్ 10:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల కాలంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని టార్గెట్ చేశారు. బీజేపీపై పదే పదే విమర్శలు చేస్తున్నారు. గత రెండేళ్లలో బీజేపీపై ఇలాంటి, ఈ స్థాయిలో రేవంత్ రెడ్డి విమర్శలు చేయలేదు. కానీ గత కొన్ని రోజుల నుంచి బీజేపీ కేంద్ర నాయకత్వం, మోదీ, కిషన్ రెడ్డిలతో సహా అందరిపైనా విమర్శలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సహాయ నిరాకరణ చేస్తుందన్నది రేవంత్ రెడ్డి ఆరోపణ. అయితే బీజేపీ నేతలు మాత్రం పాలన చేతకాక కేంద్ర ప్రభుత్వం పై రేవంత్ రెడ్డి విమర్శలు చేస్తున్నారంటున్నారు. గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే రేవంత్ రెడ్డి తనకు ప్రధాన ప్రత్యర్థి బీఆర్ఎస్ కాదని, బీజేపీ మాత్రమేనని ఫిక్సయినట్లు తెలిసింది.తెలంగాణలో ధాన్యం కొనుగోలు చేయడం లేదని అన్నదాతలు ఆందోళనకు దిగుతున్నారు. అయితే ఇందుకు కేంద్ర ప్రభుత్వం సహకరించడం లేదని రేవంత్ రెడ్డి చెబుతున్నారు. మరో వారం రోజుల్లో 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తమ ప్రభుత్వం సేకరిస్తుందని, దానిని కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. అందుకు కిషన్ రెడ్డి కూడా కేంద్రంతో సహకరించాలని కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వంలో రాష్ట్రానికి రావాల్సిన అనుమతులను కిషన్ రెడ్డి కావాలని అడ్డుకుంటున్నారంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. మెట్రో రైలు విస్తరణ, మూసీ సుందరీకరణ పనులకు కేంద్రం సహకరించకపోవడానికి కిషన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం పెద్దలతో మాట్లాడినందునేనని రేవంత్ ఆరోపిస్తున్నారు.అలాగే తుమ్మిడి హట్టి ప్రాజెక్టుకు సంబంధించి అవసరమైన స్థలం కోసం మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తో చర్చించాలనుకున్నప్పటికీ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాత్రం అందుకు సహకరించడం లేదని చెబుతున్నారు. ఇలా దాదాపు అన్ని అంశాల్లోనూ కేంద్ర ప్రభుత్వంతో పాటు కిషన్ రెడ్డిని కూడా రేవంత్ రెడ్డి టార్గెట్ చేయడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల కోసమే ఈ విమర్శలు చేస్తున్నారని బీజేపీ ఆరోపిస్తుంది. బీజేపీ తెలంగాణలో పుంజుకుంటుందని భావించి రేవంత్ రెడ్డి డైవర్షన్ డ్రామాలకు తెరలేపుతున్నారంటూ బీజేపీ చీఫ్ రామచంద్రరావు లాంటి నేతలు ఆరోపిస్తున్నారు. మొత్తం మీద తెలంగాణ రాజకీయాల్లో రేవంత్ వర్సెస్ కిషన్ రెడ్డి మధ్య మాటల యుద్ధం వాడి వేడిగా జరుగుతుంది.

## మెట్రో ప్రాజెక్ట్... 820 కోట్ల నష్టపరిహారం...



**హైదరాబాద్, జూన్ 10:**హైదరాబాద్ పాతబస్తీలో మెట్రో రైలు ప్రాజెక్టు పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఈ ప్రాజెక్టు కోసం చేపట్టాల్సిన భూసేకరణ ప్రక్రియ తుది దశకు చేరుకుంది. మొత్తం 888 ఆస్తులకు గాను 825 ఆస్తుల సేకరణ పూర్తయిందని, ఇది దాదాపు 93 శాతానికి సమానమని మెట్రో రైలు అధికారులు వెల్లడించారు.మిగిలిన ఆస్తులలో మూడు పురాతన కట్టడాలు వారసత్వ కట్టడాల పరిరక్షణ కమిటీ పరిశీలనలో ఉన్నాయి. 10 కోర్టు కేసులతో పాటు, మరికొన్ని ఆస్తుల వివాదాలు భూసేకరణ, పునరావాసం, రీసెటిల్‌మెంట్ అథారిటీ (ఎల్ఏఆర్ఆర్) పరిధిలో ఉన్నాయి. కొన్ని ఆస్తులు వక్ఫ్ బోర్డుకు చెందినవని తెలియక గతంలోనే కొనుగోలు చేశామని, ఇప్పుడు నోటీసులు ఇవ్వడంతో వివాదాలు మొదలయ్యాయని కొందరు పేర్కొంటున్నారు.బాధితులకు ఇప్పటికే సుమారు రూ. 820 కోట్ల పరిహారం చెల్లించినట్లు అధికారులు తెలిపారు. ఎంజీబీఎస్ నుంచి చంద్రాయణగుట్ట వరకు 7.5 కి.మీ. మార్గంలో దారుల్‌షిఫా, పాత హవేలీ, హరిబౌలి, అలీజా కోట, శాలిబండ, పంషీర్‌గంజ్, ఫలక్‌నుమా మీదుగా ఈ ప్రాజెక్టు వెళు ంది. చారిత్రక కట్టడాలకు హాని కలగకుండా పనులు చేపడుతున్నామని, అలీయాబాద్ వంటి ప్రాంతాల్లో త్వరలో కూల్చివేతలు జరిపి రోడ్డు విస్తరణ చేస్తామని అధికారులు వివరించారు. దీని పర్యవేక్షణ కోసం జనరల్ కన్సల్టెన్సీకి టెండర్లు పిలిచారు.

# ప్రతి ప్రభుత్వ పథకంపై చైతన్యం తీసుకురావాలి...

## ప్రతి కార్యకర్త బాధ్యతతో పని చేయాలి...





**తెలకపల్లి జూన్ 10 (స్కైన్యూస్)** రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ పథకం పై కార్యకర్తలు ప్రజలలో చైతన్యవంతం చేసి పార్టీ అభివృద్ధికి నిరంతరం సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి కోరారు బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన బస్సు యాత్రను ఆయన ప్రారంభించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించేందుకు ప్రజా పాలన ప్రగతి నివేదిక బస్సుయాత్రను చేపట్టినట్లు ఆయన వివరించారు. ఎంపీ డాక్టర్ మల్లురవి నేతృత్వంలో నియోజకవర్గంలో కొనసాగుతున్న బస్సు యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తూ అనేక పథకాలను అణగారిన వర్గాలకు అందించేందుకు ముందుకు రావడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ ప్రచార ఆర్భాటాలు చేసుకున్నారని తమ ప్రభుత్వం అలాకాకుండా ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. రెండున్నర సంవత్సరాలలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా పేదలకు సన్న బియ్యం పంపిణీ ఉచిత కరెంటు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతోపాటు పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను రూపొందించడం జరిగిందని అన్ని నియోజకవర్గాలలో పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో ఐదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు 200 కోట్ల నిధులతో పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. గత ప్రభుత్వం రెండు పడక గదిలో నిర్మాణం పేరుతో ఎక్కడ పనులు ప్రారంభించలేదని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నియోజకవర్గంలో 2500 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని వివరించారు. పాఠశాలలతో పాటు కళాశాలలో కూడా రాబోయే విద్యా సంవత్సరం నుండి మధ్యాహ్నం భోజన పథకం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళా సాధికారత తో పాటు కులవృత్తులను ఆదుకోవడం జరిగిందని దివ్యాంగులకు ట్రై సైకిళ్ళను మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు కార్పొరేషన్ రుణాలను మంజూరు చేయడం జరిగిందని వివరించారు. మహిళలకు వడ్డీ లేని రుణాలను పని చేయడంతో పాటు మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా అమలు చేసి రైతులను ఆదుకోవడంతోపాటు మహిళలకు 500 కే గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని అలాగే నిరుద్యోగ యువతను ఆదుకునేందుకు 75 వేల ఉద్యోగాలను భర్తీ చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామాలలో పథకాలను విస్తృతంగా ప్రచారం చేయవలసిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు సర్పంచ్ చంద్రశేఖర్ ఉపసర్పంచ్ శ్రీనివాసులు మండల పార్టీ అధ్యక్షుడు బండ పర్వతాలు తోపాటు వివిధ గ్రామాల అధ్యక్షులు యువజన కార్యకర్తలు రైతులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వర్షాకాలంలో సీజన్ వ్యాధుల పై ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలి

**దేవరకద్ర జూన్ 10 (స్కై న్యూస్);** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా దేవరకద్ర మండలం బస్వాయిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు బుధవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే



అవకాశం ఉంది. కావున గ్రామ ప్రజలందరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ గ్రామ సభలో గ్రామానికి సంబందించిన సమస్యలు, అభివృద్ధి పనుల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మహబూబ్ నగర్ జిల్లా జడ్పీ సీఈఓ వెంకట్ రెడ్డి, దేవరకద్ర ఎంపీడీఓ శ్రీనివాస్ రావు, దేవరకద్ర మండల వివిధ శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ సెక్రటరీ జయసుధ,గ్రామ సర్పంచ్ శివకుమార్, ఉప సర్పంచ్ గోవర్ధన్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విక్రవర్ధన్ రెడ్డి,వార్డు సభ్యులు ఫకృద్దీన్, సురేష్, రాధ, పద్మమ్మ, రాజు, రవి, పాఠశాల ఉపాధ్యాయులు, ఫీల్డ్ అసిస్టెంట్,అంగన్వాడీ టీచర్స్, ఆశకార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు లక్ష్మి నారాయణ గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొనడం జరిగింది.

# 100 మంది వాహనదారులకు ఉచిత హెల్మెట్ల పంపిణీ

**జోగులాంబ గద్వాల, జూన్ 10(స్కై న్యూస్):**వాహనదారులు ప్రయాణ సమయంలో ప్రమాదాల నుంచి బయటపడేందుకు ముందస్తు జాగ్రత్తలు పాటించాల గద్వాల సీఐ "టి.శ్రీను అన్నారు.అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలను



నివారించడానికి బుధవారం గద్వాల మండలం పూడూరు గ్రామంలో గద్వాల సీఐ టి.శ్రీను, రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ ఆద్వర్యంలో వాహనదారులకు 100 హెల్మెట్లను పంపిణీ చేశారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రయాణ సమయంలో సెల్ ఫోన్ల కంటే ముందుగా హెల్మెట్ పెట్టుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. కార్లలో ప్రయాణం చేసే సమయంలో విధిగా సీటు బెల్టు ధరించాలని అన్నారు. ప్రమాదాల బారినపడి ప్రాణాలను కోల్పోయి కుటుంబ సభ్యులకు దూరం కావద్దన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి

## ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తుతో బాధితులకు న్యాయం చేయాలి.

## సి.సి.టి.ఎన్.ఎస్. (2.0)లో ప్రతి కేసును సకాలంలో నమోదు చేసి నిరంతరం అప్డేట్ చేయాలి.

## రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, సైబర్ మోసాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి.





**జోగులాంబ గద్వాల, జూన్ 9 (స్కై న్యూస్):**జిల్లాలో నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతూ, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు నిర్వహించి బాధితులకు పూర్తి న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మంత్లీ క్రైమ్ రివ్యూ సమావేశంలో జిల్లా ఎస్పీ గారు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పనితీరు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, నేరాల నియంత్రణ చర్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, నేరస్తులకు చట్టప్రకారం శిక్ష పడేలా పకడ్బందీగా దర్యాప్తు చేయాలని సూచించారు. బాధితులకు న్యాయం చేయడం పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.అదేవిధంగా సి.సి.టి.ఎన్.ఎస్. (2.0) వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ప్రతి కేసును సకాలంలో నమోదు చేసి, సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయడం ద్వారా దర్యాప్తు మరింత వేగవంతం అవుతుందని తెలిపారు.సి.సి.టి.ఎన్.ఎస్.లో అందుబాటులో ఉన్న అన్ని టూల్స్, ఫీచర్లను పూర్తిస్థాయిలో వినియోగించడం ద్వారా పారదర్శకత, సమాచార సమన్వయం, సేవల నాణ్యత మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్లైన్ మోసాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, ముఖ్యంగా సైబర్ నేరాల నివారణ కోసం గ్రామ స్థాయి వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అక్రమ గంజాయి రవాణా, మట్కా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల వ్యవస్థను విస్తరించి, అవి నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ తగిన నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరుస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ స్థాయి పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని, విలేజ్ పోలీస్ అధికారులు గ్రామాల్లో తరచూ పర్యటిస్తూ ప్రజలతో మమేకమై సామాజిక సమస్యలను తెలుసుకుని ముందస్తు సమాచార సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ శ్రీ కె. శంకర్ గారు, గద్వాల డీఎస్పీ శ్రీ వై. మొగిలయ్య గారు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు మరియు ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# సేవలు అందించేందుకే రాజకీయాలలోకి ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి






**నాగర్ కర్నూల్ బిజినేపల్లి జూన్10 (స్కైన్యూస్)** తమ స్వార్థం లేకుండా ప్రజలకు సేవ చేసేందుకు తాను రాజకీయాలలోకి రావడం జరిగిందని ప్రజా ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిపించడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు బుధవారం నియోజకవర్గంలోని బిజినపల్లి మండల కేంద్రంలో ప్రగతి నివేదిక బస్సు యాత్రను ప్రారంభించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజల గుండెల్లో నిలిచిన కాంగ్రెస్ పార్టీ మళ్లీ ఎన్నికలలో విజయం సాధిస్తుందని భీమా వ్యక్తం చేశారు. విద్యా వైద్య రంగాల సమస్యలు పరిష్కరించడంతోపాటు రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలను రూపొందించి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ నాయకులు కార్యకర్తలు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. గత రెండున్నర సంవత్సరాలుగా రాజకీయాలకు అతీతంగా తాను ప్రజలకు సేవలు అందిస్తున్నానని కార్యకర్తలు కూడా గ్రామాలలో ఎలాంటి వివక్ష చూపకుండా పథకాలన్నీ అర్హులైన లబ్ధిదారులకు అందేలా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు మండల పార్టీ అధ్యక్షుడు మిద్దె రాములు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి వినోద్ తో పాటు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మహనీయుడి ఆశయా సాధనకు కృషి చేయాలి

## ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ...



**అచ్చంపేట జూన్ 10 (స్కై న్యూస్)** సామాజిక న్యాయం ప్రజాసేవ కోసం వెనకబడిన తరగతుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన మహనీయుడు పుట్టపాక మహేందర్ నాథ్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు బుధవారం మాజీ మంత్రి శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నిరంతరం వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి కృషిచేసి దళితుల విద్యాభివృద్ధికి జాతీయోన్నత పాఠశాలలను ప్రారంభించిన మహా నేత అని కొనియాడారు. ఆయన ఆశయాలు సమాజాభివృద్ధికి ఎంతో దోహదం చేశాయని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు మాజీ మంత్రి పుట్టపాగ మహేంద్ర నాథ్ అభిమానులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ప్రభుత్వ సహకారంతో మహిళలకు ఉపాధి అవకాశాల కల్పన

## షాద్ నగర్ ఆర్డీఓ ఎన్.ఆర్. సరిత

## ఫరూఖ్‌నగర్‌లో 30 మంది మహిళలకు బ్యూటిషన్ కోర్సులో శిక్షణ పూర్తి






**రంగారెడ్డి జిల్లా జూన్ 10 : ( స్కై న్యూస్ )** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ – ఫరూఖ్ నగర్ లో తెలంగాణ స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఫెమినా మహిళా సేవ మండలి నిర్వహణలో ఫరూఖ్ నగర్‌లో 30 మంది మహిళలు, యువతులకు 30 రోజులపాటు అడ్వాన్స్ బ్యూటీషియన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ శిక్షణను ఫెమినా బ్యూటీ పార్లర్ నిర్వాహకురాలు ఆలియా సుల్తానా బేగం అందించారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీఓ) ఎన్.ఆర్. సరిత హాజరై శిక్షణ పొందిన మహిళలను అభినందించారు మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు స్వయం ఉపాధి రంగాల్లో ముందుకు రావాలని సూచించారు 30 రోజులపాటు శిక్షణ పొందిన మహిళలు ఎంతో సృజనాత్మకత, కళాత్మక నైపుణ్యాలతో బ్యూటీషియన్ కోర్సును నేర్చుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు శిక్షణను సమర్థవంతంగా అందించి మహిళలను నిపుణులుగా తీర్చిదిద్దిన ఆలియా సుల్తానా బేగంను ప్రత్యేకంగా అభినందించారు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే కుటుంబంతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు ప్రభుత్వ సహకారంతో నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాలు మరింత మందికి ఉపయోగపడాలని ఆకాంక్షించారు ఫెమినా బ్యూటీ పార్లర్ నిర్వాహకురాలు ఆలియా సుల్తానా బేగం మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ సహకారంతో మహిళలకు పెద్ద ఎత్తున బ్యూటీషియన్ కోర్సుల్లో శిక్షణ అందిస్తున్నామని తెలిపారు కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకానికి సహకరించాలి

**జోగులాంబ గద్వాల, జూన్ 10 (స్కై న్యూస్):**ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్ అన్నారు. బుధవారం ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై కలెక్టరేట్లోని తన



ఛాంబర్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించినందున రాజకీయ పార్టీల నేతలు తమ వంతుగా సహాయ, సహకారాలు అందించాలని కోరారు. మృతి చెందిన ఓటర్లను, బోగస్ ఓటర్లను జాబితా నుంచి తొలగించడమే కాక అర్హులైన ఓటర్లందరూ ఎలక్ట్రోరోల్ ఓటరు జాబితాలో ఉండేలా ఎస్ఐఆర్ ప్రక్రియను చేపట్టడం జరుగుతోందన్నారు. ఎస్ఐఆర్ పై ఓటర్లకు అవగాహన కల్పిస్తూ, ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించేందుకు తమ వంతుగా సహకారం అందించాలన్నారు. ఈనెల 25వ తేదీ నుంచి జూలై 24 వరకు బూత్ లెవెల్ అధికారులు తమ పరిధిలోని ఇంటింటికి తిరిగి ఓటర్ల వివరాలను సేకరించడం జరుగుతుందన్నారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసి, సెప్టెంబర్ 28 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామన్నారు. అక్టోబర్ 1న తుది ఓటరు జాబితాను విడుదల చేయనున్నట్లు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం అధికారి మంజుల, గద్వాల తహసిల్దార్ హరికృష్ణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

వార్తాతరంగాలు

గురువారం 11 జూన్ 2026

## మహేందర్ నాథ్ సేవలు చిరస్మరణీయం

**వ్యవస్థ వికాసం తోనే అభివృద్ధి సాధ్యం**

**జిల్లాకు పుట్టపాగ మహేందర్ నాథ్ పేరు పెట్టాలి**



**నాగర్ కర్నూల్ జూన్ 10 (స్కై న్యూస్):** దళితుల అభ్యున్నతికి బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి జీవితాంతం నిరంతరంగా కృషిచేసిన దివంగత మంత్రి అభ్యుదయ వాది పుట్టపాగ మహేందర్ నాథ్ అందరి గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచారని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు బుధవారం పుట్టపాగ మహేందర్ నాథ్ శతజయంతి నీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు సందర్భంగా జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రావు నిలయంలో కమిటీ కన్వీనర్ పుట్టపాగ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి గుడిపల్లి నిరంజన్ అధ్యక్షత వహించారు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు వంకేశ్వరం నిరంజన్ లతోపాటు పలువురు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు సందర్భంగా మహేందర్ నాథ్ సమాజానికి అందించిన సేవలను కొనియాడారు. విశిష్ట అతిథులుగా హాజరైన ఎమ్మెల్యేలు వంశీకృష్ణ రాజేష్ రెడ్డి లు మాట్లాడుతూ దివంగత నేత మహేందర్ నాథ్ వ్యక్తి వికాసం కోసం కాకుండా వ్యవస్థ వికాసం కోసం పోరాడి విద్య ద్వారానే సమాజంలో అట్టడుగు వర్గాలు అభివృద్ధి చెందుతాయని భావించి జాతియోన్నత విద్యావ్యవస్థను ప్రారంభించి వేలాది మంది పేదలను విద్యావంతులుగా తీర్చిదిద్దారని కొనియాడారు. వ్యవస్థ బాగుపడితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని సిద్ధాంతంతో వందలాది ఎకరాల భూములను పేదలకు పంచారని వివరించారు. ఆయన ఆశయాలను అమలు చేసినప్పుడే ఘనమైన నివాళి అర్పించిన వారమవుతారని అన్నారు జిల్లాకు ఆయన పేరు పెట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి మురళీధర్ రావు జాతీయోన్నత విద్యాసంస్థల నిర్వాహకులు అబ్దుల్లా ఖాన్ వంకేశ్వరం లక్ష్మయ్య మణెమ్మ డాక్టర్ రమేష్ చంద్ర యోజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి వినోద్ కౌన్సిలర్లు నిజాముద్దీన్ పెయింటర్ శ్రీను వాసులు నాయకులు బాలరాజు చెన్నయ్య జెట్టి ధర్మరాజు కొత్త శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ వైద్యులు నిబంధనలకు అనుగుణంగా సేవలు అందించాలి

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**ధన్వంతరి గ్రామీణ వైద్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ**





**రంగారెడ్డి జిల్లా జూన్ 10: ( స్కై న్యూస్ )** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని సీఎస్‌కే వెంచర్‌లో గల ధన్వంతరి గ్రామీణ వైద్యుల భవనంలో ధన్వంతరి గ్రామీణ వైద్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ హాజరై గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రజలకు సేవలు అందించాలని సూచించారు గ్రామాల్లో అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను వెంటనే ఆదుకునే బాధ్యత గ్రామీణ వైద్యులపై ఉంటుందని, ప్రాథమిక వైద్య సేవలను నాణ్యంగా అందించాలని కోరారు ధన్వంతరి గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, 10వ వార్డు కౌన్సిలర్ నడికుడ శ్రావణి, బాలరాజు గౌడ్, శ్రీశైలం గౌడ్, శ్రీను నాయక్, కుమారస్వామి గౌడ్, యాదగిరి యాదవ్, మంగ అశోక్, మంగ మధు ముదిరాజ్, ధన్వంతరి గ్రామీణ వైద్యుల అధ్యక్షుడు రాజు, నెహ్రూ నాయక్, బుచ్చిబాబు, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతాయుత పనితీరుతోనే మెరుగైన సేవలు...

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ**



**నాగర్ కర్నూల్ జూన్ 10 (స్కై న్యూస్)** వైద్య సిబ్బంది బాధ్యతయుతంగా విధులు నిర్వహిస్తేనే మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందుతాయని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కృష్ణ అన్నారు బుధవారం తెలంగాణ ప్రభుత్వ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రజారోగ్య సేవలను మరింత విస్తృతం చేయాలని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. వ్యాక్సి నిలువలు అత్యవసర ఔషధాల లభ్యత మరియు పంపిణీ వ్యవస్థ పై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశా. అన్ని ఆరోగ్య కేంద్రాలలో మందుల కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు ఈ ఔషధీ పోర్టర్లో మందుల అవసరాలను రూపొందించి రోగుల వివరాలు మందుల వినియోగ వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవికుమార్ నాయక్ డాక్టర్ తారా సింగ్ డాక్టర్ సురేష్ బాబు డాక్టర్ ప్రదీప్ తో పాటు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మలిపెద్ది సురేష్ కార్యదర్శి శ్రీనివాసులు కోశాధికారి దామగట్ల కుమార్ కార్యనిర్వాహక అధ్యక్షుడు జీకే వెంకటేష్ తోపాటు బాలరాజు భగత్ తదితరులు పాల్గొన్నారు

## నరేందర్ ను పరామర్శించిన ఎమ్మెల్యే




**జోగులాంబ గద్వాల, జూన్ 10(స్కై న్యూస్):** కర్నూలు జిల్లా కేంద్రంలో కామినేని ఆసుపత్రిలో నందు మల్దకల్ మండలం కేంద్రానికి చెందిన నాయకులు నరేందర్ గుండె ఆపరేషన్ చూసుకొని చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆయనను పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకుని జరిగినది అదేవిధంగా వైద్యులకు మెరుగైన వైద్య చికిత్సను అందించాలని సూచించారు. అదేవిధంగా గద్వాల మండలం రేకులపల్లి గ్రామానికి చెందిన నాయకులు హనుమంత్ రెడ్డి భార్య మాజీ సర్పంచ్ కూడా కామినేని హాస్పిటల్ లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న సందర్భంగా వారిని ఆయెను కూడా ఎమ్మెల్యే పరామర్శించడం జరిగినది. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల అభివృద్ధే లక్ష్యం

**షాద్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ అందేమోహన్**

**షాద్‌నగర్ 13, 14 వార్డు సభలలో భారీగా పాల్గొన్న మహిళలు, స్థానికులు**

**షాద్‌నగర్‌లో వార్డు సభలో.. సమస్యలు విన్న అధికారులు, ప్రజాప్రతినిధులు**

**వీధి దీపాలు, డ్రైనేజీ, మంచినీటి సమస్యల పరిష్కారానికి చర్యలు - రిజ్వాన ముబారక్ అలీ ఖాన్**





**రంగారెడ్డి జిల్లా జూన్ 10: ( స్కై న్యూస్ )** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ముదిరాజ్ సంఘం భవనం వద్ద నిర్వహించిన వార్డు సభ కార్యక్రమం ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా నిలిచింది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, 13వ వార్డు కౌన్సిలర్ రిజ్వానా ముబారక్ అలీ ఖాన్, 14వ వార్డు కౌన్సిలర్ మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్ ఆధ్వర్యంలో వార్డు సభ నిర్వహించారు ఈ కార్యక్రమంలో కొండ యాదయ్య, మున్సిపల్ వార్డు ఆఫీసర్ రమేష్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. పెద్ద ఎత్తున మహిళలు, స్థానిక ప్రజలు హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్ మాట్లాడుతూ, వార్డులో వీధి దీపాలు, డ్రైనేజీ సమస్యలు, చెత్త బండ్ల నిర్వహణ, మంచినీటి సరఫరా, రోడ్ల మరమ్మతులు, పెన్షన్ల మంజూరు వంటి ప్రజా సమస్యలపై చర్చించినట్లు తెలిపారు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు మున్సిపాలిటీకి సంబంధించిన ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించేందుకు సిబ్బంది సిద్ధంగా ఉన్నారని తెలిపారు పారిశుధ్యం, పరిశుభ్రత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలయ్యాయని, భవిష్యత్తులో కూడా ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అందె మోహన్ వెల్లడించారు వీధి దీపాలు, డ్రైనేజీ, మంచినీటి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని 13వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ రిజ్వాన ముబారక్ అలీ ఖాన్ స్పష్టం చేశారు వార్డులో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మౌలిక సదుపాయాలను కల్పిస్తామని ఆమె పేర్కొన్నారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి అటు ప్రజాప్రతినిధులతో పాటు మున్సిపల్ సిబ్బంది ఎల్లవేళలా సిద్ధంగా ఉంటారని 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం చేసినందుకు ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కొండే యాదయ్య వార్డ్ ఆఫీసర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచుతాం...







**నాగర్ కర్నూల్ జూన్ 10 (స్కైన్యూస్)** ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు ఉంచేందుకు సిపిఐ ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యం చేయడంతో పాటు ఉద్యమాలు నిర్వహిస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ హెచ్చరించారు బుధవారం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేశారు సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఇష్టాను రాజ్యంగా డీజిల్ పెట్రోల్ వంట గ్యాస్ ధరలను పలు పర్యాయాలు పెంచడం ద్వారా సామాన్యుల నడ్డి విడిచేలా నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య ప్రజల నడ్డి విడిచేలా పేద మధ్యతరగతి ప్రజల జీవితాలపై చెలగాటమాడే విధంగా ధరలను పెంచడం వల్ల సామాన్యుల స్థితి ప్రమాదంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు వాస్తవాలను ప్రజలకు వివరించకుండా చమరు ధరలు పెరిగాయని అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని రాష్ట్రంలో రైతులకు ఎరువులను సరఫరా చేసి రైతాంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని విక్రయించేందుకు మార్కెట్ యార్డులకు తరలించిన కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు ప్రతి ధాన్యం గింజలు వెంటనే కొనుగోలు చేసి వారి ఖాతాలో ప్రభుత్వం డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదారుల ఎంపికలో పక్షపాతం కనబడుతుందని నిష్పక్షపాతంగా అర్హులను ఎంపిక చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు మహిళలకు ప్రకటించిన 2500 రూపాయలను మంజూరు చేయాలని కొత్త పెన్షన్లు అందించాలని నిరుద్యోగులకు భద్రత కల్పించాలని నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పరిపాలన అధికారికి వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు హెచ్ ఆనంద్ జి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేశవులు గౌడ్ జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహ విజయుడు చంద్రమౌళి ఇందిరా శంకర్ గౌడ్ కృష్ణాజి లక్ష్మీపతి మల్లయ్య రవీందర్ కుమార్ శివుడు ఖాజా మైనుద్దీన్ కిరణ్ కుమార్ కురుమయ్య శ్రీనివాసులు అశోక్ గౌడ్ లక్ష్మీనారాయణ మధు గౌడ్ నరసింహ రామస్వామి శివకృష్ణ రాధాకృష్ణ సాయిలు యూసుఫ్ లక్ష్మణస్వామి హుస్సేన్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు

# బుడగజంగాల అభ్యున్నతికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేయూత

**కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన**

**సొంత ప్లాటును బుడగజంగాలకు ఇటీవల రిజిస్ట్రేషన్ చేసిన ఎమ్మెల్యే శంకర్**







**రంగారెడ్డి జిల్లా జూన్ 10 : ( స్కై న్యూస్ )** బుడగజంగాల సామాజిక, సాంస్కృతిక అభివృద్ధికి తోడ్పాటుగా షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. బుడగజంగాల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని తన సొంత ఇంటి స్థలాన్ని వర్క్ రిజిస్ట్రేషన్ చేసి, సుమారు రూ.20 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు షాద్‌నగర్ పట్టణంలోని ఫరూఖ్‌నగర్--చేగూర్ రోడ్డులో విశ్వసాయి వెంచర్‌లో బుడగజంగాలు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతే తన లక్ష్యమని, బుడగజంగాల సామాజిక కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు ఈ భవనం ఉపయోగపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, కౌన్సిలర్ రాజు నాయక్, మురళీమోహన్ (అప్పి), దిలీప్, కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఖదీర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, శ్రీను నాయక్, శ్రీశైలం గౌడ్, జయప్రకాష్, మంగ అశోక్ ముదిరాజ్, సుదర్శన్, రోమియో రమేష్, అన్వర్‌తో పాటు ఎస్సీ బేడ బుడగజంగం సంఘం అధ్యక్షుడు తూర్పాటి వెంకటేష్, ఉపాధ్యక్షుడు సదుల ముత్యాలు, సంఘ ప్రతినిధులు, నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కమ్యూనిటీ సభ్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా బుడగజంగాల సంఘ నాయకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ తమ సమాజానికి శాశ్వత ఆస్తిగా నిలిచే కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టడం హర్షణీయమని పేర్కొన్నారు నిండు ఆకాశమంత మనసున్న శంకరయ్య అంటూ ఎమ్మెల్యే సేవలను కొనియాడారు.

# నామినేషన్ తిరస్కరణ పై న్యాయస్థానం ను ఆశ్రయిస్తాం

**కేంద్రం కుట్రలను తిప్పి కొడతాం:రాష్ట్ర ఎంపీల ఫోరం కన్వీనర్ ఎంపీ డాక్టర్ మల్లు రవి.**



**నాగర్ కర్నూల్ జూన్ 10 (స్కై న్యూస్)** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ కుమారి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ ఎన్నికల నామినేషన్ పత్రాలను తిరస్కరించడంతో కేంద్ర ప్రభుత్వం కుట్ర చేసిందని తెలంగాణ రాష్ట్ర ఎంపీలపురం రాష్ట్ర కన్వీనర్ నాగర్ కర్నూలు ఎంపీ ప్రదేశ్ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ మల్లురవి మండిపడ్డారు. అభ్యర్థికి మరియు ఇతరులకు ఎవరికీ తెలియని ఒక కేసుకు సంబంధించిన సాధారణ విషయంపై ఆమె నామినేషన్ తిరస్కరించడం దారుణమని మండిపడ్డారు. నామినేషన్ తిరస్కరణ ధర్మరాజును ఓడించిన శకుని చర్యలా ఉందని ఆయన విమర్శించారు. కేంద్రం కుట్రలపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని తమ అభ్యర్థికి న్యాయం జరుగుతుందన్నారు

# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**వెల్‌జర్ల సర్పంచ్ రాత్లవత్ బాబు నాయక్**

**వెల్‌జర్ల గ్రామ సభలో పిలుపు**

**రంగారెడ్డి జిల్లా జోన్ 10 : ( స్కై న్యూస్ )** స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా వెల్‌జర్ల గ్రామంలో వ్యర్థాలను తడి, పొడి చెత్తగా వేరు చేసి నిర్వహించే విధానంపై అవగాహన కార్యక్రమం, గ్రామ సభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాత్లవత్ బాబు నాయక్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు ఇంటి వద్దనే తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామ పరిశుభ్రత మెరుగు పడుతుందని ఆయన తెలిపారు. ప్రతి కుటుంబం తప్పనిసరిగా వ్యర్థాల వేరు చేసే విధానాన్ని పాటించాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉంచేందుకు అందరూ బాధ్యతగా



వ్యవహరించాలని సూచించారు అనంతరం ఇటీవల బదిలీపై వెళ్లిన గ్రామ పంచాయతీ కార్యదర్శి యాదయ్యకు గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామస్థులు ఘనంగా వీడ్కోలు పలికి సన్మానించారు అలాగే నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పంచాయతీ కార్యదర్శి బాల మల్లేష్‌కు స్వాగతం



పలికారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దొడల వెంకటేష్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి బాల మల్లేష్, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థాయి అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాకు మహింద్రనాథ్ జిల్లాగా నామకరణం చేయాలి..

**నాగర్ కర్నూల్ జూన్ 10 (స్కై న్యూస్)** జిల్లాకు స్వర్గీయ మాజీ మంత్రి పుట్టపాక మహేందర్ నాథ్ జిల్లాగా నామకరణం చేయాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు న్యాయవాది బోనాశ్రీ రామచందర్ ఉమ్మడి జిల్లా పార్లమెంటు జోన్ ఇంచార్జ్ బండి పృథ్వీరాజ్ డిమాండ్ చేశారు బుధవారం దివంగత మంత్రి శతజయంతి నీ పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఒక్క రూపాయకే వాదిగా సేవలు అందించారని ఎంతోమంది పేదలకు న్యాయవాదిగా భూములను ఇప్పించారని కొనియాడారు. రాజకీయ జీవితంలో పలు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రిగా బాధ్యతలు చేపట్టిన జిల్లాలోని నల్లమల్ల అడవి ప్రాంత అభివృద్ధికి చెంచుల గిరిజన దళితుల అభ్యున్నతికి నిరంతరం పని చేశారని కొనియాడారు. జిల్లా కేంద్రంలో బడుగుల విద్యాభివృద్ధి కోసం జాతి ఉన్నత పాఠశాలను స్థాపించడంతోపాటు సంక్షేమ వసతి గృహాలు గురుకులాల ఏర్పాటు చేశారని వీటిలో విద్యను అభ్యసించిన అనేకమంది ఎంతో ఉన్నత స్థితులుగా ఉన్నారని అన్నారు. ఈ పాఠశాలలో ఇచ్చిన అభ్యసించిన అనేకమంది డాక్టర్స్ గా ఇంజనీర్స్ లాయర్స్ గా ప్రొఫెసర్ గా జర్నలిస్టులుగా విధులు నిర్వహిస్తూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని వారు కొనియాడారు. అనేక మంది రాజకీయరంగంలో చేరి ఉన్నత స్థానంలో ఉన్నారని గుర్తు చేశారు నేడు అనేకమంది రాజకీయాలలో ప్రముఖంగా ఉన్న వారు మహేందర్ నాథ్ శిష్యులే అని వివరించారు కార్యక్రమంలో పార్లమెంటు ఇంచార్జ్ కళ్యాణ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నగేష్ కొల్లాపూర్ అసెంబ్లీ ఇన్చార్జి మునిస్వామి నాయకులు శ్రీను రాముడు ఆంజనేయులు, శేషు తదితరులు పాల్గొన్నారు






# ముదిరాజ్‌ల అభ్యున్నతికి కృషి చేస్తా..

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**రంగారెడ్డి జిల్లా జోన్ 10 : ( స్కై న్యూస్ )** రంగారెడ్డి జిల్లా కోత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కస్తూర్బా హాస్టల్ సమీపంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో రూ. 35 లక్షలతో ముదిరాజ్ భవనానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,తాజా కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ కలిసి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముదిరాజ్‌ల అభ్యున్నతికి కృషి చేస్తానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు ముదిరాజ్ సోదరుల అభివృద్ధికి నిరంతరం సహకరిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, స్పెషల్ ఆఫీసర్ అనిత, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్, కడెం పల్లి శ్రీనివాస్ గౌడ్, కొత్తూరు, నందిగామ మండల అధ్యక్షులు ఎల్లారం శేఖర్ రెడ్డి, కుమారస్వామి గౌడ్, సర్పంచులు గబ్రు చౌహన్, ఎర్రోళ్ల జగన్, బోకుల శ్రీరాములు, తాజా మాజీ కౌన్సిలర్స్ మాదారం నరసింహ గౌడ్, సోమ్లా నాయక్, కమ్మరి జనార్దన్ చారి, మాజీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్,



మాజీ సర్పంచ్ జగన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందూరి శ్రీనివాస్, యువ నాయకుడు నవీన్ చారి, చింత సాయి తేజశ్వర్, ముదిరాజ్ సంఘం టౌన్ ప్రెసిడెంట్ వీరమోని శివ ముదిరాజ్, మత్స్యకారుల సంఘం కమిటీ అధ్యక్షుడు మాసుల అంజయ్య ముదిరాజ్, మత్స్యకారుల సంఘం కమిటీ గిరి,ముదిరాజ్ సంఘం నాయకులు వీరమోని సత్యనారాయణ, వీరమోని వెంకటయ్య, మాసుల లక్ష్మయ్య,వీరమోని శ్రీనివాస్ ముదిరాజ్, జనార్దన్ ముదిరాజ్,



రమేష్ ముదిరాజ్, ఇప్పల బాలు ముదిరాజ్, మాసుల వెంకటయ్య, ఇప్పల రమేష్ ముదిరాజ్, వీరమోని సిద్దు, మాసుల సురేందర్, ఇప్పల సురేందర్, వీరమోని మల్లేష్, వీరమోని రామకృష్ణ, వీరమోని నరసింహ, వీరమోని కుమార్, మాసుల శంకర్, మాసుల రాజు, ఇప్పల వెంకటేష్, విజయ్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి డ్రగ్స్ కు వ్యతిరేకంగా సందేశం ఇచ్చిన ఈగల్ ఫోర్స్


**నారాయణపేట జూన్ 10: (స్కై న్యూస్):**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈగల్ ఫోర్స్ టీం, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అటవీ శాఖ మరియు వైద్య ఆరోగ్య శాఖల సంయుక్త అధికారు లు, విద్యార్థులు కలిసి నారా యణపేట జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆవర ణలో బుధవారం మొక్కలు నాటే ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.డ్రగ్స్ ,మత్తు పదార్థాల బారిన పడి అనంతరం డి-అడిక్షన్ సెంటర్ ద్వారా చికిత్స పొంది సాధారణ జీవితంలోకి తిరిగి వచ్చిన సుమారు 20 మంది యువ కులతో కలిసి అధికారులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణతో పాటు మత్తు పదార్థాల నివారణపై అవ గాహన కల్పించారు.ఈ సందర్భంగా డీఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తు అని, అలాంటి యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఆరోగ్యక రమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. డ్రగ్స్ నియంత్రణను తెలంగాణ ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా తీసుకొని ఎన్ఫోర్స్మెంట్ అవగాహనతో డ్రగ్స్ ను నియంత్రించడం జరుగు తుందని తెలిపారు. డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత జీవి తానికే కాకుండా కుటుంబం, సమాజం ,దేశ అభివృద్ధికి కూడా తీవ్ర నష్టం కలిగిస్తుంద ని తెలిపారు.డి-అడిక్షన్ సెంటర్ ద్వారా చికిత్స పొంది తిరిగి సాధారణ జీవితంలోకి వచ్చిన యువకులు సమాజా నికి ఆదర్శంగా నిలవాలని, వారి అనుభవాలను ఇతరు లతో పంచుకుని డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహ కరించాలని పిలుపు నిచ్చారు.మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిర క్షణతో పాటు మంచి అలవాట్లను పెంపొందించుకోవాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందించినట్లు తెలిపారు. యువత తమ శక్తి, సామర్థ్యా లను విద్య, ఉపాధి, క్రీడలు, సమాజ సేవ వంటి సానుకూల కార్యక్రమాల వైపు మళ్లిం చాలని సూచించారు.డ్రగ్స్‌కు సంబంధించిన సమా చారం తెలిసినా, ఎవరైనా మత్తు పదార్థాల విక్రయాలు లేదా వినియోగంలో పాల్గొం టున్నట్లు గమనించినా వెంటనే టోల్ ఫ్రీ 1908 లేదా డయల్ 100 కి లేదా లోకల్ పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ లు రామ్ లాల్, భగవంత్ రెడ్డి, సైదులు,ఆర్ ఐ విజయ్ భాస్కర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా. సంపద కుమార్ సింగ్, డాక్టర్ కిరణ్ ప్రకాష్,ఆర్ ఎం ఓ రాఘవేంద ర్, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, నరేష్, ఆంజనేయులు, శివ శంకర్, శిరీష, ఈగల్ ఫోర్స్ టీం, అటవీ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, డి-అడిక్షన్ సెంటర్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మీనాక్షి నటరాజన్ నామినేషన్ ఆమోదించాలి...

**గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి డిమాండ్**

**వరంగల్ జూన్ 10 ;** మీనాక్షి నటరాజన్ నామినేషన్ ఆమోదించాలనిగ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి డిమాండ్ చేశారు. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ తిరస్కరించడం భారత రాజ్యాంగం తిరస్కరించడం ఒక దళిత మహిళ ఏదో ఒక మహిళపై క్రమశిక్షణ చర్య తీసుకోలేదని అది క్రిమినల్ కేసుగా వక్రీకరించి రాజ్యసభ నామినేషన్ తిరస్కరించడం బిజెపి దురదృష్ట చర్య అని రాజీనాల అన్నారు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం రావడానికి సఖ్యతతో నటరాజన్ కీలక పాత్ర పోషించింది తెలంగాణ ఇన్చార్జిగా వ్యవహరిస్తూ అన్ని రంగాలలో తనదైన శైలిలో అందర్నీ ఆకట్టుకుంటూ రేపు 2029లో భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారులకు వస్తుందని భయంతో ఇట్లాంటి చర్యలకు పూనుకున్నారు వెంటనే ఆమె యొక్క రాజ్యసభ నామినేషన్ ఆమోదించాలని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి డిమాండ్.. వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలే పాక ప్రసాద్ పాల్గొన్నారు....




## తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం

# విజయవంతం చేయండి

**తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం కర పత్రాన్ని స్థానిక ఉద్యమకారులతో కలిసి విడుదల చేసిన పి. రవి**

**రంగారెడ్డి జిల్లా జూన్ 10 : ( స్కై న్యూస్ )** ఉద్యమం ఆధ్వర్యంలో జూన్ 21న నిర్వహించ తలపెట్టిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం కరపత్రాన్ని స్థానిక ఉద్యమ కారుల ఆధ్వర్యంలో షాద్ నగర్ పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ ముందు ప్రొఫెసర్ జయ శంకర్ విగ్రహం వద్ద విడుదల చేసిన ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇటి స్థలం పింఛన్ గుర్తింపు కార్డు ఇవ్వాలని ప్రధాన డిమాండ్ తో జూన్ 21న ఇందిరాపార్క్ హైదరాబాదులో ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ శతాబ్ద కాలంలో అతిపెద్ద ఉద్యమం జరిగింది అంటే అది కేవలం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం మాత్రమే, అంత పెద్ద ఉద్యమానికి నాయకత్వం వహించిన తెలంగాణ ఉద్యమ వీరులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాం అదేవిధంగా ప్రాణాలు కోల్పోయిన అమరులకు ఘనమైన నివాళులు అర్పిస్తున్నాం తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో స్వరాష్ట్రం కోసం ప్రాణాలు తిరిగించి ఉద్యమించిన ఉద్యమ కారులందరినీ గౌరవించుకోవడానికి తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం నిర్వహిస్తున్నాం గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ ఉద్యమకారులకు సముచిత స్థానం దక్కలేదు ఏదో కొంతమందికి చిన్న చిన్న పదవులు ఇచ్చిన ముఖం చాటేశారు తప్ప తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పని చేసిన విద్యార్థి ఉద్యమ నాయకులకు కార్మికులకు తగిన ఫలాలు దక్కలేదు అలాంటి సందర్భంలో ప్రజా ప్రభుత్వం పాలనలోకి వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులను గుర్తించాలని కేశవరావు ఆధ్వర్యంలో కమిటీ వేసి గుర్తింపు చర్యలు చేపట్టడం జరిగింది ఈ చర్యను తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆహ్వానిస్తుంది అదే సమయంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వేలాదిమంది ఉద్యమకారుల పైన పోలీసు కేసు కాకపోవడం వల్ల ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న అందరికీ ఉద్యమకారులకు ఇవ్వవలసిన దక్కవలసిన ఫలాలు




దక్కకుండా పోతావేమో అనే అపోహములో అందరమూ ఉన్నాము, ఇలాంటి అపోహల ఉన్న సందర్భంలో ఉద్యమకారులు అంత సంఘటితమై వారి హక్కుల కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైనది తెలంగాణ రాష్ట్ర కోసం వారి వారి స్థాయిలో ఉద్యమం చేసిన వారిని అందరిని గుర్తించి తెలంగాణ ఉద్యమకారులకు దక్కవలసిన ఫలాలను అందించే బాధ్యత తెలంగాణ ఉద్యమకారుల సంఘంపై ఎంతైనా ఉంది అని అన్నారు తెలంగాణ ఉద్యమకారుల ప్రధానమైన డిమాండ్స్ గురించి మాట్లాడుతూ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలి, ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక సహాయం చేయాలి, ఉద్యమకారులకు గుర్తింపు కార్డు ఇవ్వాలన్నారు ఉద్యమ కారులకు పింఛన్ ఇవ్వాలి ఈ నాలుగు ప్రధానమైన డిమాండ్తో అప్పటి తెలంగాణ విద్యార్థి ఉద్యమ రథసారథి విద్యార్థి జేఏసీ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో అనేక మంది మంత్రులకు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అదేవిధంగా మీడియా సమావేశాలు నిర్వహించి ఈ మూడు డిమాండ్లను చెప్పడం జరిగింది కావున తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరూ పిడమర్తి రవి గారి ఆధ్వర్యంలో ఉద్యమ కారులకు రావలసిన ఈ న్యాయమైన వాట గురించి తమ గొంతులు వినిపించ వలసిందిగా విజ్ఞప్తి చేశారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తన మంత్రి పదవిని త్యాగం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర



ఉద్యమానికి ఊపిరి పోసి, తెలంగాణ ఉద్యమకారుల సంఘానికి మొదటి నుంచి ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరిస్తున్న రాష్ట్ర పురావస్తు, సంస్కృతిక, ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆహ్వానించడం జరుగుతుంది జూన్ 21 2026 నాడు ఇందిరా పార్క్ లో వేలాదిమంది తెలంగాణ ఉద్యమకారులతో తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం నిర్వహించడం జరుగుతుంది కావున ఈ కార్యక్రమానికి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులంతా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి వారికి గుర్తింపు కార్డు ఇవ్వాలని అదేవిధంగా సంక్షేమ పథకాలను అందించాలని ప్రజా ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు తెలంగాణ ఉద్యమ కారుల వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి వెంకట్ రాంరెడ్డి, కౌన్సిలర్ దిలీప్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ మాంగులాల్ నాయక్, విద్యార్థి నేత జాంగారి రవి, ఉద్యమ కారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మేకల వెంకటేష్, రవి కుమార్ గౌడ్, బి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బోరెల్లి సురేష్, రహీమ్, నేతలు కుడుముల మల్లేష్, ప్రసాద్, సింధం విటలయ్య, శేఖర్ గౌడ్, సింగపాగ శివ, సామెల్, రామకృష్ణ, చింటు తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధికి జనాభా గణన దోహదపడుతుంది

**జోగులాంబ గద్వాల, జూన్ 10 (స్కై న్యూస్):**జనాభా గణన దేశాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని, ఇందులో భాగంగానే ప్రస్తుతం ఇండ్ల గణన చేపట్టినట్లు అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు.బుధవారం మల్దకల్ మండలం నేతివానిపల్లె గ్రామంలో జరిగిన ప్రత్యేక గ్రామ సభకు అదనపు కలెక్టర్ హాజరై ప్రసంగించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ లో భాగంగా నాలుగు రకాల వ్యర్థల విభజన గురించి వివరించారు.వ్యవసాయ, ఉద్యానవన శాఖల పథకాల గురించి రైతులకు కూలంకషంగా తెలియజేశారు.ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు రూ. 5 లక్షల సహకారం అందిస్తుందన్నారు.వర్షకాలంలో మంచినీటి నిర్వహణ గురించి వివరించి, వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు



తీసుకోవాలన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకంతో ఉపాధి లేని వారికి పని దినాలు కల్పించి కూలీలు ఇవ్వడం జరుగుతుందన్నారు. జయశంకర్ బడిబాట కార్యక్రమంతో పెద్ద ఎత్తున ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు జరిగేలా కృషి చేస్తున్నామన్నారు. ప్రకృతి వైపరీత్యలతోపాటు ఇతర అంశాల గురించి వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తెలిపిన సమస్యలను పరిష్కరించడంలో తన శాయశక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామసభ ప్రత్యేక అధికారి, ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి, సర్పంచ్ పద్మ, ఉప సర్పంచ్ మునినాయక్, పంచాయతీ కార్యదర్శి నరేష్, వార్డు సభ్యులు, వివిధ శాఖల నుంచి అధికారులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై డ్రగ్స్ స్క్వాడ్ తనిఖీలు

**ఆత్మకూర్ జూన్ 10( స్కై న్యూస్)** ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో వనపర్తి జిల్లా డాగ్ స్క్వాడ్ బృందాలు విస్తృత తనిఖీలు నిర్వహించారు అలాగే ఆత్మకూరు ఎస్సై జయన్న ఆదేశాల మేరకు బస్టాండ్ మరియు పలు కీలక ప్రాంతాలలో మాదకద్రవ్యాలుకో సం సోదాలు నిర్వహించారు మాదకద్రవ్యాలు నియంత్రణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని పోలీసులు తెలిపారు ఈ కార్యక్రమంలో డగ్స్ స్క్వాడ్ సభ్యులు ప్రవీణ్ కుమార్ చారి మరియు పట్టణంలోనేస్థానిక పోలీసులుపాల్గొన్నారు

## ఈ నాలుగో రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి....



**నాగర్ కర్నూల్ జూన్ 10 (స్కై న్యూస్):** ఈనెల 20 నుండి మూడు రోజులపాటు మహబూబ్నగర్ పట్టణంలో నిర్వహించే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి నరసింహ కోరారు బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల సందర్భంగా 20వ తేదీన నిర్వహించే బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు విజయ రాఘవన్ ప్రధాన కార్యదర్శి వెంకట్ లు హాజరవుతారని బహిరంగ సభను విజయవంతం చేసేందుకు జిల్లా నలుమూలల నుండి వ్యవసాయ కార్మికులు వేల సంఖ్యలో తరలిరావాలని కోరారు. 21 మరియు 22 తేదీలలో 1000 మంది ప్రతినిధులతో మహాసభ నిర్వహించడం జరుగుతుందని 33 జిల్లాల నుండి ముఖ్యమైన ప్రతినిధులు సమావేశంలో పాల్గొంటారని ఆయన తెలిపారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉపాధి అవకాశాలను నిర్వీర్యం చేస్తూ నూతన చట్టాలను తీసుకువస్తూ నిధులను తగ్గించాలని మండిపడ్డారు. గతంలో 90 శాతం నిధులను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఇచ్చేదని ప్రస్తుతం 60 శాతానికి తగ్గించి 40 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని పేర్కొనడం వల్ల ఉపాధి హామీ కూలీలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాలని చౌకధర దుకాణాల ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు బాలస్వామి నాయకులు నందిపేట భాస్కర్ నాగరాజు శేఖర్ శివయ్య సుభాష్ బాలయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ధరల పెంపుపై నిరసన కలెక్టరేట్ ముట్టడికి సిపిఐ పిలుపు...



**ఆత్మకూరు జూన్ 10(స్కై న్యూస్)** నిత్యవసర ధరలు పెంపును నిరూపిస్తూ సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నేడు వనపర్తి కలెక్టరేట్ ముట్టడి చేపట్టనున్నారు ధరలు పెంపుపై సామాన్య ప్రజలపై తీవ్రవృత్తిడి ప్రభావం సామాన్యుడు పై పడుతుందని పెంచిన ధరలకు వెంటనే ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు పెట్రోలు డీజిల్ గ్యాస్ మరియు నిత్య సరసం ధరల పెంపువెంటనే తగ్గించాలని జిల్లా కమిటీ బాలరాజ్ డిమాండ్ చేశారు ఇందులో భాగంగా ఆత్మకూరు మండలం రేచంతర్ గ్రామం నుండి సిపిఐ నేతలు కార్యకర్తలు వనపర్తికి బయలుదేరారు పెంచిన ధరలను తక్షణమే తగ్గించాలని కలెక్టర్ ముట్టడి

# నర్సింగ్ ఆఫీసర్లు ల్యాబ్ టెక్నీషియన్లతో సమీక్షా సమావేశం..

**సాధారణ ప్రసవాలను పెంచాలి - మాతృ, శిశు మరణాలను తగ్గించాలి**

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. తుకారాం రాథోడ్**





**కొత్తగూడెం జూన్ 10( స్కై న్యూస్):** జిల్లాలో నర్సింగ్ ఆఫీసర్లు ల్యాబ్ టెక్నీషియన్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. తుకారాం రాథోడ్ పాల్గొన్నారు.మొదటి విడతగా ల్యాబ్ టెక్నీషియన్లతో నిర్వహించిన సమావేశంలో వర్షాకాలంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, ప్రజల్లో అవగాహన కార్యక్రమాల నిర్వహణ, ప్రత్యేక ఆరోగ్య శిబిరాల ఏర్పాటు, శాంపిల్ సేకరణను వేగవంతంగా నిర్వహించడం, రోగులకు సరైన నిర్ధారణ చేసి తగిన చికిత్స అందించడంపై సూచనలు చేశారు.అనంతరం నర్సింగ్ ఆఫీసర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో సాధారణ ప్రసవాల శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, అవసరం లేని సిజేరియన్ ప్రసవాలను తగ్గించాలని సూచించారు. గర్భిణీలకు క్రమం తప్పకుండా ఏ ఎన్ సి పరీక్షలు నిర్వహించి, హై రిస్క్ గర్భిణీల ప్రత్యేక ప్రొఫైల్‌ను నిర్వహించాలని, నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో నిరంతర పరీక్షలు చేయించాలని తెలిపారు. అలాగే ఈ డి డీ క్యాలెండర్‌ను సక్రమంగా నిర్వహిస్తూ ప్రసవ తేదీలను ముందుగానే గుర్తించి ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.గర్భిణీలలో రక్తహీనత (అనీమియా) గుర్తింపు, చికిత్సపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి గర్భిణికి హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందించాలని సూచించారు. జిల్లాలో సికిల్ సెల్ అనీమియా అధికంగా ఉన్న ప్రాంతాల్లో గర్భిణీలకు తప్పనిసరిగా సికిల్ సెల్ అనీమియా స్క్రీనింగ్ నిర్వహించాలని ఆదేశించారు.మాతృ మరణాల రేటు (ఎం ఎంఆర్), శిశు మరణాల రేటు ఐ ఎం ఆర్ తగ్గించేందుకు ప్రతి గర్భిణికి సమగ్ర ఆరోగ్య సేవలు అందించాలని తెలిపారు. గర్భిణీలు యోగా, తేలికపాటి వ్యాయామాలు చేయడం, సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండేలా ఆరోగ్య విద్య అందించాలని సూచించారు.ప్రసవానంతరం తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రతి తల్లికి అవగాహన కల్పించాలని, శిశువు జన్మించిన గంటలోపే తల్లిపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మొదటి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, తల్లి శిశు ఆరోగ్యానికి తల్లిపాలు అత్యంత ముఖ్యమని వివరించాలని సూచించారు.ప్రసూతి వార్డులు, లేబర్ రూమ్‌లలో అన్ని ప్రోటోకాల్స్‌ను ఖచ్చితంగా అమలు చేయాలని, వార్డుల పరిశుభ్రత నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో నిబంధనలు పాటిస్తూ, వ్యర్థాల వేరు వేరు నిర్వహణకు ప్రత్యేక బిన్లను వినియోగించాలని ఆదేశించారు.అదేవిధంగా ఓ పి, ఐపి రిజిస్టర్లు ఇతర రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి నిర్వహించాలని సూచించారు. పాము కాటు, కుక్క కాటు ఇతర జంతువుల కాటు బాధితులకు తక్షణ చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రతి కేంద్రంలో నార్మల్ డెలివరీ మోటివేషన్" వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి, గర్భిణీ స్త్రీలకు ప్రతిరోజూ యోగా తేలికపాటి వ్యాయామాలపై అవగాహన కల్పించడం ద్వారా సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని నర్సింగ్ ఆఫీసర్లను ఆదేశించారు.సమతుల్య ఆహారం ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. రోజువారీ ఆహారంలో సుమారు 50 శాతం కార్బోహైడ్రేట్లు, ఫైబర్ ఆరోగ్యకరమైన కొవ్వులు, 25 శాతం ప్రోటీన్లు, 25 శాతం పండ్లు, కూరగాయలు ఆకుకూరలు ఉండేలా చూసుకోవాలని సూచించారు. సమతుల్య ఆహారం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు.జిల్లాలో హెచ్ పీ వి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని, ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఆరోగ్య విద్య కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఆరోగ్యకర జీవనశైలి, వ్యాయామం, పోషకాహారం ప్రాముఖ్యతను వివరించాలని నర్సింగ్ ఆఫీసర్లకు సూచించారు.ఈ సమావేశంలో మాతృ-శిశు ఆరోగ్య సేవల బలోపేతం, సాధారణ ప్రసవాల పెంపు, మాతృ శిశు మరణాల తగ్గింపు, అనీమియా నివారణ, సికిల్ సెల్ అనీమియా స్క్రీనింగ్, తల్లిపాల ప్రోత్సాహం మరియు నాణ్యమైన వైద్య సేవల అందజేతపై విస్తృతంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డా. సాయి కళ్యాణ్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. ప్రతాప్, డా. రాందాస్, డా. దినేష్, డా. రాకేష్, డా. హరీష్ జిల్లాలోని నర్సింగ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సంక్షేమము పి ఆర్ టి యు ధ్యేయం

**సాయికుమార్ కుటుంబానికి లక్ష ఆర్థిక సహాయం**

**జిల్లా అధ్యక్షులు యాదగిరి జనార్దన్ రెడ్డి**



**నారాయణపేట జూన్ 10: (స్కైన్యూస్)** ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా పి ఆర్ టి యు పని చేస్తుందని ఆసంఘం జిల్లా అధ్యక్షుడు వై.జనార్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. ఇటీవల మహబూబ్నగర్ జిల్లాలోని గండీడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన యువ ఉపాధ్యాయులు సాయికిరణ్ ఎస్జీటీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పల్లేర్ల మద్దూరు మండలం స్వగ్రామమైన కోస్గి మండలం చంద్రవంచ గ్రామంలోని వారి కుటుంబాన్ని పి ఆర్ టి యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యద ర్శులు వై జనార్దన్ రెడ్డి పి వెంకట్ రెడ్డి పరమార్శించి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ మనోధైర్యాన్ని కల్పించారు. అదేవిధంగా పి ఆర్ టి యు సంక్షేమ నిధి నుండి 1 లక్ష రూపాయల చెక్కును సాయికిరణ్ కుటుం బానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ పిఆర్టియు సంఘం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారము కోసం కృషి చేస్తూనే ఆపత్కాలంలో ఉపాధ్యాయుల కుటుంబాల కు అండగా ఉండాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ఆలోచన నుండి వచ్చిన సంక్షేమనిధి ద్వారా వారి కుటుంబాలకు లక్ష రూపాయలు అందజేయ డం జరిగిందని అన్నారు ఇప్పటివరకు దురదృష్టవ శాత్తుగా నారాయణపేట జిల్లాలో అకాల మరణం చెందిన ఆరుగురు ఉపాధ్యా యుల కుటుంబాలకు ఈ సంవత్సరము ఉపాధ్యాయ సంక్షేమ నిధి నుండి ఆరు లక్షల రూపాయలను అంద జేయడం జరిగిందని అన్నా రు.ఉపాధ్యాయుల అపరి ష్కృతి సమస్యలను ప్రభు త్వము పరిష్కరిస్తాము అని చెప్పడం వల్ల జేఏసీ ఆధ్వ ర్యంలో జరగవలసిన ఉద్య మ కార్యచరణ కొంత వాయి దా వేయడం జరిగిందని కానీ ప్రభుత్వము త్వరితగతిన నిర్ణయాలు తీసుకోకపోవడం వలన ఉద్యోగ ఉపాధ్యాయు లలో అసహనం పెరుగుతుం దని ఇది తీవ్రమైన ఉద్యమ రూపంలోకి మారకముందే ప్రభుత్వము వెంటనే అన్ని రకాల సమస్యలను పరిష్క రించాలని, ముఖ్యంగా పి ఆర్ సి ,డి ఏ లు పెండింగ్ బిల్లులు హెల్త్ కార్డులపై స్పష్టమైన విధివిధానాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యా యులు మానసికంగా ప్రశాంతంగా ఉన్నప్పుడే ప్రభుత్వం అనుకున్నా లక్ష్యాలు నెరవేరుతాయని వారు సూచించారు ప్రభుత్వము సర్వీస్ రూల్స్ రూపొందించి అన్ని రకాల ప్రమోషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్య క్రమంలో మద్దూర్ మండల విద్యాధికారి జి.జనార్దన్ రెడ్డి,భూనీ బహర్ పేట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు రాజేందర్,జిల్లా మాజీ అధ్యక్షులు పి నర్సింహారెడ్డి మద్దూర్ మండల అధ్యక్షులు భాస్కర్ ప్రధాన కార్యదర్శి సూర్య ప్రకాష్, నారాయణ పేట మండలం అధ్యక్షులు ఎం.రఘువీర్,దామర్ గిద్ద మండలం అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి కోస్గి మండల అధ్యక్షులు రాజేంద్ర బాబు ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ ఉట్కూరు మండల ప్రధాన కార్యదర్శి నరసింహ రెడ్డి గుండుమాల్ మండలం అధ్యక్షులు ప్రకాష్ గౌడ్ రాష్ట్ర జిల్లాబాధ్యులుబి.మధుసూదన్,బాలకృష్ణ,రవి ప్రకాష్,కే శ్రీనివాస్, శేఖర్ రెడ్డి,మోనే రమేష్, యువ ఉపాధ్యాయులుభరత్,బస్వంత్,రమేష్,హరికృష్ణ,వంశీ,హరి సుధన్ రెడ్డి,పవన్,హన్మంత్ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామాలు ప్రశాంతంగా ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యం....

**డీఎస్పీ లింగయ్య**



**నారాయణపేట జూన్ 10: (స్కైన్యూస్)** గ్రామాలు ప్రశాంతంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం అని నారాయణపేట డీఎస్పీ. ఎన్.లింగయ్య అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నారాయణపేట మండలం సింగారం గ్రామంలోని మహి ళా సమైక్య భవనంలో నిర్వ హించిన గ్రామసభకు డీఎస్పీ నల్లపు లింగయ్య ముఖ్య అతిథిగా హాజరై అరయవ్,ఆలలైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు రోడ్డు భద్రత, మత్తు పదార్థాల నిర్మూలన, మహి ళల భద్రత, గ్రామ శాంతి భద్రతలపై అవగాహన కల్పించారు.గ్రామాల్లో శాంతి భద్రతలు సక్రమంగా ఉన్న ప్పుడే ఆ గ్రామం వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామ ప్రజలందరూ పరస్పర సహకారంతో, చట్టా లను గౌరవిస్తూ ప్రశాంత వాతావరణాన్ని కొనసాగిం చాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలపై అవ గాహన కల్పించిన ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం లక్షలాది మంది రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని, నారాయ ణపేట జిల్లాలో కూడా వంద కు పైగా ప్రాణనష్టాలు సంభ విస్తున్నాయని తెలిపారు. హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగించడం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం వంటి జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదా లను గణనీయంగా తగ్గించ వచ్చన్నారు.మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వడం అత్యంత ప్రమాదకరమని పేర్కొన్న డీఎస్పీ, అటువంటి ఘటనల్లో తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు బాధ్య తగా వ్యవహరించాలని సూచించారు.గ్రామాల్లో ప్రజలకు మరింత చేరువగా పోలీసు సేవలు అందించేం దుకు త్వరలో "మన గ్రామం--మన పోలీస్" కార్య క్రమాన్ని పెద్ద ఎత్తున ప్రారం భించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాల యాల వద్ద పోలీస్ వాల్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఇందులో గ్రామా నికి సంబంధించిన నేర సమాచారం, అత్యవసర పోలీసు ఫోన్ నంబర్లు, ఫిర్యాదుల పెట్టె, క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా ఫిర్యాదులు అందించే సౌక ర్యం కల్పించనున్నట్లు వివ రించారు.గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు వాల్‌ను డీఎస్పీ నల్లపు లింగయ్య, టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీని వాస్‌తో కలిసి పరిశీలించా రు.మత్తు పదార్థాల నిర్మూ లనపై మాట్లాడుతూ గంజాయి, మాదకద్రవ్యాలు సమాజాన్ని నాశనం చేసే ప్రమాదకరమైన వ్యసనాలని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎవ రైనా గంజాయి మొక్కలు పెంచినా లేదా మత్తు పదార్థాల వ్యాపారంలో పాల్గొన్నా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. అలాంటి వ్యక్తు లకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిలిపివేయబడే అవకాశం ఉందని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, అభివృ ద్ధి వైపు దృష్టి సారించాలని సూచించారు.మహిళల భద్ర తకు ప్రభుత్వం, పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని డీఎస్పీ పేర్కొ న్నారు. మహిళలు, బాలి కలను వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, మైనర్లపై లైంగిక వేధింపులు లేదా అత్యాచారాలకు పాల్పడిన వారిపై పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఇలాం టి ఘటనలను దాచిపె ట్టేందుకు లేదా రాజీ చేసేం దుకు ప్రయత్నించే వారిపైనా చట్టపరమైన చర్యలు ఉంటా యని హెచ్చరించారు. ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాల ని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా బాసర ట్రిపుల్ ఐటీలో ఉచిత సీటు సాధిం చిన విద్యార్థిని కళ్యాణిని, ఆమె తల్లిదండ్రులు అంశా వతి, కుమార్లను డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. గ్రామంలోని విద్యార్థులంద రూ ఆమెను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలతో చదువుకుని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.అనంతరం మహిళా సమైక్య భవనం ఆవరణలో మొక్కలు నాటి, వాటిని సంరక్షించి పెద్ద చెట్లు గా పెంచే బాధ్యత గ్రామ ప్రజలందరూ తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ పెద్దలు, మహిళా సమైక్య సంఘం సభ్యులు, యువత మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలల్లో వెంటనే విద్యా వాలంటీర్ల నియామకం చేపట్టాలి

**:ఎస్ఎల్‌టీఏ-టీజీ**




**నారాయణపేట జూన్ 10 ( స్కై న్యూస్ )** ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలల్లో విద్యార్థుల విద్యా నాణ్యత దెబ్బతినకుండా వెంటనే విద్యా వాలంటీర్లను నియమించాలని రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ తెలంగాణ (రాభాపొ+) నారాయణపేట జిల్లా శాఖ డిమాండ్ చేసింది.ఈ మేరకు బుధవారం రోజు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ గోవిందరాజులు గారికి జిల్లా శాఖ పక్షాన వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం జిల్లాలో అనేక ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీలు ఉండటంతో విద్యార్థుల బోధనకు అంతరాయం కలుగుతున్నదని పేర్కొన్నారు. పాఠశాలలు ప్రారంభమైన వెంటనే ఆలస్యం చేయకుండా విద్యా వాలంటీర్లను నియమించడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించవచ్చని సూచించారు.ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యార్థుల విద్యాభ్యాసం దెబ్బతినకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ తెలంగాణ (రాభాపొ+) నారాయణపేట జిల్లా శాఖ అధ్యక్షుడు యశ్వంత్ లాండ్గే, ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంత్ గుణవంతే లతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలచందర్ జిల్లా కార్యవర్గసభ్యులు కనిగిరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వార్తాతరంగాలు




# రాత్రి పూట ఆకలవుతుందని స్నాక్స్ తినకండి.. వీటిని తీసుకుంటే ఎంతో మేలు జరుగుతుంది..



అర్ధరాత్రి ఆకలి వేయగానే చాలామంది వెంటనే ఇన్‌స్టంట్ నూడుల్స్ వైపు మొగ్గు చూపుతారు. కేవలం కొన్ని నిమిషాల్లో తయారయ్యే ఈ ఆహారం తాత్కాలికంగా ఆకలిని తీర్చినా, ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావాలు చూపే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో తరచూ ఇన్‌స్టంట్ నూడుల్స్ తినడం గుండె ఆరోగ్యం, రక్తపోటు, నిద్ర, జీవక్రియలపై ప్రతికూల ప్రభావం చూపిస్తుందని చెబుతున్నారు. ఇన్‌స్టంట్ నూడుల్స్‌లో ప్రధానంగా అధిక మొత్తంలో సోడియం (ఉప్పు) ఉంటుంది. ఒక ప్యాకెట్ నూడుల్స్‌లో సుమారు 800 నుంచి 1,200 మిల్లీగ్రాముల వరకు సోడియం ఉండే అవకాశం ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) సూచనల ప్రకారం ఒక వ్యక్తి రోజుకు 2వేల మిల్లీగ్రాముల కంటే తక్కువ సోడియం మాత్రమే తీసుకోవాలి. అంటే ఒక్క బౌల్ నూడుల్స్‌తోనే రోజువారీ పరిమితికి సగానికి పైగా చేరుకునే అవకాశం ఉంటుంది. సోడియం అధికంగా తీసుకున్నప్పుడు శరీరంలో నీరు నిల్వ ఉండే పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో రక్తనాళాల్లో ఒత్తిడి పెరిగి గుండె మరింత కష్టపడాల్సి వస్తుంది. ఫలితంగా రక్తపోటు పెరిగే ప్రమాదం ఉంటుంది. ఇప్పటికే అధిక రక్తపోటు లేదా గుండె జబ్బుల కుటుంబ చరిత్ర ఉన్నవారిలో ఈ ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుంది. నిపుణుల ప్రకారం సమస్య కేవలం నూడుల్స్ తినడంలోనే కాదు, వాటిని రాత్రి ఆలస్యంగా తినడంలో కూడా ఉంటుంది. సాధారణంగా రాత్రి సమయంలో శరీరంలోని రక్తపోటు సహజంగా కొంత తగ్గుతుంది. దీనివల్ల గుండె, రక్తనాళాలకు విశ్రాంతి లభిస్తుంది. అయితే అధిక సోడియం కలిగిన ఆహారాన్ని రాత్రి వేళల్లో తీసుకుంటే ఈ సహజ ప్రక్రియకు అంతరాయం కలుగుతుంది. అదే సమయంలో మూత్రపిండాలు (కిడ్నీలు) రాత్రి వేళల్లో కొంత నెమ్మదిగా పనిచేస్తాయి. ఫలితంగా శరీరంలోకి చేరిన అదనపు సోడియాన్ని బయటకు పంపేందుకు ఎక్కువ సమయం పడుతుంది. దీంతో రక్తపోటుపై ప్రభావం ఎక్కువసేపు కొనసాగుతుంది. రాత్రి సమయంలో ఇన్సులిన్ సున్నితత్వం కూడా తక్కువగా ఉంటుంది. అలాంటి సమయంలో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే నూడుల్స్ తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరిగే అవకాశం ఉంటుంది. ఇది జీవక్రియల సమతుల్యతను దెబ్బతీస్తుంది. నిద్రపై కూడా ఈ అలవాటు ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. రాత్రి ఆలస్యంగా భారీ ఆహారం తీసుకోవడం వల్ల శరీరానికి అసౌకర్యంగా అనిపించడమే కాకుండా నిద్రకు అవసరమైన హార్మోన్ల పనితీరుపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంటుంది. దీంతో నిద్ర నాణ్యత తగ్గుతుంది. రాత్రిపూట తరచూ అధిక సోడియం ఉన్న ఆహారాలు తీసుకునే వారిలో ఉదయం లేవగానే తలనొప్పి, అలసట, రక్తపోటు స్వల్పంగా పెరగడం వంటి సమస్యలు కనిపించే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. కనుక అర్ధరాత్రి ఆకలి వేస్తే ఇన్‌స్టంట్ నూడుల్స్‌కు బదులుగా ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలను ఎంచుకోవడం మంచిది. చిన్న గిన్నె పప్పు, వేయించిన మఖానా (ఫాక్స్ నట్స్), అరటిపండు, ఉప్పు లేని డ్రైఫ్రూట్స్, పసుపు కలిపిన గోరువెచ్చని పాలు లేదా కమోమిల్ టీ, కొద్దిగా పీనట్ బటర్ రాసిన గోధుమ రొట్టె వంటి ఆహారాలు ఆరోగ్యకరమైన ఎంపికలుగా ఉంటాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం నూడుల్స్‌ను పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు. అయితే వాటిని ప్రతిరోజూ ముఖ్యంగా రాత్రి 10 గంటల తర్వాత తినే అలవాటుగా మార్చుకోవద్దు. ఒకవేళ తినాల్సి వచ్చినా పరిమిత మోతాదులో, తక్కువ ఉప్పు కలిగిన ఎంపికలను ఎంచుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

## ఫ్రిజ్‌లో చీజ్ ను నిల్వ ఉంచుతున్నారా.. అయితే ఈ ముఖ్యమైన విషయాలను తెలుసుకోవాల్సిందే..



పాలతో తయారు చేసే పదార్థాల్లో చీజ్ ఒకటి. చీజ్ తో రకరకాల పదార్థాలను తయారు చేసి తీసుకుంటూ ఉంటారు. చీజ్ తో చేసే పదార్థాలు చాలా రుచిగా ఉంటాయి. అయితే ఫ్రిజ్‌లో చీజ్‌ను నిల్వ చేయడం చాలా మందికి ఉన్న అలవాటు. దాన్ని ఎలా నిల్వ చేస్తున్నామన్న విషయం చీజ్ నాణ్యత, తాజాదనం, ఆరోగ్య భద్రతపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా చీజ్‌ను ప్లాస్టిక్ సంచుల్లో నిల్వ చేయడం సౌకర్యవంతంగా అనిపించినప్పటికీ, అది సరైన పద్ధతి కాదని హెచ్చరిస్తున్నారు. చీజ్‌ను ప్లాస్టిక్ బ్యాగ్‌లో ఉంచినప్పుడు లోపల తేమ ఉండే అవకాశం ఉంటుంది. ఈ తేమ కారణంగా అవాంఛిత ఫంగస్ (మోల్డ్) వేగంగా పెరిగే పరిస్థితులు ఏర్పడతాయి. అంతేకాకుండా కొన్ని రకాల బ్యాక్టీరియా కూడా ఇలాంటి తడి వాతావరణంలో సులభంగా పెరిగే ప్రమాదం ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. మరో ముఖ్యమైన అంశం ప్లాస్టిక్‌లో ఉండే రసాయనాలు. చీజ్‌లో కొవ్వు శాతం ఎక్కువగా ఉండటం వల్ల ప్లాస్టిక్‌లోని కొన్ని పదార్థాలు ఆహారంలోకి చేరే అవకాశం ఉంటుందని ఆహార భద్రత నిపుణులు చెబుతున్నారు. దీంతో దీర్ఘకాలికంగా ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడే అవకాశం ఉంటుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

**ఇలా చేయాలి..**

చీజ్‌ను సురక్షితంగా నిల్వ చేయాలంటే కాగితం ఆధారిత ర్యాపింగ్‌ను ఉపయోగించడం మంచిది. పార్చ్‌మెంట్ పేపర్ లేదా వెక్స్ పేపర్‌లో చీజ్‌ను చుట్టి, ఆ తర్వాత మూత ఉన్న డబ్బాలో ఉంచితే మరింత మెరుగైన ఫలితం ఉంటుంది. ఈ విధానం వల్ల చీజ్‌కు అవసరమైనంత గాలి ప్రసరణ లభించడంతోపాటు అదనపు తేమ పేరుకుపోకుండా ఉంటుంది. కాగితం చీజ్‌ను శ్వాసించడానికి అవకాశం కల్పిస్తుంది. దీంతో దాని సహజ రుచి, ఆకృతి, తాజాదనం ఎక్కువ కాలం పాటు నిల్వ ఉంటాయి. అదే సమయంలో ఫంగస్ పెరుగుదల ప్రమాదం కూడా తగ్గుతుంది. అందువల్ల ఫ్రిజ్‌లో చీజ్‌ను నిల్వ చేసే సమయంలో ప్లాస్టిక్ సంచులను ఉపయోగించే బదులుగా పార్చ్‌మెంట్ లేదా వెక్స్ పేపర్‌ను ఎంచుకోవడం ఉత్తమం. ఈ చిన్న మార్పు చీజ్‌ను ఎక్కువకాలం తాజాగా ఉంచడమే కాకుండా ఆహార భద్రతను కూడా మెరుగుపరుస్తుంది.

## రోజూ కంప్యూటర్లను ఎక్కువగా ఉపయోగిస్తున్నారా.. ఈ సులభమైన వ్యాయామాలు చేయండి..



నేటి ఉద్యోగ జీవితంలో ఎక్కువ సమయం కంప్యూటర్ ముందు కూర్చొని పనిచేయడం సాధారణంగా మారిపోయింది. అయితే గంటల తరబడి ఒకే భంగిమలో కూర్చోవడం వల్ల మెడ నొప్పి, భుజాల బిగుతు, వెన్నునొప్పి, నడుము సమస్యలు వంటి అనేక శారీరక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌ఫోన్‌లను నిరంతరం ఉపయోగించే వారిలో ఈ సమస్యలు మరింత ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే రోజువారీ జీవితంలో కొన్ని సులభమైన వ్యాయామాలను చేర్చుకోవడం ద్వారా ఈ అసౌకర్యాలను తగ్గించుకోవచ్చని ఫిట్‌నెస్ నిపుణులు సూచిస్తున్నారు.

**థొరాసిక్ రొటేషన్ స్ట్రెచ్..**

కంప్యూటర్ లేదా మొబైల్ స్క్రీన్ వైపు ఎక్కువసేపు తల వంచి చూడటం వల్ల మెడ, భుజాలపై అదనపు ఒత్తిడి పడుతుంది. దీని ఫలితంగా కండరాలు బిగుసుకుపోయి నొప్పి, అసౌకర్యం ఏర్పడుతుంది. ఈ ప్రభావాలను తగ్గించేందుకు శరీర కదలికలను పెంచే కొన్ని స్ట్రెచింగ్ వ్యాయామాలు ఉపయోగపడతాయి. అలాంటి వ్యాయామాల్లో మొదటిది థొరాసిక్ రొటేషన్ స్ట్రెచ్. ఈ వ్యాయామం కోసం నాలుగు కాళ్లపై నిలబడి ఒక చేతిని నేలపై ఉంచి, మరో చేతిని శరీరానికి ఆనించి ఉంచాలి. ఆ తర్వాత నెమ్మదిగా ఛాతిని పైవైపు తిప్పుతూ చేతిని పైకి ఎత్తి, తిరిగి మొదటి స్థితికి రావాలి. ఈ కదలిక వెన్నెముక మధ్య భాగం కదలికలను మెరుగుపరచడంలో సహాయపడటమే కాకుండా ఛాతి భాగాన్ని తెరచి బిగుతును తగ్గిస్తుంది.

**థ్రెడ్ ది నీడిల్ స్ట్రెచ్..**

థ్రెడ్ ది నీడిల్ స్ట్రెచ్ కూడా కార్యాలయ ఉద్యోగులకు ఎంతో ఉపయోగకరమైన వ్యాయామంగా ఉంటుంది. టేబుల్‌టాప్ స్థితిలో ఉండి ఒక చేతిని ఎదురుగా ఉన్న చేతి కిందుగా నేలపైకి జార్చాలి. ఆ తర్వాత అదే చేతిని పైవైపు ఎత్తుతూ ఛాతిని తెరవాలి. ఈ వ్యాయామం మెడ, భుజాలు, పైభాగం వెన్నులో పేరుకుపోయిన ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. మరో ప్రభావవంతమైన వ్యాయామం ఓపెన్ బుక్ స్ట్రెచ్. పక్కకు పడుకుని పై కాలి మోకాలి కింద దిండు లేదా కుషన్ ఉంచాలి. శరీర కింది భాగాన్ని కదపకుండా పై భాగాన్ని నెమ్మదిగా వెనక్కి తిప్పుతూ పై చేతిని ఎదురువైపు చాపాలి. పుస్తకం తెరిచినట్లుగా కనిపించే ఈ కదలిక ఛాతి కండరాలను సాగదీసి మెడ, భుజాలు, పై వెన్ను భాగంలోని బిగుతును తగ్గించడంలో సహాయపడుతుంది.

**వై-టి-డబ్ల్యూ-ఐ ఎక్స్‌టెన్షన్స్..**

వై-టి-డబ్ల్యూ-ఐ ఎక్స్‌టెన్షన్స్ అనే వ్యాయామం భంగిమను మెరుగుపరచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పొట్టపై పడుకుని చేతులను ముందుగా్ ఆకారంలో చాపి, తర్వాత ు, ఔ ఆకారాల్లో కదిలిస్తూ మళ్లీ మొదటి స్థితికి తీసుకురావాలి. ఈ వ్యాయామం పై వెన్ను, భుజాలు, భంగిమను నిలబెట్టే కండరాలను బలపరుస్తుంది. ముఖ్యంగా కంప్యూటర్ ముందు ఎక్కువసేపు కూర్చునే వారిలో వంగిన భుజాలను సరిచేయడంలో ఇది సహాయపడుతుంది. ఈ వ్యాయామాలను క్రమం తప్పకుండా చేయడం వల్ల కండరాల బిగుతు తగ్గి శరీర కదలికలు మెరుగుపడతాయి. అలాగే ఎక్కువసేపు కూర్చోవడం వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలను తగ్గించడంలో సహాయపడతాయి. పని మధ్యలో చిన్న విరామాలు తీసుకుంటూ ఈ తరహా స్ట్రెచింగ్ వ్యాయామాలను అలవాటు చేసుకోవడం ద్వారా మెడ, భుజాలు, వెన్నెముక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

## బిజినెస్

### దిగివస్తున్న బంగారం ధర..
### వరుసగా మూడో రోజూ తగ్గుముఖం..!



దేశంలో బంగారం ధరలు వరుసగా మూడో రోజు కూడా తగ్గుముఖం పట్టాయి. అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలకు తోడు దేశీయంగా డిమాండ్ మందగించడంతో పసిడి ధరలు దిగివస్తున్నాయి. జూన్ 7 నాటి ట్రేడింగ్‌లో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు సుమారు రూ.300 తగ్గి.. రూ.1,52,730 వద్దకు చేరింది. అదేవిధంగా 22 క్యారెట్ల 10 గ్రాముల ఆభరణాల బంగారం ధర రూ.1,40,000 వద్ద కొనసాగుతోంది. నగరంలో కిలో వెండి ధర రూ.2.7 లక్షలుగా నమోదైంది. విజయవాడలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఇక దేశంలోని ఇతర ప్రధాన నగరాల విషయానికి వస్తే.. చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ల పది గ్రాముల పసిడి ధర రూ.1,54,910గా ఉండగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,42,000గా ఉంది. ముంబైలో పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,52,730 వద్ద.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,40,000 వద్ద కొనసాగుతోంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,55,910గా ఉంది. 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,40,150 వద్ద కొనసాగుతోంది. శనివారం భారత మార్కెట్లో మేలిమి బంగారం సగటు ధర రికార్డు స్థాయిలో రూ.3,000 మేర తగ్గగా.. వెండి ధరలోనూ రూ.10 వేల మేర తగ్గుదల నమోదైంది.

### కస్టమర్ల కోసం టీవీఎస్ కొత్త కాన్సెప్ట్!



భారతదేశంలోని ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ అయిన టీవీఎస్ మోటార్ కంపెనీ 'టీవీఎస్ ప్యాడాక్' అనే కొత్త ప్రీమియం రిటైల్ నెట్‌వర్క్‌ను ప్రారంభించింది. ప్రీమియం మోటార్‌సైకిల్ విభాగంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కంపెనీ దీనిని స్టార్ట్ చేసింది. టీవీఎస్ ప్యాడాక్ ద్వారా వినియోగదారులు సాధారణ షోరూమ్ కంటే మంచి ఎక్స్‌పీరియన్స్ పొందవచ్చు. ఈ ప్రీమియం అవుట్‌లెట్లను లండన్‌కు చెందిన చెక్‌ల్యాండ్ కిండ్లీసైడ్స్ సంస్థ రూపొందించింది. ఇందులో కొత్త ప్రీమియం బైకుల ప్రదర్శన ఉంటుంది. అంతే కాకుండా.. వినియోగదారులకు ప్రత్యేక సలహాలు ఇచ్చే కన్సల్టేషన్ జోన్లు, బ్రాండ్‌కు సంబంధించిన మెర్చండైజ్ వస్తువులు, సర్వీస్ సదుపాయాలు అన్నీ అందుబాటులో ఉంటాయి. అయితే.. తొలి టీవీఎస్ ప్యాడాక్ అవుట్‌లెట్లు 2027 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో ప్రారంభమవుతాయని కంపెనీ వెల్లడించింది. ఆ తరువాత దశలవారీగా వీటిని దేశం మొత్తం విస్తరించే అవకాశం ఉంది.

# కొత్త కారు కొనాలనే వారికి గుడ్‌న్యూస్..
# భారీ డిస్కౌంట్లు ప్రకటించిన కంపెనీలు!

**న్యూఢిల్లీ :** కొత్త కార్లను కొనుగోలు చేయాలనుకుంటున్నారా అయితే ఇది మీకు శుభవార్త. దేశీయ ఆటోమొబైల్ దిగ్గజ సంస్థలు ఒకేసారి భారీగా రాయితీని ఇస్తున్నట్టు ప్రకటించాయి. మారుతి సుజుకీ, హ్యుందాయ్, టాటా మోటర్స్‌లు ఏకంగా తమ మాడళ్లపై రూ.2.15 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నట్టు వెల్లడించాయి. ఈ ఆఫర్లు ప్రస్తుత నెలకు మాత్రమే వర్తించనున్నాయని, వీటిని నగదు డిస్కౌంట్, ఎక్స్ఛేంజ్ బోనస్, స్క్రాపింగ్ ఇన్సెంటివ్స్, లాయల్టీ రివార్డ్, కార్పొరేట్ ప్రయోజనాలు కలుపుకొని ఎంపిక చేసిన మాడళ్లపై రూ.2 లక్షల వరకు ప్రయోజనాలు పొందవచ్చునని తెలిపాయి.

**హ్యుందాయ్..**

హ్యుందాయ్ మోటర్స్ ఎంపిక చేసిన మాడళ్లపై లక్ష రూపాయల వరకు డిస్కౌంట్‌ను ఇస్తున్నది. క్రెటా ఎస్‌యూవీని కొనుగోలు చేసిన వారికి లక్ష రూపాయల వరకు డిస్కౌంట్ ఇస్తున్న సంస్థ..వెర్నాపై రూ.95 వేలు, అప్‌డేటెడ్ మాడల్‌పై రూ.55 వేలు, క్రెటా ఎలక్ట్రిక్ మాడల్‌పై రూ.85 వేల వరకు ప్రయోజనాలు పొందవచ్చునని ఆటోకార్ ఇండియా తాజాగా వెల్లడించింది. వీటితోపాటు గ్రాండ్ ఐ10 నియోస్‌పై రూ.78 వేలు, అల్కాజర్‌పై రూ.75 వేలు, ఐ20, ఐ20 ఎన్ లైన్ మాడల్‌పై రూ.63 వేలు, ఎక్సటర్‌పై రూ.43 వేల డిస్కౌంట్, ఔరా మాడల్‌పై రూ.25 వేలు, వెన్యూపై రూ.5 ప్రయోజనాలు కల్పిస్తున్నది.




**టాటా మోటర్స్...**

పలు ప్యాసింజర్ వాహనాలపై రూ.55 వేల వరకు రాయితీ ఇస్తున్నట్టు టాటా మోటర్స్ ప్రకటించింది. ఈ ఆఫర్లు 2026లో విడుదలైన ఎస్‌యూవీలు, పంచ్, టియాగో మాడళ్లు ఉన్నాయి. వీటిలో నెక్సాన్‌పై రూ.55 వేల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్న సంస్థ..కర్వ్‌పై రూ.55 వేలు, హారియర్, సఫారీ ఎస్‌యూవీపై రూ.45 వేల వరకు, అల్ట్రోజ్ రూ.40 వేల వరకు, టియాగోపై రూ.35 వేల వరకు డిస్కౌంట్ ఇస్తున్నది.

**మారుతి కార్లపై**

మారుతి సుజుకీ కూడా రాయితీలను ప్రకటించింది. ఇన్విక్టో ఎంపీవీ పై రూ.2.15 లక్షల వరకు రాయితీ ఇస్తున్నట్టు తాజాగా ప్రకటించింది. దీంతోపాటు గ్రాండ్ విటారాపై రూ.1.35 లక్షల వరకు, ఇగ్నిస్‌పై రూ.45 వేలు, బాలెనోపై రూ.40 వేలు, ఎక్స్‌ఎల్‌ఆర్‌పై రూ.45 వేలు, జిమ్నీపై రూ.45 వేలు, ఫ్రాంక్స్‌పై రూ.25 వేల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది. వీటిలో ఎక్స్ఛేంజ్ బోనస్, లాయల్టీ రివార్డులు, కార్పొరేట్ డిస్కౌంట్లు ఇస్తున్నది.

# ఐటీ రిటర్నుల ఫైలింగ్‌కు వేళాయే..

ఆదాయ పన్ను (ఐటీ) రిటర్నుల ఫైలింగ్ సీజన్ ప్రారంభమైంది. ఉద్యోగులు, ఇండివిడ్యువల్స్.. ఐటీఆర్-1 (సహజ్) ద్వారా, ఆడిట్ అవసరం లేని వృత్తి నిపుణులు, చిన్న చిన్న వ్యాపారాలు ఉన్న వ్యక్తులు ఐటీఆర్-4 (సుగమ్) తో ఆదాయ పన్ను శాఖ 'ఈ ఫైలింగ్' పోర్టల్ ద్వారా తమ ఐటీ రిటర్నులు ఫైల్ చేయాలి. అసెస్‌మెంట్ ఇయర్ (ఏవై) 2026-27కి సంబంధించి పన్ను మినహాయింపు పరిమితులు, పాన్‌తో ముడిపడి ఉన్న లావాదేవీలు, ట్యాక్స్ డిడక్షన్లు, టీడీఎస్ పరిమితులు, పెనాల్టీల రూల్స్‌లో కొన్ని మార్పులు చోటు చేసుకున్నాయి. తమ ఐటీ రిటర్నులు దాఖలు చేసే ముందే ఉద్యోగులు, వ్యాపారులు, సీనియర్ సిటిజన్లు, మదుపరులు ప్రధానంగా వచ్చిన మార్పులను అర్థం చేసుకోవాలి. లేకపోతే అనేక సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది. ముఖ్యంగా ఈ కింది మార్పులను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పాత ట్యాక్స్ విధానంలో తమ ఐటీ రిటర్నులు ఫైల్ చేసే వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు (హెచ్‌యూఎఫ్), అసోసియేషన్ ఆఫ్ పర్సన్స్ (ఏఓపీలు), బాడీ ఆఫ్ ఇండివిడ్యువల్స్ (బీఓఐ)ల వార్షికాదాయంలో రూ.2.5 లక్షల వరకు పన్ను మినహాయింపు లభిస్తుంది.

60 నుంచి 80 ఏళ్ల మధ్య వయసు ఉన్న రెసిడెంట్ సీనియర్ సిటిజన్లకు వారి వార్షికాదాయంలో రూ.3 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు లభిస్తుంది.

80 ఏళ్లు పైబడిన సూపర్ సీనియర్ సిటిజన్లకు వారి వార్షికాదాయంలో రూ.5 లక్షల వరకు పన్ను మినహాయింపు

అదే కొత్త పన్ను విధానంలో రిటర్నులు ఫైల్ చేస్తే సెక్షన్ 115 బీఏసీ కింద రూ.4 లక్షల ఆదాయం వరకు పన్ను మినహాయింపు లభిస్తుంది.

**స్టాండర్డ్ డిడక్షన్**

ఉద్యోగులు, పెన్షనర్లకు పాత పన్ను విధానంలో అయితే రూ.50,000 వరకు, కొత్త పన్ను విధానంలో రూ.75,000 వరకు స్టాండర్డ్ డిడక్షన్ లభిస్తుంది. ఉద్యోగులు కొత్త ట్యాక్స్ విధానానికి మారడాన్ని ప్రోత్సహించేందుకు ఆ విధానంలో స్టాండర్డ్ డిడక్షన్‌ను ఎక్కువగా అనుమతించారు.

సెక్షన్ 80సీ కింద ఈ కింది పెట్టుబడులు, చెల్లింపులకు చేసే రూ.1.5 లక్షల వరకు మినహాయింపు ఇస్తారు.

పీపీఎఫ్, ఈఎల్ఎస్ఎస్ పెట్టుబడులు

ఎల్ఐసీ ప్రీమియం చెల్లింపులు

పిల్లల ట్యూషన్ ఫీజులు, గృహ రుణ అసలు చెల్లింపులు




**'పాన్' ఎప్పుడు తప్పనిసరి?**

బ్లాక్‌మనీకి చెక్ పెట్టేందుకు అధిక విలువ (హైవాల్యూ) కలిగిన లావాదేవీలకు 'పాన్' నంబర్ కోట్ చేయడాన్ని తప్పనిసరి చేశారు.

రూ.10 లక్షలకు మించిన ఆస్తుల అమ్మకాలు, కొనుగోళ్లు

రూ.50,000 పైబడిన హోటల్, రెస్టారెంట్ల బిల్లులు

రోజువారీ నగదు డిపాజిట్లు రూ.50,000 మించితే

రూ.2 లక్షలకు మించిన వస్తు, సేవల కొనుగోళ్లు

రూ.2 లక్షలకు మించిన విదేశీ ప్రయాణ ఖర్చులు

# హ్యాట్రిక్‌తో చెలరేగిన షమీ..
# మరోసారి సెలెక్టర్లకు సవాల్

భారత క్రికెట్‌లో గత కొంతకాలంగా తీవ్ర అన్యాయానికి గురవుతున్న ఆటగాడు ఎవరైనా ఉన్నారా అంటే, అది మహ్మద్ షమీయే అని చెప్పాలి. ఎందుకంటే ఇతగాడు ఫార్మాట్లకతీతంగా ఎంత అద్భుతంగా రాణించినా, జాతీయ జట్టులోకి తిరిగి రాలేకపోతున్నాడు. హర్షిత్ రాణా లాంటి బౌలర్ ఏమీ సాధించకపోయినా, ప్రతిసారి జట్టులో దర్శనమిస్తున్న వేల, షమీకి జరుగుతున్న అన్యాయంపై కొందరు తీవ్రస్థాయిలో గళమెత్తుతున్నారు. హర్షిత్‌కు ఉన్న అర్హతలేంటి, షమీకి లేనివేంటి అని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై బీసీసీఐని, సెలెక్టర్లను, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ను నిలదీస్తున్నారు. తాజాగా ఐర్లాండ్, ఇంగ్లండ్ టీ20 సిరీస్‌లతో పాటు ఆసియా క్రీడలకు భారత జట్టును ప్రకటించగా.. షమీకి మరోసారి మొండిచెయ్యే ఎదురైంది. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2026లో అద్భుత ప్రదర్శనలు



చేసినా, సెలెక్టర్లు షమీని పరిగణలోకి తీసుకోలేదు. తాను లేని భారత జట్లను ప్రకటించిన గంటల వ్యవధిలోనే షమీ హ్యాట్రిక్ వికెట్లు తీసి సెలెక్టర్లకు సవాల్ విసిరాడు. బెంగాల్ టీ20 లీగ్ 2026లో భాగంగా నిన్న జరిగిన మ్యాచ్‌లో ఈ ఫీట్‌ను సాధించాడు. ఈ టోర్నీలో సిలిగురి స్ట్రయికర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న షమీ.. రార్ టైగర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇన్నింగ్స్ 16వ ఓవర్‌లో వరుస మూడు బంతుల్లో మూడు వికెట్లు తీశాడు. మొదటగా తన ఐపీఎల్ సహచరుడు షాబాజ్ అహ్మద్‌ను ఔట్ చేసిన షమీ.. ఆ తర్వాతి రెండు బంతుల్లో రోహిత్ కుమార్, దీపాంజన్ ముఖర్జీ వికెట్లు పడగొట్టాడు. మొత్తంగా నాలుగు ఓవర్లలో 27 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు తీశాడు. షమీ (4/27)తో పాటు కరణ్ లాల్ (3/36) అద్భుత బౌలింగ్ చేయడంతో రార్ టైగర్స్‌పై సిలిగురి స్ట్రయికర్స్ ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన స్ట్రయికర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 208 పరుగులు చేయగా.. ఛేదనలో షమీ, కరణ్ లాల్ ధాటికి తడబడిన రార్ టైగర్స్ 9 వికెట్లు కోల్పోయి 184 పరుగులకే పరిమితమైంది.

# సూర్యకుమార్ యాదవ్ రిటైర్మెంట్!?

భారత క్రికెట్‌లో కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ ప్రస్థానం ముగిసింది. టీమిండియా టీ20 కెప్టెన్సీ బాధ్యతల నుంచి సూర్యకుమార్‌ను బీసీసీఐ సెలక్షన్ కమిటీ తప్పించింది. అతడి స్థానంలో మరో ముంబై ఆటగాడు శ్రేయస్ అయ్యర్‌ను కొత్త కెప్టెన్‌గా నియమించారు. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలతో పాటు ఆసియా క్రీడలకు ప్రకటించిన భారత జట్లలో సూర్యకుమార్‌కు కనీసం ఆటగాడిగా కూడా చోటు దక్కించుకోలేకపోయాడు. పేలవ ఫామ్ కారణంగానే సెలక్టర్లు ఈ సంచలన నిర్ణయం తీసుకున్నారు. భారత్‌కు ఆసియాకప్, టీ20 ప్రపంచకప్‌ను అందించినప్పటికి అతడి ఫామ్ మాత్రం దారుణంగా పడిపోయింది. ఐపీఎల్-2026లోనూ సూర్య రాణించలేకపోయాడు. ముంబై ఇండియన్స్ తరపున ఆడిన సూర్యకుమార్ 13 ఇన్నింగ్స్‌ల్లో కేవలం 270 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఈ కారణాలతో అతడిని జట్టు నుంచి తప్పించారు.

**సూర్య రిటైర్మెంట్ ప్రకటించనున్నాడా?**

అయితే సూర్యకుమార్‌పై వేటు పడిన కొద్దిసేపటికే అతడికి సంబందించి ఒక పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. "భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించడం నా జీవితంలో దక్కిన గొప్ప గౌరవం. విమర్శలు, ఆన్‌లైన్ ట్రోలింగ్ వల్ల తీవ్ర నిరాశకు గురయ్యాను. అందుకే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటిస్తున్నాను" అంటూ సూర్యకుమార్ పేరుతో ఉన్న ఒక ఎక్స్ (ట్విట్టర్) ఖాతా స్క్రీన్‌షాట్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. అయితే అది ఫేక్ పోస్ట్ అని తేలింది. ఏబఅతీమ్ఞశ్రీబింఎఎ అనే ఒక ఫేక్ అకౌంట్ నుంచి ఎవరో ఆకతాయి చేసిన పోస్ట్ అది. అంతే తప్ప స్కై నుంచి కానీ బీసీసీఐ నుంచి కానీ అతడి రిటైర్మెంట్‌కు



సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. సూర్య ప్రస్తుతం ముంబై టీ20 లీగ్‌లో ఆడుతున్నాడు.

## స్పోర్ట్స్

### తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసిన టీమిండియా



**హైదరాబాద్ :** న్యూ చండీగఢ్‌లోని ముల్లాన్‌పూర్ వేదికగా ఆఫ్ఘనిస్థాన్‌తో జరుగుతున్న ఏకైక టెస్టు మ్యాచ్‌లో(ంవర్ ఎఫ్ఎష్ట్ర) శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్ సాధించిన శతకాలతో టీమిండియా భారీ స్కోర్ చేసింది. భారత్ తన తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 564 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. శుభ్‌మన్ గిల్ (177 బంతుల్లో 126, 15ఫోర్లు, 1సిక్స్), కేఎల్ రాహుల్(100), సెంచరీలు సాధించగామూడో స్థానంలో బ్యాటింగ్ చేయడానికి వచ్చిన సాయి సుదర్శన్ (81), రిషబ్ పంత్ (81), వాషింగ్టన్ సుందర్(52) అర్ధ శతకాలతో ఆకట్టుకున్నారు.హైదరాబాద్ వార్తలు అఫ్ఘానిస్థాన్ బౌలర్లలో సలీమ్ సాఫి 6 వికెట్లతో చెలరేగాడు. రెహమాన్ షరీఫీ, హష్మతుల్లా షాహిదీ తలొక వికెట్ పడగొట్టారు. కాగా, బ్యాటింగ్‌కు అనుకూలమైన పిచ్‌పై లభించిన అవకాశాన్ని యశస్వి జైస్వాల్సద్వినియోగం చేసుకోలేకపోయాడు.సఫీ బౌలింగ్‌లో (24) పరుగులకే వెనుదిరిగాడు.



# చిరంజీవి-బాబీ మూవీలో కన్నడ బ్యూటీ రచితా రామ్!

మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'వీజు+ూ158' సినిమా గురించి ఒక ఆసక్తికరమైన కాస్టింగ్ అప్‌డేట్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె. నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్ర కోసం మొదట మలయాళ బ్యూటీ హనీ రోజ్‌ను అనుకున్నారు. అయితే డేట్స్ సర్దుబాటు కాకపోవడం వల్ల ఆమె ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకుని, అడ్వాన్స్ కూడా వెనక్కి ఇచ్చేసిందని ఇండస్ట్రీ టాక్. ఇప్పుడు ఆ కీలక పాత్ర కోసం కన్నడ స్టార్ హీరోయిన్ రచితా రామ్‌ను మేకర్స్ ఫైనల్ చేసినట్లు తెలుస్తుంది. గతంలో 'సూపర్ మచ్చి' చిత్రంలో నటించిన రచితకు తెలుగులో ఇది రెండో సినిమా. కూలీ సినిమాతో రచితకు మంచి గుర్తింపు రాగా.. ఈ సినిమా మరింత ప్లస్ కాబోతుందని సమాచారం. 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత చిరంజీవి, బాబీ కొల్లి కాంబోలో వస్తున్న ఈ చిత్రంలో చిరు కూతురిగా మలయాళ యంగ్ బ్యూటీ అనస్వర రాజన్ నటిస్తుండగా, ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ తమిళనాడులోని పొల్లాచ్చి పరిసర ప్రాంతాలలో శరవేగంగా జరుగుతోంది



# త్రిషకు సీక్రెట్‌గా పెళ్లయిందా?..
## నెట్టింట వైరల్‌గా మారిన 'మంగళసూత్రం' ఫొటో!

సౌత్ స్టార్ హీరోయిన్ త్రిష కృష్ణన్ పెళ్లిపై సోషల్ మీడియాలో మరోసారి ఒక ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ఆమె మెడలోని ఒక లాకెట్ ఇప్పుడు నెట్టింట తీవ్ర దుమారం రేపుతోంది. ఒక ఫొటోలో త్రిష ధరించిన పెండెంట్‌ను నిశితంగా గమనించిన నెటిజన్లు, అది వంద శాతం కేరళ క్రైస్తవ సంప్రదాయ పద్ధతిలో ఉండే 'మిన్ను' (మంగళసూత్రం) అని వాదిస్తున్నారు. దీంతో ఇంటర్నెట్‌లో ఒక్కసారిగా ఊహాగానాలు ఊపందుకున్నాయి. అసలు త్రిషకు సీక్రెట్‌గా పెళ్లయిపోయిందా? పెళ్లికూతురు ఇక్కడే ఉంది కానీ పెళ్లికొడుకు ఎక్కడ? అంటూ అభిమానులు, నెటిజన్లు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. అయితే, ఇది కేవలం ఏదైనా సినిమా షూటింగ్‌కు సంబంధించిన లుక్ అయ్యుండవచ్చని, లేదా సాధారణ జ్యువెలరీ డిజైన్ అయ్యుండవచ్చని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. గతంలో కూడా త్రిష పెళ్లిపై అనేక రూమర్స్ రాగా, ఆమె వాటిని కొట్టిపారేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి ఈ వైరల్ పిక్ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. అయితే దీనిపై త్రిష టీమ్ ఇప్పటివరకు స్పందించలేదు.

# షూటింగ్‌లో కో-స్టార్ వేధింపులు..
## 'నాకు ముద్దు పెడుతూనే ఉన్నాడంటూ' బాలీవుడ్ నటి ఆవేదన



బాలీవుడ్, మరాఠీ చిత్ర పరిశ్రమలలో గుర్తింపు తెచ్చుకున్న నటి ప్రియా బాపట్ తన కెరీర్ ప్రారంభంలో ఎదుర్కొన్న ఒక చేదు అనుభవాన్ని తాజాగా పంచుకుంది. తన మొదటి సినిమా షూటింగ్ సమయంలో ఒక పాట చిత్రీకరణలో సహ నటుడు తనకు నచ్చకపోయినా పదే పదే ముద్దు పెట్టుకున్నాడని, ఆ సమయంలో తాను తీవ్ర అసౌకర్యానికి గురయ్యానని ఆమె వెల్లడించారు. కథా చర్చల సమయం నుంచే తాను ఆ ముద్దు సీన్ అవసరమా అని దర్శకుడిని ప్రశ్నించానని, అయితే షూటింగ్ స్పాట్‌లో మాత్రం సదరు నటుడు స్క్రిప్ట్‌లో లేని విధంగా, ఇంప్రూవైజేషన్ పేరుతో హద్దులు దాటి ప్రవర్తించాడని ప్రియా బాపట్ పేర్కొన్నారు. ఆ సమయంలో ఏం చేయాలో తోచక, తన గొంతు ఎలా వినిపించాలో తెలియక ఎంతో నిస్సహాయంగా ఉండిపోయానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఇబ్బందికరమైన వాతావరణం కేవలం షూటింగ్‌తోనే ముగిసిపోలేదని, తామిద్దరూ ఒకే హోటల్‌లో బస చేసినప్పుడు, తాను ఎన్నిసార్లు నిరాకరించినా ఆ నటుడు బ్రేక్‌ఫాస్ట్ లేదా డిన్నర్‌కు రమ్మంటూ పదే పదే వేధించాడని ప్రియ తెలిపారు. ఈ ఘటనతో తీవ్ర ఆందోళనకు గురైన తాను ప్రతిరోజూ రాత్రి తన భర్త ఉమేష్ కామత్‌కు ఫోన్ చేసి ఏడ్చేదాన్నని, దాంతో ఆందోళన చెందిన ఆయన వెంటనే ముంబై నుండి భోపాల్ షూటింగ్ స్పాట్‌కు వచ్చి మూడు రోజుల పాటు తనతోనే ఉన్నారని ఆమె గుర్తు చేసుకున్నారు. 'మున్నాభాయ్ వీదీదీూ' చిత్రంతో పాటు 'సిటీ ఆఫ్ డ్రీమ్స్' వెబ్ సిరీస్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్న ప్రియా బాపట్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం చిత్ర పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి

# 'బిగ్‌బాస్' ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్..
## 10వ సీజన్ వచ్చేస్తోంది




'బిగ్‌బాస్' అభిమానులకు గుడ్ న్యూస్. బిగ్‌బాస్ 10వ సీజన్ రాబోతుంది. ఇప్పటికే 9 సీజన్లను దిగ్విజయంగా పూర్తి చేసుకున్న ఈ బిగ్ రియాల్టీ షో.. త్వరలోనే 10వ సీజన్‌తో ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతోంది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ ఓ స్పెషల్ వీడియోని విడుదల చేశారు నిర్వాహకులు. 10వ సీజన్‌కు కూడా కింగ్ నాగార్జుననే హోస్ట్‌గా వ్యవహరించబోతున్నాడు. 'బిగ్‌బాస్.. ఎన్నో యుద్ధాలు గెలుచుకున్న రాజ్యం మాత్రమే కాదు, ఎంతోమంది హృదయాలు గెలుచుకున్న మహా సామ్రాజ్యం'అంటూ నాగార్జున చెప్పే పవర్‌ఫుల్ డైలాగ్‌తో స్పెషల్ వీడియో ప్రారంభం అవుతుంది. బిగ్‌బాస్‌పై రూపొందించిన ఓ ప్రత్యేక పాటతో వీడియో ఆద్యంతం అలరించేలా సాగుతుంది. చెదరని ప్రస్థానం..తరగని అభిమానం బిగ్‌బాస్ సొంతం. ఈ ప్రస్థానం ఇంకో కొత్త చాప్టర్‌కి సాక్ష్యం కాబోతుంది. ఈ సారి మీరు చూడబోయేది బిగ్‌బాస్ దశావతారం' అంటూ సీజన్ 10పై ఆసక్తిని పెంచేశాడు నాగార్జున. ఇక ప్రతి సీజన్ ఏదో ఒక క్యాప్షన్‌తో వచ్చే బిగ్‌బాస్.. ఈ సారి కూడా 'ఆటలో సవాలు కాదు.. ఆటే సవాలు' అనే క్యాప్షన్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే షో ఎప్పుడు ప్రారంభం అవుతుంది? కంటెస్టెంట్స్ ఎవరనే విషయాలను మాత్రం ప్రకటించలేదు.

# ఖమ్మం నగరంలో దారుణం

## మైనర్ బాలికపై అత్యాచారం..
## మైనాలుగోవ అంతస్తు డాబా మీద నుండి క్రిందకు విసిరిన వైనం..
## 12 సంవత్సరాల పాప పరిస్థితి సీరియస్





**ఖమ్మం జూన్ 10:**ఖమ్మం నగరంలో రాపర్తి నగర్ అపార్ట్మెంట్ జీ ఫ్రైడ్ లో ఒక కామాంధుడు చాకలి జాతి బిడ్డ మైనర్ బాలికపై అత్యాచారం చేసి నాలుగోవ అంతస్తు డాబా మీద నుండి క్రిందకు విసిరి పడేశాడు ఆ మైనర్ బాలికకు ఒక తల తప్ప మొత్తం బాడీ విరగడం జరిగింది. 12 సంవత్సరాల పాప పరిస్థితి చాలా సీరియస్ గా ఉంది ఈ విషయం తెలుసుకున్న చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు చాకలి శ్రీ లక్ష్మక్క ఆ ఘటన స్థలానికి చేరుకొని ఖమ్మం మమత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఆ పాపను పరామర్శించి వెంటనే పోలీస్ ఏ సి పి, సి ఐ లను కలిసి ఆ నిందితుడి అరెస్టు చేసి పోక్సో, మర్డర్ కేసు మరియు ఇంకా కొన్ని సెక్షన్ల క్రింద కేసు ఎఫ్ఐఆర్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. పోలీసులు నిందితుడిని వెంటనే అరెస్టు చేసి ఫోక్సో, అటెంప్ట్ మర్డర్ కేసు మరియు ఇంకా కొన్ని సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జరిగింది. నిందితుడికి జీవిత ఖైదు యావజ్జీవ కరగార శిక్ష పడాలని పోలీసులను హెచ్చరించి పోలీసులను హెచ్చరించడం జరిగింది. మరల జిల్లా కలెక్టర్ ను కలిసి నిందితుడిని కఠినంగా శిక్షించాలని, సీరియస్ పరిస్థితుల్లో ఉన్న ఆ బాలికను తక్షణమే హైదరాబాద్ తరలించి మెరుగైన వైద్యం ఆ బాలిక కోలుకునేంతవరకు పూర్తి బాధ్యత తీసుకొని ప్రభుత్వమే వైద్యం చేయించాలని, బాధిత కుటుంబానికి కోటి రూపాయల ఆర్థిక సహాయం చేయాలని కలెక్టర్ తో మాట్లాడటం జరిగింది. కలెక్టర్ వెంటనే స్పందించి ఆ మైనర్ బాలికను వెంటనే చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ ని ఏర్పాటు చేసి కొంత ఆర్థిక సహాయం చేసి హైదరాబాద్ లో నిమ్స్ ఆస్పత్రికి తరలించడం జరిగింది. మైనర్ బాలిక వెంట చైల్డ్ వెల్ఫేర్ అధికారులు పోలీస్ అధికారులు ప్రత్యేకంగా ఉండాలని కలెక్టర్ ని కోరగా అదేవిధంగా హైదరాబాద్ కు పంపించడం జరిగింది. ఈ దురదృష్ట ఘటనను రాష్ట్రవ్యాప్తంగా చాకలి ప్రజానీకం ఖండించాలని కోరుతున్నాము. నిమ్స్ హాస్పటల్లో వైద్యం నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు దిగుతామని ప్రభుత్వ అధికారులకు శ్రీ లక్ష్మక్క తెలియజేయడం జరిగింది. అక్క తో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు సట్టు వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు దుంపటి నాగేష్, చాకలి ఐలమ్మ ముని మనవరాలు చిట్యాల సంధ్యారాణి, కనకాల నరసింహారావు, వట్టికోట దర్గయ్య, తాంగేళ్లపల్లి శ్రీనివాస్, గోనెల శివప్రసాద్, గోనెల రవి, పాత రాజు కనకయ్య, పగిడిపల్లి నాగేశ్వరరావు, ముదిగొండ రాంబాబు, మంకెన కృష్ణ,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ సెల్లార్ జి ప్లస్ త్రీ నిర్మాణాలు తెలిసి కూడా ఎందుకు మౌనం ?

## రాజకీయ నాయకులకు అధికారులు తలొగ్గేనా ?
## ఇదేనా ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలు అంటే ?





**చుంచుపల్లి జూన్ 10 (స్కై న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో గత కొన్ని రోజులుగా పలు దినపత్రికలలో అక్రమ సెల్లార్ నిర్మాణాలు జి ప్లస్ త్రీ నిర్మాణాలు నిలుపుదల చేయాలని వార్త తరంగాలు దినపత్రికలో ప్రచురిస్తున్నప్పటికీ అధికారులు రాజకీయ నాయకుల మాటలకు లోబడి వారు చేసే వృత్తిని మర్చిపోయిన పరిస్థితి చుంచుపల్లి మండలంలో ఏర్పడ్డది. అక్రమమని తెలిసినప్పటికీ అధికారులు అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయలేకపోతున్నారు.దీనికంతటికి రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయని తెలుస్తుంది. వర్షాలు వచ్చి రోడ్లన్నీ జలమయమై మునిగిపోతే పరిస్థితి ఏమిటి? రాజకీయ నాయకులు కాపాడుతారా ప్రజల ప్రాణాలతో చెలగాటాలెదుకు అనీ నిలదీస్తున్న ప్రజలు. గిరిజన చట్టాలను అధికారుల అండదండలతోటే తుంగలో తొక్కుతున్నారని గిరిజన నాయకులు వాపోతున్నారు. ఐటిడిఏ అధికారులు స్పందించి గిరిజనుల చట్టాలని కాపాడాలని అక్రమ సెల్లార్ నిర్మాణాలు జి ప్లస్ త్రీ నిర్మాణాలను నిలుపుదల చేయాలని గత ఐదు సంవత్సరాలుగా అక్రమంగా నిర్మించిన నిర్మాణాలపై ఒక కమిటీని వేసి అక్రమ నిర్మాణాలకు అండగా నిలిచిన అధికారులపై చర్యలు తీసుకోవాలని గిరిజన చట్టాలను కాపాడాలని కోరుతున్న ప్రజలు. రేపు రాబోయే వర్షాలకు విద్యానగర్ పంచాయతీ ఈ అక్రమ కట్టడాల తో వర్షం నీరు వెళ్లడానికి దారి లేక మునిగిపోయే పరిస్థితి కచ్చితంగా వస్తుందని దానికి పూర్తి బాధ్యత మండల పంచాయతీ అధికారులే బాధ్యత వహించవలసి వస్తుందని విద్యానగర్ ప్రజలందరూ గమనిస్తున్నారని పలువురు తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా పలు రాజకీయ నాయకులు ప్రజా సంఘాలు ఈ అక్రమ నిర్మాణాలను ఖండించాలని విద్యానగర్ పంచాయతీ మునిగిపోకుండా చూడాలని కోరుతున్న ప్రజలు.

# సిపిఐ కలెక్టర్ కార్యాలయం ముట్టడి విజయవంతం

## కలెక్టరేట్లోకి చొచ్చుకెళ్లే ప్రయత్నాన్ని అడ్డుకున్న పోలీసులు
## కలెక్టరేట్ పరిసరాల్లో ఉత్కంఠ..ఉద్రిక్తత
## వేలాది మందితో కలెక్టరేట్ భారీ ప్రదర్శన..నేలపై పడుకొని నిరసన
## ధరలను నియంత్రించకుంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదు
## అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన నాయకులు
## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా








**కొత్తగూడెం జూన్ 10( స్కై న్యూస్) :** పెంచిన ఇంధన ధరలు తగ్గించాలని, నిత్యావసరాల ధరలను పేదలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన నిరసన ధర్నా ఉత్కంఠ ఉద్రిక్తంగా మారింది. జిల్లాలోని వివిధ మండలాలనుంచి వేలాదిగా తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు కలెక్టరేట్ ప్రధాన ద్వారం ఎదుట బైఠాయించి ధర్నాచేశారు. కలెక్టరేట్ ప్రధాన రహదారిపై భారీ ప్రదర్శన నిర్వహించిన అనంతరం కార్యాలయం ప్రధానద్వారం ముందు నేలపై పడుకొని నిరసన నిరసన తెలిపారు. శాంతియుత ధర్నాను పోలీసులు అడ్డుకునే ప్రయంత్రం చేయడంతో నాయకులకు, పోలీసులకు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వివాదం చోటుచేసుకుంది. దీంతో కడుపుమండిన కార్యకర్తలు ప్రధాన ద్వారాన్ని తోసుకుంటూ కలెక్టరేట్లోకి చొచ్చుకొని వెళ్లే ప్రయంత్రం చేయడంతో తోపులాట చోటుచేసుకుంది. దీంతో కలెక్టరేట్ ప్రాంగణం ఉద్రిక్తం మారింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గుతున్నా, దేశంలో మాత్రం ఇంధన ధరలను పెంచుతూ సామాన్యుడి నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్టం చేసి రేషన్ షాపుల ద్వారా అన్నిరకాల నిత్యావసర సరుకులను సబ్సిడీపై అందించకుండా, పేదలకు అందకుండా చేస్తున్నారని ధ్వజమెత్తారు. మార్కెట్లో నిత్యం సాగుతున్న బ్లాక్ మార్కెట్ ను అరికట్టడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ తీరు మార్చుకోకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, మేయర్ మూడ్ గణేష్, జిల్లా నాయకులు నరాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, సరెడ్డి పుల్లారెడ్డి, కె సారయ్య, మున్నా లక్ష్మి కుమారి, చంద్ర నరేంద్ర కుమార్, వి పూర్ణచందర్ రావు, జి వీరాస్వామి, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, రేసు ఎల్లయ్య, మువ్వా వెంకటేశ్వర్ రావు, భూక్యా దస్రు, యు రాహుల్, ఎస్ కె ఫహీమ్, మండలాల కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నీతి నిజాయితీలకు మారుపేరు మహేంద్ర నాథ్

## టిఆర్ఎస్ యువనేత డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి...



**నాగర్ కర్నూల్ జూన్ 10 (స్కై న్యూస్)** రాజకీయాలలో అవినీతికి తావు లేకుండా దళిత బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధి కోసం గిరిజన చెంచుల జీవన ప్రమాణాలను పెంచేందుకు దివంగత మాజీ మంత్రి పుట్టపాగ మహేంద్ర నాథ్ ఎంతో కృషి చేశారని బిఆర్ఎస్ యువ నాయకులు డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి అన్నారు బుధవారం ఆయన శత జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రావు కమిటీ హాల్ లో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యా వ్యాప్తి కోసం పేద విద్యార్థులు ఉద్యమ అభ్యసించేందుకు వీలుగా రెసిడెన్షియల్ పాఠశాలలను స్థాపించి పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించి ఎందరో మహనీయులను తయారు చేశారని కొనియాడారు. జాతీయ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన నేడు అనేకమంది ఎన్నో ఉన్నత పదవులలో ఉన్నారని గుర్తు చేశారు పటేల్ పట్వారి వ్యవస్థను రూపుమాపడానికి నిరంతరం కృషి చేశారని కొనియాడారు. మాజీ మంత్రి మహేందర్ నాథ్ స్ఫూర్తితో మా తండ్రి డాక్టర్ నాగం జనార్దన్ రెడ్డి విద్యా వైద్య రంగంలో రాణించి రాజకీయాలలో ప్రవేశించి ఎందరికో ఉచితంగా వైద్య సేవలు అందించాలని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వమే మహేందర్ నాథ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అర్థం రవి కౌన్సిలర్ అర్జునయ్య నాయకులు బాలగౌడ్ లక్ష్మయ్య రాజ వర్ధన్ రెడ్డి భీమయ్య పెంటయ్య గౌడ్ శంకర్ భీముడు సత్యం వెంకటేష్ విష్ణు చారి హైమద్ తదితరులు పాల్గొన్నారు

# సామాజిక సేవలో జన సేవా సంఘ్






**హైద్రాబాద్ జూన్ 10** మృగశిర కార్తీ పురస్కరించుకొని నాంపల్లి నుమాయిష్ మైదానంలో భేటీని సోదరులు ప్రతి ఈటా నిర్వహించే చేప ప్రసాదం పంపిణీ కి వచ్చే ప్రజలకోసం జన సేవా సంఘ్ ఆధ్వర్యంలో ఘనంగా సేవా శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సంస్థ కోశాధికారి సుశీల్ శ్రీవాస్తవ మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఈ నెల 8..9..తేదీల్లో తమ సంఘం మెడికల్ కమిటీ కన్వీనర్ సీతారామ్ ఠాకూర్ నేతృత్వంలో ఒక భారీ సేవా శిబిరాన్ని నిర్వహించామన్నారు. మైదానంలో 'చేప ప్రసాదం' (చేప మందు) పంపిణీ సందర్భంగా దేశం నలుమూలల నుండి వచ్చిన భక్తులు, అతిథుల సహాయార్థం, సేవ కోసం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ రెండు రోజుల సేవా శిబిరాన్ని జూన్ 8వ తేదీ ఉదయం ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీ (జైళ్లు) శ్రీ మహమ్మద్ అహసాన్ రెజా (ఖ్రూా) ప్రారంభించగా, ఇది జూన్ 9వ తేదీ మధ్యాహ్నం వరకు నిరంతరాయంగా కొనసాగింది. శిబిరం నిర్వహించిన సమయంలో జన సేవా సంఘ్ సభ్యులు వచ్చిన సందర్శకులకు పెద్ద ఎత్తున పౌష్టిక ఆహార పండ్లు, కిచిడీ మరియు స్వచ్ఛమైన తాగునీటిని పంపిణీ చేశారు. దీనితో పాటు, చేప మందుకు సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని పాంప్లెట్ల (కరపత్రాల) ద్వారా ప్రజలకు చేరవేశారు. ఈ భారీ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం జరిగినందులకు ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఇందుకు జన సేవా సంఘ్కు చెందిన వందలాది మంది కార్యకర్తలు గత వారం రోజులుగా రాత్రింబగళ్లు శ్రమించారు. దీని ఫలితంగా పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ శిబిరం ద్వారా లబ్ధి పొందారని తెలిపారు.

ఈ పునీత సేవలో జన సేవా సంఘ్ ప్రముఖ పదాధికారులు, సభ్యులు క్రియాశీలకంగా పాల్గొన్నారు. వారిలో ముఖ్యులు:

సీతారామ్ ఠాకూర్( (కన్వీనర్, మెడికల్ కమిటీ)
సుశీల్ శ్రీవాస్తవ (కోశాధికారి, కేంద్ర కమిటీ)
ఆర్. పి. సింగ్ (కన్వీనర్, ఛత్ పూజ మరియు ఉత్సవ కమిటీ)
శ్రీకాంత్ పాండే (కన్వీనర్, శిష్టాచార్ కమిటీ)
డి. డి. తివారీ (కన్వీనర్, నిర్వహణ మరియు సమన్వయ కమిటీ)
కే. డి. చౌబే (కన్వీనర్, డెలిగేషన్ కమిటీ)
రాధే శ్యామ్ రాయ్ యాదవ్ (ఉత్తర విభాగం అధ్యక్షుడు, కేంద్ర కమిటీ సభ్యుడు)

వీరితో పాటు ఎల్. ఎన్. చౌబే, భోలా సింగ్, శ్రవణ్ కుమార్, ఏ. కే. మిశ్రా, సురేష్ పండిట్, శ్రీ ఎల్. ఎమ్. చౌదరి, శ్యామ్ షా, మహమ్మద్ మునవ్వర్, మీడియా ఇంచార్జ్ బినీత్ సింగ్, మదన్ లాల్ రావల్, కుపారామ్ చౌదరి, రాజేష్ శర్మ, శ్రీ హరి సింగ్ మరియు జే. కే. సింగ్ సహా సంఘం యొక్క పలువురు సీనియర్ సభ్యులు హాజరై ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మోదీ పాలన భారతదేశ చరిత్రలో మైలు రాయి





## బిజెపి రాష్ట్ర నేత కోలన్ శంకర్ రెడ్డి

**హైద్రాబాద్ జూన్ 10 :** మోదీ పాలన భారతదేశ చరిత్రలో ఎక్కువ కాలం ప్రధాని గా పాలన సందర్భంగా బాలాపూర్ లో మహాహారతి, ప్రత్యేక పూజలు!! నూతన అధ్యాయం , ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి 4399 రోజుల సుదీర్ఘ ప్రజాసేవపై కొలను శంకర్ రెడ్డి హర్షమ్ , భారతదేశ చరిత్రలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికై, అత్యధిక కాలం నిరంతరంగా ప్రధానమంత్రిగా సేవలు అందిస్తున్న గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి చారిత్రాత్మక మైలురాయిపై బిజెపి నాయకులు శ్రీ కొలను శంకర్ రెడ్డి తన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.2026 జూన్ 10 నాటికి వరుసగా 4,399 రోజుల పాటు ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ ఈ అరుదైన రికార్డును సొంతం చేసుకోవడం దేశ ప్రజలు ఆయన నాయకత్వంపై ఉంచిన అపార విశ్వాసానికి నిదర్శనమని కొలను శంకర్ రెడ్డి పేర్కొన్నారు. "దేశం ముందుగా" (చీఫ్ఆశీఅ ఖీఱతీర్) అనే అద్భుతమైన పాలనా సిద్ధాంతంతో మోదీ గారు ముందుకు సాగుతున్నారని ఆయన కొనియాడారు.దశాబ్ద కాలపు సంస్కరణలు – దేశ ప్రగతికి బాటలు:గత 12 సంవత్సరాల మోదీ గారి పాలనలో దేశం అన్ని రంగాలలో అపూర్వమైన ప్రగతిని సాధించిందని శంకర్ రెడ్డి గుర్తుచేశారు. ఆయన ప్రస్తావించిన ముఖ్యమైన సంస్కరణలు:ఆర్థిక, డిజిటల్ విప్లవం: జన్ ధన్ యోజన ద్వారా పేదలకు ఆర్థిక సమ్మిళితం, డిజిటల్ ఇండియా మరియు యూపీఐ (ఖూ×) ద్వారా ప్రపంచంలోనే అగ్రగామిగా డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ.ప్రజా సంక్షేమం: ఆయుష్మాన్ భారత్ ద్వారా కోట్లాది మందికి ఉచిత ఆరోగ్య భద్రత, పీఎం ఆవాస్ యోజన ద్వారా సొంతింటి కల, జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు.చారిత్రాత్మక నిర్ణయాలు: జీఎస్టీ అమలు, నూతన విద్యా విధానం, మరియు దేశ సార్వభౌమాధికారాన్ని చాటిచెప్పిన ఆర్టికల్ 370 రద్దు.సాధికారత: స్టార్టప్ ఇండియా ద్వారా యువతకు ఉపాధి, మహిళలు, రైతులు, పేదల ఆర్థిక, సామాజిక సాధికారతకు పెద్దపీట.వికసిత భారత్ – 2047:ప్రపంచ వేదికపై భారతీయ సంస్కృతిని, దేశ గౌరవాన్ని మోదీ గారు సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లారని కొలను శంకర్ రెడ్డి అన్నారు. 2047 నాటికి "వికసిత భారత్" (అభివృద్ధి చెందిన దేశం) లక్ష్య సాధన దిశగా దేశాన్ని నడిపిస్తున్న ప్రధాని గారి అంకితభావం, దృఢ సంకల్పం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. భారత మాతా సేవలో మోదీ గారి శక్తిమంతమైన నాయకత్వం మరింత శక్తి దేవుడు ఇవ్వాలని బిజెపి రాష్ట్ర నేత కోలన్ శంకర్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు శ్రీ గడ్డం వెంకటేష్ మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు, శ్రీ పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దొడ్డి శ్రీశైలం, జోరల ప్రభాకర్, కల్లెం లక్ష్మారెడ్డి, మునగాల ప్రభాకర్ రెడ్డి , కొంతం సంపత్ రెడ్డి, రావుల మల్లేష్, పెద్దింటి సుధాకర్ రామిడి శేఖర్ రెడ్డి , రామాచారి సిరికొండ, కల్లెం మురళి రెడ్డి, నర్రె గోపాల్, మంగపతి నాయక్, కొంతం ప్రకాష్ రెడ్డి, క్యారాగరి అరవింద్ తదితరులు పాల్గొన్నారు

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137